RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



భారత శక్తి®
తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:12 హైదరాబాద్, శుక్రవారం, 20 జూన్ 2025 పేజీలు: 12 వెల: 1.00

# మెట్రో రెండో దశకు అనుమతులు మంజూరు చేయండి: కేంద్రమంత్రిని కోరిన రేవంత్‌రెడ్డి



దిల్లీ: హైదరాబాద్‌కు మెట్రో ఫేజ్-2 మంజూరు చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో రెండో దశకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్‌లో 76.4 కి.మీ పొడవైన మెట్రో దశ నిర్మాణ అవసరాన్ని కేంద్రమంత్రికి వివరించారు. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడిగా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్‌లో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. పట్టణాభివృద్ధి శాఖ సూచన మేరకు మెట్రో రెండోదశ ప్రాజక్టులో అవసరమైన సవరణలు చేసి డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. హైదరాబాద్ రెండో దశ మెట్రో ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# జలదోపిడీని అడ్డుకోమంటే సీఎం అబద్ధాలు చెబుతున్నారు: హరీశ్‌రావు



హైదరాబాద్: బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి మీటింగ్ పెట్టినట్లు ఉందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు విమర్శించారు. బుధవారం బనకచర్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం అఖిలపక్ష ఎంపీలతో నిర్వహించిన సమావేశంపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. "గోదావరిలో 968 టీఎంసీలు తెలంగాణ హక్కు. వెయ్యి టీఎంసీలు కావాలని చంద్రబాబును అడగటం ఏంటి?కృష్ణాలో 763 టీఎంసీలు కోసం వాదిస్తుంటే.. 500 టీఎంసీలు అడగటమేంటి? ఆంధ్ర జలదోపిడీని అడ్డుకోమంటే సీఎం అబద్ధాలు చెబుతున్నారు.

ఏపీ, తెలంగాణకు వేలు జరిగేలా ప్రాజెక్టులు రూపొందించాలని కేసీఆర్ చెప్పారు. తెలంగాణను సంప్రదించకుండా నదుల అనుసంధానంపై ముందుకెళ్లవద్దని చెప్పారు. గోదావరి జలాలను సాగర్ నుంచి శ్రీశైలంకు తీసుకురావాలని జగన్‌తో కేసీఆర్ చెప్పారు. సాగర్, శ్రీశైలం ద్వారా అయితే తెలంగాణకు లాభమని కేసీఆర్ భావించారు. జగన్ అంగీకరించకపోవడంతో ఆ ప్రతిపాదన ముందుకు పోలేదు"అని చెప్పారు.

# ఇకపై రాహుల్ కొత్త చిరునామా ఇదే.. బర్త్ డే వేళ సామగ్రి తరలింపు షురూ



దిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ( త్వరలోనే కొత్త నివాసానికి మారబోతున్నారు. దిల్లీలోని సున్‌హరీ బాగ్ రోడ్డులోని బంగ్లా నంబర్ 5 ఇకపై ఆయన కొత్త చిరునామాగా మారనుంది. గురువారం (జూన్ 19న) తన పుట్టిన రోజు సందర్భంగా సామాన్ల తరలింపు ప్రక్రియ మొదలైనట్లు సమాచారం. జులై 21 నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందే ఆయన ఈ బంగ్లాకు మారతారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. తన అధికారిక నివాసంగా ఈ బంగ్లా నంబర్-5ను రాహుల్ గాంధీ అంగీకరించినట్లు సదరు వర్గాలు తెలిపాయి.

రాహుల్‌కు బంగ్లాను ఆఫర్ చేసినప్పటికీ.. ఆయన ప్రతిస్పందన కోసం ఎదురుచూస్తున్నట్లు గతేడాది పార్లమెంటు వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు, రాహుల్ ఎంపీ అయినప్పటి నుంచి ఆయన 12, తుగ్లక్ లేన్‌లో నివసించేవారు. అయితే, పరువు నష్టం కేసులో దోషిగా తేలడంతో 2023లో లోక్‌సభ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించడంతో ఆయన ఆ ఇంటిని ఖాళీ చేయాల్సి వచ్చింది. అప్పటినుంచి రాహుల్ తన తల్లి సోనియా గాంధీతో కలిసి 10 జనపథ్‌లోనే నివసిస్తున్న విషయం తెలిసిందే.

గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నిక కావడంతో ఆయనకు క్యాబినెట్ మంత్రి హోదా దక్కడంతో టైప్ 8 బంగ్లాకు అర్హులయ్యారు. గతంలో సున్‌హరీ బాగ్ నివాసంలో కర్ణాటక భాజపా నేత ఎ. నారాయణస్వామి ఉన్నారు. 2021-24 మధ్య కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలో కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారు.

# ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ అల్టిమేటం.!!

హైదరాబాద్ ఫోన్ ల్యాప్‌టాప్ ఇవ్వాల్సిందేనన్న అధికారులుగురువారం వరకు డెడ్ లైన్‌తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఫార్ములా ఈ-రేస్ కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది.ఈ కేసులో కీలక ఆధారాల సేకరణపై దృష్టి సారించిన అవినీతి నిరోధక శాఖ ఏసీబీ, అధికారులు,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఆయన ఉపయోగించిన మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్‌ను గురువారం సాయంత్రంలోగా తమకు అందజేయాలని గడువు విధించారు.అయితే, ఈ ఎలక్ట్రానిక్ పరికరాలను ఏసీబీకి ఇవ్వడంపై కేటీఆర్ తన న్యాయవాదులతో సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు వాటిని ఏసీబీకి అప్పగించాల్సిన అవసరం లేదని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. దీంతో ఆయన మొబైల్, ల్యాప్‌టాప్‌లను ఏసీబీకి సమర్పించే అవకాశం లేదని తెలుస్తోంది. మరోవైపు, ఈ కేసులో కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను కలిపి విచారించేందుకు ఏసీబీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న అరవింద్ కుమార్ ఈ నెల 21న హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఆయన వచ్చిన తర్వాత వారం రోజుల్లోగా ఇద్దరినీ ఉమ్మడిగా విచారించేందుకు ఏసీబీ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అరవింద్ కుమార్ సెలవులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఫార్ములా ఈ రేసు నిర్వహణ సంస్థ ఎఫ్ఈవోకు నిధుల బదిలీ వ్యవహారంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకే తాను నడుచుకున్నానని అరవింద్ కుమార్ ఇదివరకే ఏసీబీకి స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం.



# బ్రిటన్ మాజీ ప్రధానితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

## తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలుకు ఎంవోయూ

%హైదరాబాద్: బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి-అర్బన్, గ్రామీణ మండలలాతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీ బ్లెయిర్‌తో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చున్నారు.

భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ బ్లెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

# 'ఆపరేషన్ సింధు'.. ఇజ్రాయెల్ నుంచీ భారతీయుల తరలింపునకు కేంద్రం నిర్ణయం



దిల్లీ: ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను తరలించేందుకు ఆపరేషన్ సింధు( చేపట్టిన భారత ప్రభుత్వం.. ఇజ్రాయెల్‌లో ఉన్నవారిని సైతం స్వదేశానికి తరలించాలని నిర్ణయించింది. అక్కడి ఉద్రిక్త పరిణామాల దృష్ట్యా భారత్‌కు వచ్చేయాలనుకుంటున్న పౌరుల్ని తరలించేందుకు టెల్‌అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం ఏర్పాట్లు చేస్తుందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఇందుకోసం ఇజ్రాయెల్‌లోని భారతీయ పౌరులు https://www.indembassyisrael.gov.in/indian_national_reg వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించింది. ఒకవేళ ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నవారైతే అవసరం లేదని పేర్కొంది.

ఇందుకు సంబంధించి ఏవైనా సందేహాలను నివృత్తి చేసేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ం972 54-7520711బీ ం972 54-3278392బీ email: cons1.telaviv@mea.gov.in ద్వారా సంప్రదించవచ్చని సూచించింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులంతా అప్రమత్తంగా ఉండాలని, ఇజ్రాయెల్ అధికారులు జారీ చేసిన భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని కోరింది. అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నామని, సాధ్యమైనంత మేరకు అన్ని విధాలా సహాయం అందించేందుకు రాయబార కార్యాలయం నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉంటుందని పేర్కొంది.

# రాహుల్ ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు అంగీకరించింది: మంత్రి పొన్నం

హైదరాబాద్: రాబోయే తరానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిక్సూచి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకరించి గెజిట్ విడుదల చేసిందని చెప్పారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా గాంధీభవన్‌లో వేడుకలు నిర్వహించారు. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ అనిల్‌కుమార్‌తో కలిసి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. రాహుల్‌గాంధీ ఆలోచన మేరకే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు కులగణన చేసిందని పొన్నం అన్నారు.



అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ ప్రజల కోసం కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాత్రమే బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. బలహీనవర్గాలకు చెందిన మంత్రిగా పొన్నం, పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్, దళిత మంత్రిగా తాను నిదర్శనమన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా సామాన్య కార్యకర్త నుంచి మంత్రినయ్యానని చెప్పారు. మంత్రిగా రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలకు హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు.

## వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్

జమిలి ఎన్నికలపై వ్యవహారం మెల్లగా ముందుకు కదులుతోంది. ఇప్పటికే పార్లమెంట్ ముందుకు బిల్లు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. సో ఇప్పుడు ఆ జేపీసీ సంప్రదింపుల్లో బిజీబిజీగా ఉంది.. ఎటు చేసి వన్ నేషన్, వన్ ఎలక్షన్ కు రోడ్ మ్యాప్ క్లియర్ చేస్తున్నట్లుగానే పరిస్థితులు చూస్తే అర్థమవుతోంది. అంతా కుదిరితే 2034 నుంచి సింగిల్ పోల్ ను వర్కవుట్ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై పెరిగిన స్పీడ్. భారత్ లో జమిలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒకే దేశం ఒకే ఎలక్షన్.. విషయంపై మోడీ ప్రభుత్వం చాలా సీరియస్ గానే వర్కవుట్ చేస్తోంది. మాటిమాటికీ ఎన్నికలు రావడం, ఏదో ఒక రాష్ట్రంలో, ఏదో ఒక ప్రాంతంలో పోలింగ్ తో ఎలక్షన్ కోడ్ లు, అభివృద్ధి ఆగడం ఇవన్నీ సమస్యలను పెంచుతోంది. ఇదంతా కాదు.. ఒకేసారి ఎలక్షన్ జరిపేస్తే.. ఇక ఐదేళ్ల దాకా ఆ జోలికి వెళ్లే పరిస్థితి ఉండదు. పాలన సాఫీగా చేసుకోవచ్చు అన్న ఆలోచనతో కేంద్రం ఉంది. ఇప్పటికే జమిలి బిల్లును గతేడాది డిసెంబర్ లో లోక్ సభ ముందుకు తీసుకొచ్చింది. మరింత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ జేపీసీకి పీపీ చౌదరి చీఫ్ గా ఉన్నారు. ఇటీవలే ఆయన కొన్ని విషయాలు షేర్ చేయడంతో జమిలి టైం దగ్గరపడిందన్న విషయాలు బయటికొచ్చాయి. దీంతో పొలిటికల్ సర్కిల్స్ లో ఉత్కంఠ పెరుగుతోంది. ఎప్పుడూ ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు. స్వాతంత్ర్యం వచ్చాక అటు లోక్ సభకు, ఇటు రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే ప్రభుత్వాలు కూలిపోవడం, రద్దవడం వంటి చర్యలతో మొత్తం ప్రాసెస్ మారిపోయింది. ఏదో ఒక ఏడాది.. ఏదో ఒక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు చాలా కామన్ అయ్యాయి. దీంతో ఎప్పుడు చూసినా భారత్ లో ఎన్నికల వాతావరణమే కనిపిస్తోంది. ఇది టిపికల్ గా మారిపోయిందన్న వాదనలు పెరిగాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకొచ్చింది. మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటి అన్ని రాష్ట్రాల్లో పర్యటించి రాష్ట్రపతికి రిపోర్ట్ కూడా సమర్పించింది. కాబట్టి ఇదంతా ముగిసిన చరిత్ర. మరి వాట్ నెక్స్ట్? 2034లో జమిలికి ముహూర్తమన్న జేపీసీ ఛైర్మన్. 2034లో జమిలి ఎన్నికలకు దాదాపుగా ముహూర్తం ఖరారైనట్లే అని జేపీసీ ఛైర్మన్ పీపీ చౌదరి అంటున్నారు. ఈలోపు పరిష్కరించాల్సిన సమస్యలు, రాజ్యాంగ సవరణలు, రాష్ట్రపతి నోటిఫై చేయడం, రాజకీయ నిర్ణయాలు, లాజిస్టికల్ ఇష్యూస్ ఇవన్నీ ఉన్నాయి. మరోవైపు రాష్ట్రాల్లో సంప్రదింపులు కూడా జరగాల్సి ఉంది. ఇప్పటికే కోవింద్ కమిటీ సంప్రదింపులు చేసి రిపోర్ట్ ఇచ్చినా.. జేపీసీ ఆధ్వర్యంలో మరోసారి సంప్రదింపులు జరుగుతున్నాయి. నిజానికి 2034కి ముందు జమిలి ప్రణాళిక అమలు చేయాలనుకున్నారు. అయితే చాలా సవాళ్లు దాటాల్సి ఉండడంతో 2034కి షిఫ్ట్ అయింది. ఆర్టికల్ 82ం ని కలపాలన్న ప్రతిపాదన. పైగా ఈ జమిలి బిల్లు ఇంకా మార్పులు చేర్పుల దశలో ఉంది. అంతే కాదు.. ఈబిల్లులో పేర్కొన్న విషయం ప్రకారం చూస్తే రాజ్యాంగంలో ఆర్టికల్ 82ం ని కలపాలన్న ప్రతిపాదన ఉంది. కొత్తగా ఎన్నికైన లోక్‌సభ తొలి సమావేశం సందర్భంగా రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడానికి ఈ ఆర్టికల్ అనుమతిస్తుంది. కానీ ప్రస్తుత లోక్‌సభ మొదటి సమావేశం 2024లో ప్రారంభమవడంతో 2029లోనే చేయవచ్చు. రాష్ట్రపతి అపాయింటెడ్ డేట్ ప్రకటించడం కీలకం. అపాయింటెడ్ డేట్ రాష్ట్రపతి నోటిఫికేషన్ చేసిన తర్వాత, ఆ తర్వాత ఎన్నికైన రాష్ట్ర శాసనసభల పదవీకాలం 2029లో ప్రారంభమయ్యే లోక్‌సభ ఐదేళ్ల పదవీకాలానికి తగ్గట్లుగా మారుస్తారు. దీనర్థం ఏంటంటే.. అపాయింటెడ్ తేదీ తర్వాత ఎన్నికైన ఏ రాష్ట్ర అసెంబ్లీ అయినా దాని పదవీకాలం 2031 లేదా 2033లో ప్రారంభమైనా 2034 నాటికి ముగియాల్సిందే. సో ఈ మొత్తం ఎపిసోడ్ లో రాష్ట్రపతికి తదుపరి నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం 2029 లోక్‌సభ ఎన్నికల తర్వాతే వస్తుంది. అప్పటికి బిల్లు ఆమోదం పొందితే నెక్స్ట్ లోక్‌సభ 2034 వరకు కొనసాగుతుంది. 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం. అప్పుడే జమిలికి ఛాన్స్ ఉంది. అయితే ఈ వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు చట్టంగా మారాలంటే పార్లమెంట్ ఉభయ సభలు మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించాలి. అంతటితో మ్యాటర్ ఆగదు. చట్టం అయిన తర్వాత కనీసం 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల కూడా దీన్ని ఆమోదించాలి. అయితే ఈ విషయంలో ఎన్డీఏ ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఆ పని సులువు అవుతుంది. 20 రాష్ట్రాల్లో ఎన్డీయే పార్టీలు అధికారంలో ఉంటే ఇండియా బ్లాక్ 10 చోట్ల అధికారంలో ఉంది. లోక్‌సభలో 364 సీట్లు, రాజ్యసభలో 164 సీట్లు కావాలి. ప్రస్తుతం ఔఅంకి లోక్‌సభలో 292 సీట్లు, రాజ్యసభలో 129 సీట్లు ఉన్నప్పటికీ బిల్లును ఆమోదించడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లేదు. లోక్‌సభలో 364 సీట్లు, అలాగే రాజ్యసభలో 164 సీట్లు అవసరం. కానీ ఇప్పుడు ఎన్డీఏకు ఆ బలం లేదు. దీంతో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇండియా కూటమి పార్టీలు, అలాగే తటస్థ పార్టీల మద్దతు అవసరం. మరి అవి ఎంత వరకు సపోర్ట్ ఇస్తాయన్నది కీలకంగా మారుతోంది. జాతీయ ప్రయోజనాల గురించి ఆలోచించే పార్టీలు బిల్లుకు మద్దతు ఇస్తాయని ఎన్డీఏ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. 2027లో ఎన్నికలు జరిగితే 2032లో టెన్యూర్ ముగింపు. లోక్ సభతో పాటే ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు ఈ జమిలితో పదవీకాలానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. కానీ వెనకా ముందు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లోనే పరిస్థితి మారబోతోంది. అంటే 2026, 2027, 2028లో జరిగే రాష్ట్రాల అసెంబ్లీలు ఐదేళ్లు ప్రశాంతంగానే ఉంటుంది.

# రాజకీయనేతలకు గుడ్ న్యూస్

## ఏపీలో పెరగనున్న 225 నియోజకవర్గాలు

విజయవాడ, జూన్ 19,

తెలుగు రాష్ట్రాల్లో( నియోజకవర్గాల సంఖ్య పెరగనుందా? పునర్విభజన కచ్చితంగా చేపడతారా? కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. నియోజకవర్గాల పెంపునకు సంబంధించి కదలిక వచ్చింది. కేంద్ర ప్రభుత్వం జన గణనకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో తప్పనిసరిగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని ప్రచారం సాగుతోంది. జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనున్నారు. తద్వారా నియోజకవర్గాల పెంపు, రిజర్వేషన్ల కేటాయింపునకు ఈ రెండు అంశాలు దోహదపడతాయని భావిస్తున్నారు. కులగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. తరువాత పునర్విభజన ప్రక్రియ చేపట్టి 2029 ఎన్నికలకు వెళ్తారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆశావహుల్లో ఒక రకమైన ఆనందం కనిపిస్తోంది.రాష్ట్ర విభజనజరిగి 11 సంవత్సరాలు అవుతోంది. ఇప్పటికే 2014, 2019, 2024 ఎన్నికలు పూర్తయ్యాయి. అయితే రాష్ట్ర విభజన జరిగిన సమయంలోనే నియోజకవర్గాల పెంపు ఉంటుందని అంతా భావించారు. విభజన హామీల్లో సైతం నియోజకవర్గాల పెంపు విషయాన్ని ప్రస్తావించారు. అయితే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి. పునర్విభజన చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది. కానీ జన గణన, కుల గణన జరగకపోవడంతో దానిపై ముందడుగు వేయలేకపోయింది కేంద్రం. వాస్తవానికి 2011లో చివరిసారిగా జనగణన జరిగింది. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన చేపట్టాల్సి ఉంది. ఈ లెక్కన 2021లో చేపట్టాల్సిన జనగణన.. కరోనా వైరస్ కారణంగా చేపట్ట లేకపోయారు. దేశంలో వచ్చే ఏడాది రెండు విడతల్లో జనగణన చేపట్టేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీంతో తప్పనిసరిగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని అంచనాలు వెలువడుతున్నాయి.పునర్విభజనలో భాగంగా ఏపీలో అసెంబ్లీ సీట్లు50 వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం 175 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 25 పార్లమెంట్ స్థానాలు కొనసాగుతున్నాయి. ప్రతి పార్లమెంటు స్థానంలో రెండు నియోజకవర్గాల చొప్పున పెరిగే అవకాశం ఉంది. ఈ పునర్విభజన పైనే చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. సాధారణంగా అధికార పార్టీకి పునర్విభజన అనేది ఎంతగానో ఉపయోగపడుతుంది. తమకు అనుకూలంగా పునర్విభజన చేపట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఏపీలో కూటమి పార్టీల నేతలు ఎక్కువగా పునర్విభజన పై ఆశలు పెట్టుకున్నారు. 50 అసెంబ్లీ సీట్లు పెరిగితే.. ఆశావహులకు సైతం చాలా సులువుగా సీట్లు కేటాయించవచ్చని పార్టీలు భావిస్తున్నాయి.చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పట్లో కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఉండేది. రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఆ సమయంలో అధికార పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగిందన్న కామెంట్స్ వినిపించాయి. 2009లో ఏపీలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి విజయం సాధించడం వెనుక పునర్విభజన ప్రక్రియ దోహద పడిందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉండడం, కేంద్రంలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో తప్పకుండా కూటమికి అనుకూలంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉంది. అయితే 2027 ద్వితీయార్థంలో పునర్విభజన ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# జగన్ కిం కర్తవ్యం

విజయవాడ, జూన్ 19,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై ఈ సారి నేతల నుంచి వత్తిడి ఖచ్చితంగా పెరుగుతుంది. ఉచిత పథకాలను మరింతగా ప్రకటించాలని నేతలు ఇప్పటికే అభిప్రాయపడుతున్నారు. జగన్ హామీల విషయంలో చేతులు ముడుచు కూర్చుంటే ఈసారి కూడా అధికారంలోకి రావడం కష్టమేనని ఇప్పటికే కొందరు నేతలు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. ప్రాంతాలకు అతీతంగా ఇటువంటి డిమాండ్లు ఊపందుకున్నాయి. జనం నాడిని పట్టి వెళ్లాలని, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తామా? లేదా? అన్నది పక్కన పెట్టి అధికారంలోకి రావాలంటే ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వెళ్లడం మంచిదని ఇప్పటికే నేతలు అంటున్నారంటే రానున్న కాలంలో వైసీపీ నేతల నుంచి జగన్ పై మరింత వత్తిడి పెరిగే అవకాశముంది. బీజేపీతో పొత్తుకు జగన్ ప్రయత్నించాలని నెల్లూరు జిల్లాకు చెందిన కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీలో కలకలం రేపాయి. ఎందుకంటే ఆయన క్షేత్రస్థాయిలో జరిగిన విషయాలను పసిగట్టి ఆ కామెంట్స్ చేసి ఉండవచ్చు. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే కేంద్రంలో అధికారంలో ఉండటంతో ఎలక్షనీరింగ్ కు కూడా ఇబ్బందులుండవన్న అభిప్రాయం కావచ్చు. ఎన్నికలో తమ హవా కొనసాగాలంటే బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిందేనని ఆయన అన్నారు. అందులోనూ నిజం లేకపోలేదు. ఎందుకంటే బయట నుంచి మద్దతు ఇచ్చే కంటే ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకుంటే తప్పేమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. కానీ జగన్ మాత్రం ఒంటరిగానే పోటీ చేయాలని భావిస్తున్నారు. ఈ డిమాండ్ నేతల్లో పెరిగితే ఏం జరుగుతందన్నది మాత్రం చూడాలి.. ఇక అమరావతిపై మాజీ మంత్రి జోగి రమేష్ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని ఆయన నేరుగానే చెప్పారు. అమరావతిలో అభివృద్ధి చేయకుండా మూడు రాజధానుల నినాదంతో వెళ్లి పదకొండు సీట్లకే పరిమితం కావడానికి రాజధాని అంశం కూడా



ఒక కారణమని ఆయన చెప్పకనే చెప్పారు. అమరావతిని మార్చేది లేదని, రాజధానిగా కొనసాగిస్తామని, మూడు రాజధానుల స్థానంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించి ఎన్నికలకు వెళితేనే ప్రయోజనం ఉంటుందని జోగి రమేష్ అన్నారంటే ఆ విషయంలోనూ జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అన్నచర్చ జరుగుతుంది. గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లా వైసీపీ నేతల్లో ఇదేరకమైన అభిప్రాయం ఉందంటున్నారు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కూడా ఉచిత హామీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల ప్రచారంలోనే తాను జగన్ కు చెప్పానని, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కల్పిస్తానని చెప్పాలని, మ్యానిఫెస్టోలో చేర్చాలని చెబితే అందుకు జగన్ అంగీకరించలేదన్నారు. ఫలితంగా చంద్రబాబు ఆ నినాదం అందుకుని విజయం సాధించారని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. 2014 ఎన్నికల్లోనూ రైతులకు రుణమాఫీ విషయంలో హామీ ఇవ్వాలని కోరామని, అప్పుడు కూడా జగన్ అంగీకరించకపోవడంతో పార్టీ ఓటమిపాలయిందని, ఉచిత హామీల విషయంలో ఈసారి జగన్ తన వైఖరి మార్చుకోక తప్పదంటున్నారు. ఎందుకంటే అధికారంలోకి రావాలంటే ఉచిత హామీలు ఇవ్వాలని నేతలు ఖచ్చితంగా వత్తిడి తెస్తారన్నది వాస్తవం. ఈసారి అధికారంలోకి రాకుంటే ఇబ్బందులు తప్పవని అందుకు చంద్రబాబుకు మించి హామీలు ఇవ్వాలని జగన్ పై వత్తిడి తెస్తారన్నది వాస్తవం.

# బనకచర్ల చుట్టూ రాజకీయం

తిరుపతి, జూన్ 19,

బనకచర్ల ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు జల భద్రతను ఇచ్చే కవచంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణిస్తుంటే, తెలంగాణకు ఈ ప్రాజెక్టు శాపమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.గోదావరి నదిలో వృథాగా కలుస్తున్న 3 వేల టీఎంసీల వరద కలుస్తోందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఈ మూడు వేల టీఎంసీలలో 200 టీఎంసీల వరద నీటిని కరవు పీడిత ప్రాంతం రాయలసీమతోపాటు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు తరలించడం ప్రాజెక్టు లక్ష్యం. ఇది కరవు ప్రాంతాలను సస్యశ్యామలం చేయడంతోపాటు ఏపీకి తాగునీటి కొరత తీర్చేందుకు ఉద్దేశించి ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దాదాపు 80 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుంది. వ్యవసాయ పరంగా చూస్తే సుమారు 7.5 లక్షల నుండి 12 లక్షల ఎకరాల వరకు కొత్తగా సాగు నీరు అందించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఇది రాయలసీమకు వరప్రదాయినిగా చెప్పవచ్చు. వ్యవసాయ ఉత్పత్తులు ఈ ప్రాంతంలో గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని ఏపీ ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. దీంతో పాటు ఇప్పటికే ఉన్న 22.59 లక్షల ఎకరాల ఆయకట్టును సాగునీటిని స్థిరీకరించవచ్చు. కృష్ణా డెల్టాలో 13.08 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్ కుడి కాలువ కింద 8 లక్షల ఎకరాలకు సాగునీటి స్థిరీకరణకు ఈ బనకచర్ల ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీ పారిశ్రామిక అవసరాల కోసం 20 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. ఇది పారిశ్రామిక అవసరాలను తీర్చే ప్రాజెక్టు కూడా. కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు ఇది దోహదం చేస్తుంది.

సెంట్రల్ వాటర్ కమిషన్‌కు బనకచర్ల ప్రాజెక్టుపై "ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ " ను ఏపీ ప్రభుత్వం 2025, మే 22న సమర్పించింది. దీనిపై కేంద్ర జల సంఘం దృష్టి సారించింది. దీనిపై డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ ను సమర్పించడానికి ఏపీ నీటిపారుదల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పర్యావరణ అనుమతులు ఈ ప్రాజెక్టుకు కీలకమైనవి. ఈ క్రమంలో కేంద్ర పర్యావరణ నిపుణుల అంచనా కమిటీ జూన్ 17, 2025న సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం - పర్యావరణ ప్రభావంపై ప్రాథమికంగా చర్చించింది. ఈ ప్రాజెక్టుకు మంజూరు చేయాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. ఈ అనుమతుల కోసం ఏపీ ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టుకు నిధుల సమీకరణ కోసం జలహారతి కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట అనేది గోదావరి-కృష్ణా-పెన్న నదులను అనుసంధానం చేసే ప్రణాళిక. గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం ముఖ్య లక్ష్యం. మూడు దశలుగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పోలవరం నుండి కృష్ణా నది వరకు తొలి దశగా, కృష్ణా నది నుంచి బొల్లపల్లి రిజర్వాయర్ వరకు రెండో దశగా, బొల్లపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకు మూడో దశగా నిర్మాణాన్ని చేపట్టేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇలా గోదావరి వరద జలాలను గోదావరి బేసిన్ నుంచి పెన్నా బేసిన్‌కు తరలించి రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వినియోగించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.బనకచర్ల కరువు పీడిత రాయలసీమకు పునరుజ్జీవం కల్పించే ప్రాజెక్టు. 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీలో జలవనరులు మరింత పెరుగుతాయి. తద్వారా కలిగే నీటి సమృద్ధి వల్ల వ్యవసాయ రంగంలో ఏపీ విప్లవాత్మకమైన అభివృద్ధి సాధించే వీలుంటుంది. ఏపీ స్థూల దేశీయోత్పత్తి పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు బలోపేతం అవుతాయి. వలసలు తగ్గి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. వ్యవసాయ రంగానికి మాత్రమే కాకుండా పారిశ్రామిక అవసరాలకు ఈ ప్రాజెక్టు నీటిని వినియోగించనున్నారు. తద్వారా పారిశ్రామిక రంగం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. మొత్తం మీద ఏపీ సమగ్రాభివృద్ధికి బనకచర్ల ప్రాజెక్టు కీలకం అని చెప్పాలి

## ముంబైలో కుండపోత వర్షాలు.. ఆరెంజ్ అలర్ట్ జారీ

ముంబాయి

దేశ ఆర్థిక రాజధాని ముంబైలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు 200 మి.మీ. వర్షపాతం నమోదైంది. ముంబై, పరిసర ప్రాంతాల్లో వరద భారీగా ప్రవహిస్తోంది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించింది. లోతట్టు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంది. ప్రజలు అధికారిక సూచనలను పాటించాలని, అపోహలకు లోనవద్దని హెచ్చరించింది.

## మస్కట్లో చిక్కుకుపోయిన మహిళను సురక్షితంగా చేర్చిన నంద్యాల పోలీసులు

నంద్యాల

కొద్ది రోజుల క్రితం, నంద్యాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అధి రాజ్ సింగ్ రానా కు మస్కట్లో ఉన్న చాగలమర్రి గ్రామానికి చెందిన హుస్సైనమ్మ అనే మహిళ ఒక సెల్ఫీ వీడియోను పంపింది. ఆ వీడియోలో ఆమె తీవ్రమైన మనస్తాపంతో తాను ఇక బతకలేనని, తనను కాపాడాలని ఎస్పీ అల్లగడ్డ పోలీసులను అప్రమత్తం చేసి, ఆమెకు సంబంధించిన వివరాలు సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అల్లగడ్డ పోలీసులు చేపట్టిన విచారణలో, హుస్సైనమ్మ భర్త 2024లో మరణించడంతో కుటుంబ ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఆమె మస్కట్ వెళ్లినట్టు తెలిసింది.

మొదట ఆమె ఓ ఇంట్లో మెయిడ్ గా పనిచేశారు. అయితే ఆ ఇంట్లో వంట చేస్తుండగా ఆమె నైటీకి నిప్పంటింది. ఈ ఘటనలో ఆమె కడుపు భాగానికి గాయమవడంతో తాను పనిచేయలేకపోయారు. పనికి వెళ్లలేని స్థితిలో, యజమాని ఆమెను తొలగించారు. తరువాత ఆమె ఉద్యోగం కోసం అనేక ప్రయత్నాలు చేసినా శరీరం బాగా లేకపోవడంతో ఎక్కడా ఉద్యోగం లభించలేదు. దీనివల్ల ఆమె ఆర్థిక పరిస్థితి మరింతగా క్షీణించింది.

ఈ విషయంలో అలర్టా స్పందించిన అల్లగడ్డ పోలీసులు సంబంధిత ఏజెంట్లతో, మిగిలిన వ్యక్తులతో సంప్రదించి ఆమె కోసం విమాన టికెట్లను బుక్ చేయించారు. సమాచారం అందిన 48 గంటలలోనే ఆమెను గుర్తించి, తిరుగు ప్రయాణ ఏర్పాట్లు చేసి, చాగలమర్రిలో ఆమె కుటుంబానికి సురక్షితంగా చేర్చారు.

## జీహెచ్ఎంసీ అధికారి పై రహ్మాత్ నగర్ కాంగ్రెస్ కార్పొరేటర్ సీ.ఎన్. రెడ్డి దౌర్జన్యం

హైదరాబాద్

యూసుఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ (ఒఓఅ) బాలరాజ్ ను రహ్మాత్ నగర్ కార్పొరేటర్ సీ.ఎన్. రెడ్డి అసభ్య పదజాలంతో దూషించి దాడికి యత్నించారని జీహెచ్ఎంసి యూసఫ్ గూడ సర్కిల్ అధికారులు, సిబ్బంది నిరసన వ్యక్తం చేసారు. జీహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ను కలిసి వినతిపత్రం అందజేసారు.

ఎంప్లాయిస్ యూనియన్ (ఃఓూ), మజ్దూర్ యూనియన్ నాయకులతో కలిసి జోనల్ కమిషనర్ ను కలిసారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగి పైన కార్పొరేటర్ దాడి చేయడం దురదృష్టకరం, బాధాకరం.. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.. జోనల్ కమిషనర్ నుండి సరైన స్పందన రాలేదని అన్నారు. ఇరవై, ముప్పై మంది గుండాలు సర్కిల్ ఆఫీస్ కీ వచ్చి ఉద్యోగి పై దాడి చేయడం అమానుషం. కార్పొరేటర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఉద్యోగులు అందరం పెన్ డౌన్ చేస్తామనీ హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్ బరిలో నేనే ఉన్నా మహ్మద్ అజారుద్దీన్

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తారని అంశంపై పార్టీలోను, నియోజకవర్గంలోనూ పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. నియోజకవర్గంలో ఏ నలుగురిని కదిలించినా కూడా ఇదే అంశంపై అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడు మహమ్మద్ అజారుద్దీన్ ఆయన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు.

తాను కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో ఉన్నట్లు స్పష్టం చేశారు. తనకు గత అసెంబ్లీ ఎన్నికల్లో చివరి క్షణంలో టికెట్ ఇచ్చినప్పటికీ ఆఖరి వరకు పోరాడానని తక్కువ ఓట్లతో ఓడిపోవడం జరిగిందని అన్నారు.

మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో సగం సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల కంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో అత్యధిక ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చేలా తాను పనిచేశానని అన్నారు. తమ పార్టీలోనే ఉన్న కొంతమంది వ్యక్తులు కావాలని కొన్ని పత్రికల్లో, మీడియా మాధ్యమాల్లో, వెబ్ సైట్ల లో తప్పుడు వార్తలు రాయిస్తున్నారని, తనకు టికెట్ ఇవ్వడంలేదని ప్రచారం చేస్తున్నారని ఈ విషయాన్ని కూడా తాను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఎంతో నమ్మకంగా ఉన్న తనకు ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసి వేణు గోపాల్ ఆశీస్సులు ఉన్నాయని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి గడిచిన ఏడాదిన్నర కాలంగా పని చేస్తున్నామని, ఇప్పటికీ పలుమార్లు బూత్ స్థాయి లో, డివిజన్ స్థాయిలో సమావేశాలు సైతం నిర్వహించామని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సహకారంతో తాను జూబ్లీహిల్స్ నియోజకవర్గం టికెట్ తెచ్చుకొని, గెలిచి రాహుల్ గాంధీ కి బహుమతిగా అందిస్తామని అన్నారు.

## పిల్లలతో సహ ఓ మహిళ ఆత్మహత్యయత్నం

### కాపాడిన సిద్దిపేట ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్

### సన్మానించి నగదు పురస్కారం అందజేసిన పోలీస్ కమిషనర్

సిద్దిపేట

కుటుంబ కలహాల నేపథ్యంలో ఒక మహిళ పిల్లలతో సహ ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన సిద్దిపేట ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ సదరు మహిళతో మాట్లాడి కాపాడారు. విషయం తెలుసుకున్న పోలీసులు కమిషనర్ డా అనురాధ రవిందర్ ను సన్మానించి నగదు పురస్కారం అందచేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. విధులు నిర్వహించే సమయంలో మన చుట్టూ పరిసర ప్రాంతాలలో ఏం జరుగుతుందో గమనిస్తూ ఉండాలని సూచించారు. బుధవారం నాడు సిద్దిపేటలోని కోటిలింగాల దేవాలయం ప్రాంతంలో నివాసం ఉండే చిట్టాపురం శ్యామల కుటుంబ కలహాలతో పిల్లలను తీసుకుని ఇంటి నుండి వెళ్ళింది. పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న శ్యామల సిద్ది పేటలోని పాత బస్టాండ్ వద్ద తిరుగు తుండగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ గమనించారు. వెంటనే ఆమె దగ్గరికి వెళ్లి వివరాలు కనుక్కున్నారు. సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కౌన్సిలింగ్ నిర్వహించారు. శ్యామల భర్త ఫోన్ నెంబర్ ఇస్తే పిలిపించి అతనికి అప్పగిస్తామని చెప్పారు. తన భర్త వద్దకు వెళ్లడానికి శ్యామల నిరాకరించింది. దీంతో సిద్దిపేట సఖి సెంటర్ వారికి ఫోన్ చేసి వారికి శ్యామలతో పాటు ఆమె పిల్లలు అప్పగించి కౌన్సిలింగ్ ఇప్పించి వారు ఎటువంటి అఘాయిత్యం చేసుకోకుండా కాపాడినందుకు అభినందించి సన్మానించి నగదు పురస్కారం అందజేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వహణ అంకితభావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్లో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులను పరామర్శిస్తే తప్పా?

అమరావతి జూన్ 19 వైఎస్ఆర్ సిపి పార్టీ శ్రేణులను పరామర్శిస్తే తప్పా?, ఎందుకు ఇన్ని ఆంక్షలు? అని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. మొన్నటి పొదిలి పర్యటనలోనూ తనకు ఇబ్బందులు సృష్టించారని మండిపడ్డారు. గురువారం జగన్ మీడియాతో మాట్లాడారు. 40వేల మందిపై రాళ్లు వేసే ప్రయత్నం చేశారని, రైతులు సంయమనం పాటించారని, అయినా కేసులు పెట్టారని, రైతులను చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే భూస్థాపితం చేస్తారా? టాపిక్ డైవర్ట్ చేయడానికే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేశారని చురకలంటించారు. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వనని అన్నందుకు చెవిరెడ్డి గన్‌మెన్‌ను హింసించారని, ఆ గన్‌మెన్ స్వయంగా డిజిపి, రాష్ట్రపతికి లేఖలు రాయాల్సి వచ్చిందన్నారు. చెవిరెడ్డి కుమారుడిని కూడా ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని, లిక్కర్ కేసులో సంవత్సరం నుంచి చెవిరెడ్డి భాస్కర్ పేరే లేదన్నారు. చంద్రగిరిలో ఎదురు ఉండకూడదనే చెవిరెడ్డిపై కేసులు పెట్టారని జగన్ ఆరోపణలు చేశారు.

## విశాఖకు ఇంటర్నేషనల్ బ్రాండ్...

విశాఖపట్టణం, జూన్ 19,

అంతర్జాతీయ స్థాయిలో మరోసారి విశాఖపట్నం మార్మోగ నుంది. ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు విశాఖలో జరగనున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఐదు లక్షల మందితో యోగా దినోత్సవ వేడుకలు జరిపేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. ఇప్పటికే విశాఖ సిటీ పర్యాటకంగా గుర్తింపు పొందింది. వాణిజ్యపరంగా అభివృద్ధి సాధిస్తోంది. ఆసియా ఖండంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న మెగాసిటీగా గుర్తింపు సాధించింది. అందుకే సిటీ ఆఫ్ డెస్టినీ గా పేర్కొంటారు. ఇక టూరిజం అంటే విశాఖ అని అంతర్జాతీయ పర్యాటకులు భావిస్తారు. అటువంటి చోట ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు జరుపుతుండడంతో.. మరోసారి అంతర్జాతీయ స్థాయిలో విశాఖ చర్చకు దారితీస్తోంది. యోగాకు ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చింది భారత్. అందుకే యోగా విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈసారి విశాఖలో జరిగే వేడుకలకు హాజరవుతానని ముందుగానే ప్రకటించారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మోడీ.. ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలకు సాగర తీరానికి వస్తానని రాష్ట్ర ప్రభుత్వానికి ఆఫర్ ఇచ్చారు. ఇది ఒక విధంగా చెప్పాలంటే విశాఖ అభివృద్ధికి అడుగులు పడినట్టే. ఇప్పటికే ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థలు విశాఖకు క్యూ కడుతున్నాయి. ఇంకోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు పెద్ద ఎత్తున ఏర్పాటు అవుతున్నాయి. ఆర్థిక రాజధానిగా విశాఖ మారుతున్న క్రమంలో ఇటువంటి అంతర్జాతీయ వేడుకలకు వేదికగా నిలవడం శుభపరిణామం. ప్రధాని విశాఖ పర్యటనక సంబంధించి షెడ్యూల్ ముందుగానే ఖరారు అయింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన వచ్చింది. ఈనెల 20న ప్రధాని నరేంద్ర మోడీ భువనేశ్వర్ నుంచి విశాఖకు చేరుకోనున్నారు. ఆ రాత్రికి అక్కడే బస చేస్తారు. ఆ తరువాత రోజు ఉదయం 6:30 గంటలకు విశాఖ బీచ్ రోడ్ లో యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనున్నారు. అదేరోజు మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విశాఖ నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో విశాఖకు ప్రముఖుల తాకిడి పెరిగింది. ఇప్పటికే ఏర్పాట్లను సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఆయన ఈనెల 20న విశాఖకు చేరుకుంటారు. ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలకనున్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ నేరుగా విశాఖకు చేరుకుంటారు. కేంద్ర మంత్రులతో పాటు రాష్ట్ర మంత్రులు కూడా పెద్ద ఎత్తున హాజరవుతారు. ఒకరోజు ముందుగానే విశాఖ నగరం భద్రత వలయంలోకి వెళ్తుంది. ఇప్పటికే నగరం నిఘా నీడలో ఉంది. మొత్తానికైతే విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి రావడం పై నగరవాసులతోపాటు ఉత్తరాంధ్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## తల్లికి వందనంలో నిబంధనాలు.. .తొలగింపు

నెల్లూరు, జూన్ 19,

ఏపీలోతల్లికి వందనం పథకం సందడి నెలకొంది. బ్యాంకులు రద్దీగా మారుతున్నాయి. ఇంకోవైపు వస్తువుల కొనుగోలుతో మార్కెట్లు కూడా కిటకిటలాడుతున్నాయి. ఈ నెల 12న విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యింది. అదే రోజు తల్లికి వందనం నిధులను విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. తల్లుల ఖాతాలలో నిధులు జమ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సందడి నెలకొంది. అయితే డబ్బులు ఖాతాలలో పడని వారు లబో దీపం అంటున్నారు. తమనెందుకు లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించారంటూ గ్రామ సచివాలయ సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. అయితే మీరంతా నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగించారని చెబుతుండడంతో షాక్ కు గురవుతున్నారు. అయితే తాము అంత విద్యుత్ వాడలేదని వారు చెబుతున్నారు. అటు నుంచి అటే విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ఆరా తీస్తున్నారు. అయితే అనర్హుల జాబితాలో ప్రతి మండలం నుంచి వేలాదిగా ఉండడంతో వారు మండల కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం పథకానికి సంబంధించి ఖాతాలో సొమ్ము పడినవారు సంతోషంగా ఉన్నారు. పడని వారు మాత్రం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. ముందుగా స్థానిక సచివాలయాల్లో ఆరా తీస్తున్నారు. విద్యుత్ వినియోగం అధికం గా ఉందన్న సమాధానం రావడంతో మండల విద్యుత్ కార్యాలయాల వద్దకు వెళ్తున్నారు. తమ కరెంట్ బిల్లు తక్కువగా వచ్చినా.. ఎందుకు ఎక్కువగా చూపారంటూ నిలదీస్తున్నారు. తాము వాడిన విద్యుత్ వినియోగానికి సంబంధించి స్టేట్మెంట్ కోరుతున్నారు. అయితే అది తమ చేతిలో లేదని.. కేవలం 6 నెలలు మాత్రమే స్టేట్ మెంట్ ఇవ్వగలమని తేల్చి చెబుతున్నారు. అయితే సచివాలయ సిబ్బంది మాత్రం 12 నెలల స్టేట్మెంట్ అడుగుతున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది ఈ కారణంతోనే తల్లికి వందనం పథకానికి దూరం కావడంతో.. ప్రభుత్వానికి భారీగా ఫిర్యాదులు వెళ్లాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. సచివాలయాల్లో ఫిర్యాదుల విభాగానికి వినతులు ఇచ్చుకోవాలని సూచించింది. ఈనెల 20 వరకు ఫిర్యాదు చేసుకోవచ్చు. 21 నుంచి 28 వరకు ఫిర్యాదులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారు. అప్పుడు అర్హత సాధిస్తే అర్హుల జాబితాలో పేరు చేర్చుతారు. ఈనెల 30న సచివాలయాల్లో అర్హుల జాబితాను ప్రదర్శిస్తారు. జూలై 5న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు. అయితే విద్యుత్ వినియోగానికి సంబంధించి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడం, ప్రతిపక్షాలకు ఇది ప్రచార అస్త్రంగా మారడం, గతంలో వైసిపి ఇదే నిబంధనను తెరపైకి తేగా అప్పట్లో వ్యతిరేకించడం? వంటి కారణాలతో ప్రభుత్వం ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ వినియోగానికి సంబంధించి అనర్హులను అర్హులుగా తేల్చి.. వారి ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం. ఈ విద్యుత్ వినియోగానికి సంబంధించి ఫిర్యాదులను పక్కన పెట్టాలని.. వారందరి ఖాతాల్లో నిధులు జమ చేస్తామని సచివాలయాలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం దీనిపై ప్రకటన చేసే అవకాశం ఉంది.

## రాయలసీమలో కూటమి డేంజర్

అనంతపురం, జూన్ 19,

రాయలసీమలో( కూటమి డేంజర్ జోన్ లో ఉందా? అక్కడ కూటమి ఎమ్మెల్యేలపై వ్యతిరేకత పెరిగిందా? వచ్చే ఎన్నికల్లో వారు గెలవడం కష్టమా? ఇటీవల ఓ సర్వేలో ఇదే అంశాలు వెల్లడయ్యాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తే మాత్రం వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి పరిణామాలు. సహజంగానే రాయలసీమ అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతం. 2014, 2019 ఎన్నికల్లో రాయలసీమలో స్పష్టమైన మెజారిటీ సాధించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మారింది. కూటమి దాదాపు స్వీప్ చేసినంత పని చేసింది. కడప జిల్లాలో సైతం ఆ పార్టీకి ఎదురు దెబ్బ తప్పలేదు. కర్నూలు, చిత్తూరు జిల్లాలో రెండేసి స్థానాల్లో సరిపెట్టుకుంది. అయితే మునుపెన్నడూ లేనివిధంగా కూటమి కట్టడంతోనే టిడిపి ఘన విజయం సాధించింది. అయితే అదే పట్టు కొనసాగించాలని చూస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో కూటమి నేతల మధ్య విభేదాలు తారాస్థాయిలో ఉన్నాయి. అవే ప్రతికూలత చూపుతున్నాయి. కడప జిల్లాల్లో కూటమి నేతల మధ్య సమన్వయం లేదు. కడప జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి దూకుడుగా ఉన్నారు. అదే స్థాయిలో ఆ నియోజకవర్గంలో విభేదాలు ఉన్నాయి. ఇక బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సొంత పార్టీ నేతలతో విభేదాలు పెంచుకుంటున్నారు. ముఖ్యంగా ఎంపీ సీఎం రమేష్ తో ఆయనకు విభేదాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. మరోవైపు స్థానికంగా ఉన్న పరిశ్రమల యాజమాన్యాలకు బెదిరిస్తున్నారు అన్న ఫిర్యాదులు కూడా ఉన్నాయి. దీంతో ఆయన తీరుతో రాయలసీమ బిజెపి నేతలు విభేదిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అందుకే కడప జిల్లాలో మొన్నటి గెలుపు శాశ్వతం చేసుకోవడంలో కూటమి వెనుకబడిందన్న ప్రచారం జరుగుతోంది. కొన్ని నియోజకవర్గాల్లో. అనంతపురం జిల్లాలో పరిస్థితి బాగానే ఉన్నా కొన్ని నియోజకవర్గాల విషయంలో మాత్రం.. పరిస్థితి చేయి దాటుతున్న టాక్ వినిపిస్తోంది. కూటమి నేతల మధ్య ఇక్కడ సమన్వయం లేదు. ఈ పరిస్థితి కారణంగానే కొన్ని నియోజకవర్గాల్లో విభేదాలు బయటకు వస్తున్నాయి. కర్నూలు జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల తీరుపై అసంతృప్తి ఉంది. చిత్తూరు జిల్లాలో మాత్రం టిడిపి కూటమి సమన్వయంతో ముందుకు సాగుతోంది. ఇక్కడ నేతల మధ్య చిన్న చిన్న అభిప్రాయ బేధాలు తప్ప.. విభేదాలు మాత్రం లేవని తెలుస్తోంది. అయితే కేవలం సమన్వయ లోపంతోనే సర్వేల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లో రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాల్లో టిడిపి కూటమి 45 సీట్లను కైవసం చేసుకుంది. 52 సీట్లకు గాను ఏడు అసెంబ్లీ స్థానాలతో సరిపెట్టుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అంతకుముందు ఎన్నికల్లో ఇక్కడ టిడిపి గెలిచింది కేవలం మూడు స్థానాలు. దానితో పోల్చుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మెరుగైన సీట్లే సాధించింది. కానీ ఇప్పుడు సర్వేల్లో టిడిపి కూటమికి వ్యతిరేక ఫలితాలు వస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడుతున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఈ తరుణంలో టిడిపి కూటమి జాగ్రత్త పడకపోతే మాత్రం ఇబ్బందికర పరిస్థితులు తప్పవని విశ్లేషకులు

## కేసీఆర్ పొలిటికల్ ప్రాజెక్టు రెడీ:

హైదరాబాద్

భారత రాష్ట్ర సమితి చీఫ్ కేసీఆర్ ప్రజల్లోకి వచ్చేందుకు సరైన కారణం కోసం చూస్తున్నారు. అన్ని రకాలుగా పరిశీలించిన తర్వాత ప్రభుత్వం ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేస్తోందన్న కారణంతో ప్రజల్లోకి రావాలని నిర్ణయించు కున్నట్లుగా కనిపిస్తోంది. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ ఖరారు చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేస్తోందని కేసీఆర్ భావిస్తున్నారు.

కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులే ప్రధానం

కేసీఆర్ తన పదేళ్ల పాలనా కాలంలో కాళేశ్వరంకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. దాదాపుగా పూర్తి చేశారు. కానీ అసలు ప్రధానమైన మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడంతో ప్రాజెక్టుకు అర్థం లేకుండా పోయింది. దాంతో సమస్యలు చుట్టు ముట్టాయి. అది చాలా చిన్న సమస్య అని రిపేర్ చేస్తే అంతా సర్దు కుంటుందని బీఆర్ఎస్ వాదిస్తోంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. నిర్మాణాలు చేసేలా ఒత్తిడి చేయడంతో పాటు ప్రజల్లో ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేస్తోందన్న భావన వచ్చేలా చేయడానికి కేసీఆర్ ప్లాన్ రెడీ చేస్తున్నారు.

కాళేశ్వరం పై ప్రజల్లో ప్రధానంగా చర్చ,

కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగాలు. అందులో జరిగిన అవినీతి వ్యవహారాలపై ఇప్పుడు ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఇలాంటి సమయంలో ఆ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ప్రజల్లోకి వెళ్తే ఎలాంటి స్పందన వస్తుందన్నది బీఆర్ఎస్ వర్గాలు అంచనా వేయలేకపోతున్నాయి. ప్రస్తుత రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. కేటీఆర్ వ్యక్తిగత దూషణల రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో ఇప్పటి వరకూ ప్రాజెక్టులు, అభివృద్ధి వంటి అంశాలపై చర్చ ప్రారంభం కాలేదు. ఇప్పుడు కేసీఆర్ ఆ టాపిక్ ను డైవర్ట్ చేసి.. ప్రాజెక్టుల అంశంపైకి మార్చాలనుకుంటున్నారు.

బీఆర్ఎస్ పరిస్థితిని మెరుగుపరచడమే లక్ష్యం:

రోజు రోజుకు బీఆర్ఎస్ పరిస్థితి దిగజారిపోతోందని కేసీఆర్ కు క్లారిటీ వచ్చిందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. కేటీఆర్ శల్య సారధ్యం.. కవిత సొంత కుంపటి తరహా రాజకీయాలతో ఆ పార్టీలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. అన్నింటికి మించి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో బూతులు తిట్టడం, తిట్టించడం మినహా ప్రతిపక్ష పాత్ర పోషించిన దాఖలాలు లేకపోవడంతో ప్రజల్లోనూ స్పందన కనిపించడంలేదు. ఇప్పుడు కేసీఆర్ ఈ పరిస్థితిని మార్చాలని అను కుంటున్నారు. అందుకే ప్రాజెక్టుల అంశంతో తెరపైకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

## సీఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదు? ఎమ్మెల్సీ కవిత:

హైదరాబాద్

నదీజలాల వాటా విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ కు తీరని అన్యాయం చేస్తున్నారని ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానం పేరిట 60% కేంద్రం నిధులతో ఏపీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టు నిర్మించే ప్రయత్నం చేస్తుంటే.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం దీనిపై ఎందుకు స్పందించడం లేదు? అని ఫైర్ అయ్యారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కి మధ్య ఉన్న లాలూచీ ఏమిటి అని నిలదీశారు

## సంక్షేమ పథకాలే ఆయుధంగా రేవంత్ సర్కార్ దూకుడు..!

హైదరాబాద్

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా ఫలితాలను సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యూహాలను రచిస్తోంది. ఇప్పటికే అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు కొత్తగా మరికొన్నింటిని అమలు చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఎన్నికల్లో సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది. ఎన్నికలకు ముందు పథకాలను అమలు చేయడంతో ఎక్కువ స్థానాల్లో విజయం సాధించే దిశగా కసరత్తు చేస్తోంది.

## హుస్నాబాద్ నియోజవర్గంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు

హుస్నాబాద్, కొహెడ మండలంలోని సముద్రాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నూతన అర్ ఓ అర్ చట్టం భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.

హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అడ్మిషన్ లు పెంచాలని అన్ని సౌకర్యాలు అందిస్తున్నాం కాబట్టి అడ్మిషన్ ల సంఖ్య పెంచాలని తెలిపారు. మధ్యానం భోజనం బాగుందా, సబ్జెక్ట్ బాగా చెప్తున్నారా అని పిల్లలను అడిగారు. ఎలాంటి సమస్య అయినా ధైర్యంగా చెప్పాలని పిల్లలకు తెలిపారు. చదువుకుంటున్న పిల్లలు సైతం ప్రతి ఒక్కరు ఒక్కొక్కరి చొప్పున్న పిల్లలు పాఠశాలలో అడ్మిషన్ తీసుకునేలా చూడాలని తెలిపారు. విద్యార్థులు మంచి విద్యను అందుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయి కి చేరుకుంటే మీకు కుటుంబానికి పాఠశాలకు మంచి పేరు వస్తుందని తెలిపారు. వంట సిబ్బందితో మాట్లాడి డేలీ మెనూ ప్రకారం వంట సామాగ్రి నాణ్యత ప్రమాణాలు పాటించి రుచికరమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు.

హుస్నాబాద్ పట్టణం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్ క్లినిక్, ఐ సి టి ఎస్ సెంటర్ లు ఎవరు లేన్నందున అసహనం వ్యక్తం చేసి ఆసుపత్రి వేళల్లో సమయ వేళ్ళలో తప్పనిసరిగా ఆయా వార్డులో ఉండాలని సిబ్బందిని హెచ్చరించారు. బ్లడ్ బ్యాంక్ కావాలని అడగగా తప్పనిసరిగా వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఫార్మా మెడికల్ స్టోర్ లో రిజిస్టర్ లు మెయింటైన్ చెయ్యాలని కాలం చెల్లిన మందులు వాడకూడదని తెలిపారు. రోగులతో మాట్లాడారూ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లవద్దని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఇక్కడే వైద్యం చేయించుకోవాలని తెలిపారు. వానకాలం లో అంటువ్యాధులు, పాములు, తేళ్ళు కు నిరోధక టీకాలు సరిపడిన్నని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆసుపత్రి లోపల బయట ఎల్లపుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. రోజు వారిగా వచ్చే రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి తెలిపారు.

కలెక్టర్ వెంట గ్రంథాలయ చైర్మన్ కే. లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, ఆసుపత్రి సూపరింటెంట్ రమేష్ రెడ్డి తహసిల్దార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర వరల్డ్ రికార్డుకు సిద్ధం.. ఆర్కే బీచ్ వద్ద భారీ ఏర్పాట్లు

ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్ సహా 175 దేశాల ప్రతినిధులు యోగా కార్యక్రమంలో పాల్గొంటారు

తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు

విశాఖ – 19 జూన్

విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో పాటు 175 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు తెలిపారు. బీచ్ రోడ్డు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవం సదంర్భంగా నిర్వహించే కార్యక్రమంలో ప్రపంచ రికార్డు స్థాయిలో జరుగుతుందని, విశాఖ నుంచి భీమిలి వరకూ 29.8 కి.మీ. పొడవున కార్యక్రమం నిర్వహిస్తామని, ఒక్క బీచ్ రోడ్డులోనే 3.26 లక్షల మంది పాల్గొంటారని చెప్పారు. ఇంకా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పాల్గొనే వారితో కలిపితే మొత్తం ఐదు లక్షల మంది అవుతారన్నారు. వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా సీఎం చంద్రబాబు ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండని ఆయన పిలుపునిచ్చారు.

# జగన్ పర్యటనలకు ఆంక్షలు వుండవు:షర్మిలా

విజయనగరం

బెట్టింగ్ లో ఆత్మహత్య చేసుకున్న వాళ్ళకు జగన్ పరామర్శ చేయడం ఏంటని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. వారికి విగ్రహాలు కట్టడం ఏంటి ? సమాజం ఎటు పోతుంది? జగన్ ప్రజా సమస్యల మీద పోరాటం చేయండి. బల ప్రదర్శనలు కాదని అన్నారు.జగన్ బీజేపీకి దత్తపుత్రుడు కాబట్టి..అన్ని అనుమతులు ఇస్తున్నారు. దగ్గరుండి బలప్రదర్శనలు చేయిస్తున్నారు. ప్రజా సమస్యల మీద పోరాటాలు చేసే కాంగ్రెస్ కి మాత్రమే ఆంక్షలని అన్నారు.జగన్ పర్యటనలకు ఎందుకు ఆంక్షలు లేవు ? చంద్రబాబు సమాధానం చెప్పాలని షర్మిలా రెడ్డి అన్నారు.

# చంద్రబాబు సంతోషం కోసమే అక్రమ అరెస్టులు

**- మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి బహిరంగ లేఖ**

**- సిట్ అధికారులను ఉద్ధేశించి బహిరంగ లేఖ**

విజయవాడ:

సీఎం చంద్రబాబును సంతోషం కోసమే పోలీసులు తనపై, తన కుటుంబ సభ్యులపై అక్రమ కేసులను బనాయిస్తున్నారని చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి పేర్కొన్నారు. లిక్కర్ స్కాం కేసులో ఆయన్ని సిట్ అధికారులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో బుధవారం బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ లేఖను ఆయన చిన్న కుమారుడు హర్షిత్‌రెడ్డి విజయవాడలోని సిట్ కార్యాలయం వద్ద మీడియా ముఖంగా బహిర్గతం చేశారు. లేఖ పూర్తి సారాంశం..

“నేను చాలా స్పష్టంగా మీరు ఎప్పుడు రమ్మంటే అప్పుడు మీ సిట్ కార్యాలయానికి వస్తాను అని చెప్పా, మీరు కేవలం నా సెల్ ఫోన్‌కు ఒక చిన్న మెసేజ్ పెట్టిఉన్నా మీ సిట్ కార్యాలయం ముందు నిలబడి ఉంటా. మీరు అడిగిన ప్రతి ప్రశ్నకి నిజాయితీగా సమాధానం చెప్పి ఉంటా. నేను పగలే కాదు, రాత్రిల్లో కూడా ఏ రోజు నా సెల్‌ఫోన్ ఆఫ్ చేయలేదు. నేను నిన్న కూడా విజయవాడలోనే ఉన్నా, మీరు పిలిచి ఉంటే వచ్చేవాడిని. నేను నా జీవితంలో ఎన్నడు పారిపోలేదు. ముందస్తు బెయిల్ కూడా నా జీవితంలో ఏనాడూ అడగలేదు. అలాంటి నాపై లుకౌట్ నోటీసులు ఇవ్వడం అన్నది మీ సభ్యతను తెలియజేస్తుంది. బ్రతుకుతెరువు కోసం అవకాశం ఉన్న ప్రదేశాలకు, దేశాలకు వెళుతుంటాం, తప్పేంటి?. మీరు పిలిస్తే రానప్పుడు తప్పు అవుతుంది, కానీ నేను అలా చేయలేదు కదా!. సిట్ విచారణ ప్రారంభించి 365 రోజులు అవుతుంది, ఏ రోజు అయినా, ఏ ఒక్కరు అయినా, చివరకు ఏ పేపర్‌లోనైనా, ఏ ఛానల్‌లో అయినా నిన్నటి వరకు నా పేరు ప్రస్తావించిందా? లేదుకదా. కనీసం నిన్నటి వరకు మీ సిట్ అధికారులు ఒక్కరైనా నన్ను ఏదైనా అడిగారా?. ఒక చిన్న నోటీస్ అయినా ఇచ్చారా? ఎప్పుడైనా పిలిచారా? లేదు కదా! అంటే దాని అర్థ ఏంటీ!.చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా గత ఐదు సంవత్సరాలు కూడా నన్ను ఏలా ఇబ్బందులు పెట్టాడో, ఎన్ని కేసులు పెట్టారో, ఒక ఎమ్మెల్యే అని కూడా చూడకుండా అనేకసార్లు ఎంతగా కొట్టించారో మీకు తెలుసు, ప్రజలందరికీ తెలుసు! మరలా చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా వచ్చాడు. దుర్మార్గంగా అన్యాయమైన కేసులు పెట్టిస్తున్నారు. ఇక మిగిలింది మా పాత గన్‌మేన్‌లను తప్పుడు కేసులకు సంతకాలు పెట్టమని మీ సిట్ అధికారులు కొట్టినట్టు, మీ చేత మరల నన్ను కూడా కొట్టిస్తారేమో! అది కూడా కానిచ్చేయండి. చంద్రబాబు కుటుంబం అప్పుడైనా శాంతిస్తుంది. ఈసారి నా ఒక్కడినే కాదు, చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశాడని కేవలం 26 సంవత్సరాలు వయసు గల చిన్నవాడైన నా కొడుకు మోహిత్‌రెడ్డిని కూడా కేసులో ఇరికించి జైలుకు పంపాలనుకుంటున్నట్టు ఉన్నారు! ఒక్క మోహిత్‌నే ఎందుకు ఇంట్లో ఇంకా నా భార్య నా మరో కొడుకు కూడా మిగిలి ఉన్నారు. వాళ్లను కూడా దయచేసి ఏదో ఒక కేసులో ఇరికించి జైలుకు పంపి, చంద్రబాబును చంద్రబాబు కుటుంబాన్ని సంపూర్ణంగా శాంతింప చేయండి.మాకేం పర్లేదు మా కుటుంబం అంతా నిత్యం కొలిచే మా వెంకటేశ్వర స్వామి మాలో ఉన్నాడు. జీవితం అంతా పోరాటాల ఊపిరిగా జీవిస్తున్న మా జగనన్నే మాకు స్ఫూర్తిగా ఉన్నాడు. ధైర్యం ఉంది ఎదుర్కొంటాం, సగౌరవంగా తిరిగి వస్తాం, ఆలస్యమైన సత్యమే జయిస్తుంది.

# తిరుపతిలో ఎవరికి వారే..యమునా తీరే

తిరుపతి, జూన్ 19, (

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ రాజకీయం విచిత్రంగా తయారైంది. ఓ వైపు అక్రమ అరెస్టులు, మరో వైపు ప్రభుత్వ వైఫల్యాలు అంటూ.. వైసీపీ వెన్ను పోటు పుస్తకాల అవిష్కరణ కార్యక్రమాలు చేపడుతోంది. జిల్లా మామిడి రైతుల అందోళనల్ని క్యాష్ చేసుకోవాలని ప్రయత్నిస్తున్న వారికి సొంత తప్పిదాలు నెగిటివ్ అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఐక్యతా రాగం వినిపించాల్సిన ప్రతిపక్ష నేతలు .. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తూ.. క్యాడర్‌ను నిర్లక్ష్యం చేస్తుండటం.. పార్టీ శ్రేణులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయంట. తల్లికి వందనం నిధుల విడుదలతో సర్వత్రా హర్షం. ఏడాది పాలన ముగిసిన సందర్భంగా కూటమి ప్రభుత్వం.. తల్లికి వందనం నిధులు విడుదల చేయడంతో.. సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వం ఇంటికొకరికి మాత్రమే అమ్మఒడి ద్వారా రూ.13వేలు ఇచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం 13వేలు చొప్పున ఇంటిలో ఎంతమంది బడికి వెళ్ళే పిల్లలు ఉంటే అంతమందికి అందజేయడం, అది కూడా ఓకే రోజు బ్యాంకు అకౌంట్స్‌లో పడటంతో పాజిటివ్ గా మారిందని అంటున్నారు. ముఖ్యంగా జిల్లాలో మైనార్టీ కుటుంబాలకు అతి ఎక్కువ మొత్తం పడటంపై.. హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పీలేరు నియోజకవర్గం కలికిరిలో అయితే ఏకంగా ఓ మైనార్టీ కుటుంబంలో 12 మందికి అమ్మకు వందనం కింద సాయం అదింది. కిలో మామిడికి రూ.4 సబ్సిడీ ప్రకటించిన ప్రభుత్వం. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో మామిడి పంట ఈసారి పండింది. ఏకంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో.. ఐదులక్షల టన్నుల మామిడి ఉత్పత్తి అయింది. దానికితోడు గత రెండు సంవత్సరాలుగా పల్ప్ యూనిట్లలో మామిడి గుజ్జు నిల్వ ఉంది. మామిడి అమ్మకాలకు అంతర్జాతీయంగా సమస్యలు ఉన్నాయని అంటున్నారు. గుజ్జు ఎక్కువగా ఎగుమతి అయ్యే యూరప్ దేశాలలో యుద్దవాతావరణం వల్ల అమ్మకాలు సాగించలేక పోతున్నట్లు అధికార యంత్రాంగం చెపుతోంది. ఈ స్థితిలో మామిడికి కిలో నాలుగు రూపాయలు చొప్పున ప్రభుత్వం సబ్సీడి ప్రకటించింది. పల్ప్ యూనిట్లు కిలో రూ.8కి కొనాలని ఆదేశం. పల్ప్ యూనిట్లు కిలో 8 రూపాయలకు కొనాలని ప్రభుత్వం అదేశించింది. అయితే పల్ప్ యూనిట్లు ఈ విషయంలో తమకు బ్యాంకు నుంచి నిధులు ఇప్పించాలని మెలిక పెట్టాయి. చివరకు అధికారులు బ్యాంకర్లతో మాట్లాడి జిల్లాలో ఉన్న మెజార్టీ పల్ప్ యూనిట్లను తిరిగి తెరిపించే లోగా రైతులు రోడ్డెక్కారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే వారికి మద్దతుగా ప్రెస్ నోట్ రీలీజ్ చేసారు. అయితే పెద్దిరెడ్డికి చెందిన పల్ప్ యూనిట్లలో.. ఎంతకు కొనుగోలు చేస్తున్నారని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అయన యూనిట్లలో సైతం కేవలం 5-6 రూపాయలు ఇస్తున్నారని, అయన 8 రూపాయలు ఇచ్చి మాట్లాడాలని కౌంటర్ ఇస్తున్నారు. పాత పద్దతిలో కూటమి పెద్దలపై రోజా విమర్శలు. మరో వైపు మాజీ మంత్రి రోజా పదేపదే సీఎం చంద్రబాబుతో పాటు లోకేష్, పవన్ లపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ మధ్య వరుసగా లోకేష్ , చంద్రబాబులపై రోజా పాత పద్దతిలో విమర్శలు చేస్తున్నారు. లోకేష్‌ను మళ్లీ పప్పు అని సైతం విమర్శించారు. దాంతో పాటు తాజాగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లపై దిగజారుడు విమర్శలు గుప్పించారని క్యాడర్ ఫైర్ అవుతోంది. తిరుపతిలో జరిగిన మీడియా సమావేశంలో సైతం ఇదే విదంగా మాట్లాడిన రోజాపై.. తెలుగు తమ్ముళ్లు నిప్పులు చెరుగుతూ కేసులు పెట్టడానికి సిద్దమవుతున్నారు. రోజా రైతుల సమస్యల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా వ్యక్తిగతంగా విమర్శలు గుప్పిస్తుండటంపై ప్రజల్లో కూడా చర్చ జరుగుతోంది. విజిలెన్స్ నోటీసులు పట్టించుకోని చెవిరెడ్డి. మరో వైపు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యవహారం మరింత హీటెక్కింది. మద్యం స్కామ్‌తో పాటు తుడా విజిలెన్స్ విచారణ ఇప్పుడు తెరమీదకు వచ్చింది. తుడాపై జరుగుతున్న విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంటు విచారణకు సంబంధించి తుడా మాజీ చైర్మన్‌లు అయిన చెవిరెడ్డి, అయన కూమారుడు మోహిత్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చినా పట్టించుకోక పోవడంతో , విజిలెన్స్ రెండో దఫా నోటీసులు జారీ చేసింది. వ్యక్తిగత సిబ్బందిని సిట్ వేధిస్తోందని చెవిరెడ్డి విమర్శలు. మరో వైపు మద్యం కేసులో తన వ్యక్తిగత సిబ్బందిని సిట్ వేధిస్తోందని చెవిరెడ్డి విమర్శిస్తున్నారు. తాజాగా చెవిరెడ్డికి గత పది సంవత్సరాలు.. గన్ మ్యాన్ గా పనిచేసిన మదన్‌రెడ్డి డీజీపీకి రాసినట్లు చెబుతున్న లేఖ బయటకు రావడంతో.. వ్యవహారం మరింత హీట్ ఎక్కింది. తనను టార్గెట్ చేసి కావాలని కేసులో ఇరికించడానికి.. జరుగుతున్న ప్రయత్నమే ఇదని చెవిరెడ్డి చెప్పుకుంటున్నారు. దానికి విదేశాలకు వెళ్లాలనుకున్న చెవిరెడ్డిని లుక్ అవుట్ నోటీసులు ఉండటంతో.. బెంగుళూరు విమానాశ్రయంలో పోలీసులు అడ్డుకున్నట్లు తెలుస్తోంది. ఆ విషయం బయటకు పొక్కడంతో త్వరలో చెవిరెడ్డి అరెస్ట్ ఖాయమని వైసీపీ శ్రేణుల్లోనే చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారాలన్నీ చూస్తూ జిల్లాకు చెందిన పలువురు వైసీపీ సీనియర్లు బయటకు వచ్చి మాట్లాడటానికే భయపడుతుండటంతో వైసీపీ క్యాడర్ దిక్కులేకుండా తయారైందంటున్నారు.

# 80 లక్షల బంగారం ఏం చేశాడో తెలుసా

గాంధీనగర్, జూన్ 19,

డబ్బు కోసం అయిన వాళ్లను అంతం చేస్తున్న రోజులు ఇవి. ఆస్తుల కోసం అడ్డగోలు పనులు చేస్తున్న దారుణమైన దినాలు ఇవి. ఇలాంటి రోజుల్లో ఇతడు ఒకరకంగా బంగారం అని చెప్పుకోవచ్చు. ఇతర వ్యక్తిత్వం స్వర్ణ సమానం అని భావించవచ్చు.మనుషుల మధ్య మానవత్వం కనుమరుగవుతోంది. బంధాలు, అనుబంధాలు మాయమవుతున్నాయి. అవసరాలు మాత్రమే కీలక పాత్ర పోషిస్తున్నాయి. అవసరాలు మనుషులను ఎంత దాకైనా తీసుకెళ్తున్నాయి. అందువల్లే మానవ సంబంధాలు “మనీ” బంధాలుగా మారిపోతున్నాయి. అయితే అప్పుడప్పుడు కొందరి రూపంలో మానవత్వం పరిమళిస్తూనే ఉంది. గంజాయి వనంలో తులసి మొక్క లాగా కనిపిస్తూనే ఉంది. అలాంటిదే ఈ సంఘటన కూడా.. వాస్తవానికి కళ్ళ ముందు 70 తులాల బంగారం ఉన్నప్పటికీ.. ఇతడు ఏమాత్రం పట్టించుకోలేదు. పైగా దానిని చేరాల్సిన చోటుకు చేర్చాడు. మనిషిగా మానవత్వం ఉన్న వ్యక్తిగా 100 మెట్లు పైకి ఎక్కాడు.ఇటీవల ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ దారుణంలో దాదాపు 200 మందికి పైగా దుర్మరణం చెందారు. ఇప్పటికీ మృతదేహాలను సంబంధిత అధికారులు వారి బంధువులకు అందిస్తూనే ఉన్నారు. అయితే ఈ దారుణం జరిగిన పరిసర ప్రాంతంలో మృతులకు సంబంధించిన ఆభరణాలు, ఇతర వస్తువులు పడిపోయాయి. భారీగా విస్ఫోటనం జరగడంతో అవన్నీ కూడా దూర ప్రాంతాల్లో పడిపోయాయి.. అయితే అవి అధికారుల కంటపడలేదు. మృతుల కుటుంబ సభ్యులకు దొరకలేదు. అయితే వాటన్నింటినీ ఓ వ్యక్తి సేకరించాడు. పది రూపాయల నోటు రోడ్డు మీద కనపడగానే జేబులో వేసుకొని ఈ రోజుల్లో విమాన ప్రమాద స్థలంలో ఏకంగా 70 తులాల బంగారం స్వయంగా సేకరించి పోలీసులకు అప్పగించాడు ఆ మహానుభావుడు.ఆ బంగారం విలువ దాదాపు ఇప్పటి బహిరంగ మార్కెట్ ప్రకారం 80 లక్షల వరకు ఉంటుంది. అయినప్పటికీ అతడు ఏమాత్రం ఆ బంగారం కోసం ఆశపడకుండా వెంటనే అధికారులకు అప్పగించాడు.అయితే అతడి పేరు గాని, వివరాలు గాని బయటపడలేదు. మరోవైపు అతనికి సంబంధించి జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.. ఈ రోజుల్లో డబ్బుకు మాత్రమే ప్రయారిటీ ఇచ్చి మనుషులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అలాంటిది చనిపోయిన వారు ఎవరో తెలియదు.వారితో ఎటువంటి సంబంధమూ లేదు. అయినప్పటికీ అతడు తీవ్రంగా ప్రయాసపడ్డాడు. సుధీర ప్రాంతాలలో ఉన్న వస్తువులను సేకరించాడు. ఇందులో బంగారం కూడా ఉంది. ఆ బంగారం మొత్తం 70 తులాల వరకు ఉంటుంది. ఇప్పటి బహిరంగ మార్కెట్లో దాని విలువ 80 లక్షల వరకు ఉంటుంది. అయినప్పటికీ ఆ వ్యక్తి ఏమాత్రం ఆశపడకుండా ఆ బంగారం మొత్తాన్ని సంబంధిత అధికారులకు ఇచ్చాడు. బాధిత కుటుంబ సభ్యులకు దానిని చేరవేయాలని అతడు కోరాడు.అతడు చేసిన పనిని అధికారులు అభినందించారు.మానవత్వాన్ని బతికించావని భుజం తట్టారు.ఈ ప్రమాదం జరిగిన తర్వాత కేవలం మృతదేహాల కోసమే అధికారులు ప్రయత్నాలు చేశారు. అంతేతప్ప మృతులు ధరించిన వస్తువులను సేకరించే పని మాత్రం చేపట్టలేకపోయారు.అయితే ఇప్పటికి కూడా అధికారులు ఆదేశాగా ఆలోచన చేయలేదు. అయితే ఆ వ్యక్తి మాత్రం మృతుల కుటుంబ సభ్యుల వస్తువులను సేకరించే పనిలోపడ్డాడు. తను సేకరించిన వస్తువులను మొత్తం అధికారులకు అందించాడు.అంతేకాదు అవన్నీ క ?డా మృతుల కుటుంబ సభ్యులకు ఇవ్వాలని వారిని కోరాడు..

# పాక్ ఆర్మీఛీఫ్ కు వైట్ హౌస్ లో లంచ్

వాషింగ్టన్, జూన్ 19 (

'ప్రపంచానికి సుద్దులు చెబుతుంటాడు. అదేపనిగా నీతులు వల్లె వేస్తుంటాడు. కానీ తాను మాత్రం వాటిని పాటించడు. పైగా ప్రపంచం మీద పెత్తనం సాగించాలని భావిస్తుంటాడు. అడ్డగోలుగా టారిఫ్ లు వేస్తూ నరకం చూపిస్తుంటాడు.చదువుతుంటే ఇప్పటికే అర్థమై ఉంటుంది అతడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అని.. ఇటీవల భారత్ పాకిస్తాన్ మీద ఆపరేషన్ సిందూర్ యుద్ధం చేసినప్పుడు.. పానకంలో పుడకలాగా వచ్చాడు. రకరకాల జిత్తుల మారి వ్యవహారాలకు పాల్పడి.. భారత్ పరోక్షంగా మూయించాడు. ఇప్పుడు ఏకంగా ఇరాన్ మీద కత్తి కట్టాడు. భారత్ అప్పుడు చేసింది తప్పు అని చెప్పిన శ్వేత దేశ అధిపతి.. ఇప్పుడేమో తనకు గిట్టని దేశం మీద పడ్డాడు. ఏకంగా ఇరాన్ అధ్యక్షుడిని టార్గెట్ చేసి మాట్లాడాడు. చంపేస్తా అంటూ హెచ్చరించాడు. అమెరికా ప్రయోజనాలు మాత్రమే కాదు, తన ప్రయోజనాలు కూడా చూసుకుంటాడు ట్రంప్. అందువల్లే తెర వెనుక రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాడు. భారత్ ముందు పాకిస్తాన్ దేశాన్ని తిడుతుంటాడు. ఉగ్రవాద దేశమంటూ మండిపడుతుంటాడు. ఆ తర్వాత నాలుక మడత పెడుతుంటాడు. పాకిస్తాన్ కు తెర వెనుక సహాయం చేస్తూనే ఉంటాడు. తాజాగా పాకిస్తాన్ సర్వ సైన్యాధ్యక్షుడిని అమెరికాకు ఆహ్వానించాడు శ్వేత దేశ అధిపతి. అంతేకాదు అతనితో లంచ్ కూడా చేశాడు. పాకిస్తాన్ సర్వ సైన్యాధ్యక్షుడిని శ్వేత భవనం దాకా తీసుకెళ్లాడు. క్యాబినెట్ రూంలో వారిద్దరూ ఇవాళ లంచ్ కూడా చేశారు. అయితే ఆ లంచ్ మొత్తం అత్యంత ప్రైవేట్ గా సాగింది. చివరికి ఈ భేటీకి విలేకరులను కూడా ఆహ్వానించలేదు. అంతేకాదు ఈ లంచ్ పూర్తి అయిన తర్వాత అమెరికా స్టేట్ సెక్రటరీ రూబియో, అమెరికా డిఫెన్స్ సెక్రటరీ పీట్ తో మునీర్ భేటీ అయ్యాడు. ఇక ఆపరేషన్ సిందూర్ విషయంలో అనవసరంగా జోక్యం చేసుకున్న ట్రంప్.. ప్రపంచం ముందు గప్పాలు కొట్టాడు. ఆపరేషన్ సిందూర్ ను తానే ఆపివేసినట్టు ప్రచారం చేసుకున్నాడు. ఇక బుధవారం నాడు ట్రంప్, నరేంద్ర మోడీకి ఫోన్ కాల్ చేస్తే.. ఆపరేషన్ సిందూర్ విషయాన్ని ప్రస్తావిస్తే.. ఆ విషయంలో తాము వెనక్కి తగ్గబోమని.. ఆపరేషన్ సిందూర్ కచ్చితంగా కొనసాగుతుందని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.మునీర్ పర్యటన నేపథ్యంలో అమెరికా దేశంలో అతడికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. అమెరికాలో స్థిరపడిన పాకిస్తాన్ సొంత దేశస్తులు మునీర్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అతడిని పిరికి పందగా వ్యాఖ్యానించారు. అత్యంత అవినీతిపరుడని మండిపడ్డారు. దేశ ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తున్న అంటూ ఆరోపించారు.. దానికి సంబంధించిన వీడియోలను కూడా వారు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.. ఇక గతంలో పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ అనుచరులు కూడా మునీర్ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజల సొమ్మును దోచుకుంటూ, విదేశాలలో దాచుకుంటున్నాడని అతని మీద మండిపడ్డారు. ప్రపంచ దేశాల వద్ద అప్పులు తీసుకొచ్చి.. ప్రజల సంక్షేమం కోసం ఖర్చుపెట్టకుండా.. వాటిని దొడ్డిదారిన ఇతర దేశాలలో దాచుకుంటున్నాడని మునిర్ మీద ఇమ్రాన్ ఖాన్ అనుచరులు ఆరోపణలు చేశారు.. అతడు పాకిస్తాన్ దేశానికి పట్టిన శని అని మండిపడ్డారు.

# యోగాంధ్రను విజయవంతం చేద్దాం

విశాఖపట్నం

యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం పై టీడీపీ కార్యాలయంలో మంత్రుల సమీక్ష జరిగింది. మంత్రులు నారాయణ,బాల వీరాంజనేయ స్వామి,అనిత,అనగాని,సత్యకుమార్,పార్థసారథి, సవిత,బీసీ జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. యోగాంధ్ర కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది. తెల్లవారుజామున జరిగే కార్యక్రమం కావడంతో దూరప్రాంతాల నుంచి వచ్చే వారికోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంత్రులు మంత్రులు చర్చించారు. జనసమీకరణ,రవాణా,ఇతర సౌకర్యాలపై ప్రజాప్రతినిధులు, కూటమి నేతలకు మంత్రులు దిశానిర్దేశం చేసారు.

మంత్రి నారాయణ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ఉదయం 6.25 కి స్టార్ట్ అవుతుంది. కార్యక్రమంలో పాల్గొనే వారంతా తెల్లవారుజామున 5 గంటలకల్లా వచ్చేలా చూడాలి. ప్రధాని హాజరయ్యే కార్యక్రమం కావడం తో భద్రతా రీత్యా ఉదయం 5.30 తర్వాత ఎవరినీ అనుమతించరు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల వసతుల కల్పిస్తున్నాం. కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అన్నారు.

# విద్యార్థులతో మూత్రశాలు శుభ్రం చేయించిన టీచర్లు

రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని నేరెళ్లచెరువు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల లో టీచర్లు చిన్న పిల్లలు, విద్యార్థులతో మూత్ర శాలలు శుభ్రం చేయించారు. ఈ సంఘటనని గ్రామస్థులు చూసి వీడియో తీసి అక్కడ ఉన్న పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యారెడ్డి నిలదీసారు. ముందుగా ఏంలేదు అని సమాధానం చెప్పింది. వీడియో చూపిస్తే అయితే ఎంది ఏంచేస్తావ్ చేసుకో అంటూ వెళ్లిపోయిందని ఆవేదన చెందారు. అంతే కాకుండా ఈమె వచ్చిన దగ్గరనుండి స్కూల్ పిల్లల మీద మా మీద ఇలాంటి జులుం ప్రదర్శిస్తుంటారు అని గ్రామస్తులు చెప్తున్నారు. చిన్న పిల్లలతో ఈ రకంగా మూత్ర శాలలు శుభ్రం చేయించిన టీచర్ల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ గ్రామానికి హైదరాబాద్ నుండి పంతుళ్ళు రావడం , ఒక సమయపాలన లేకపోవడం కోస మెరుపు.

# జర్మనీ యూనివర్సిటీలతో జేఎన్టీయూ ఒప్పందాలు

హైదరాబాద్

కూకట్ పల్లి లోని జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఐదున్నర సంవత్సరాల ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్ మరియు మాస్టర్స్ ప్రోగ్రామ్ను 2025-26 విద్యా సంవత్సరానికి గాను జర్మనీకి చెందిన యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకున్నారు యూనివర్సిటీ అధికారులు.దీనిలో భాగంగా నాలెడ్జ్ ఫౌండేషన్ రూట్లింగెన్ యూనివర్సిటీ (ఐఈఖీజ), మరియు కాసెల్ యూనివర్సిటీల ప్రతినిధులతో జేఎన్టీయూ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కిషన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దీనిలో ముఖ్యంగా బీటెక్ మరియు ఎంటెక్ ప్రోగ్రాం లను విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి అందుబాటులోకి తీసుకొని వచ్చామని బీటెక్ లో మూడు సంవత్సరాల పాటు జేఎన్టీయూ యూనివర్సిటీలో చదివి అనంతరం రెండున్నర సంవత్సరాలు జర్మనీలో కోర్సులు పూర్తి చేయాల్సి ఉంటుందని, అదేవిధంగా మాస్టర్స్ లో ఒక సెమిస్టర్ జేఎన్టీయూ లో చదివి. సంవత్సరం నర జర్మనీలో చదవాల్సి ఉంటుందని అన్నారు. దీనికిగాను కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని తెలిపారు. దీనికి సంబంధించి జేఈఈ మెయిన్,ఎప్ సెట్ , ఇంటర్ మార్కుల ఆధారంగా విద్యార్థులను తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్య నైపుణ్యం తో పాటు రియల్ టైం ఎక్స్పీరియన్స్ ను అందించే దిశగా ఇండస్ట్రీ ఇంట్రాక్షన్ సైతం ఉండనుందని ఈ సందర్భంగా వెల్లడించారు. జర్మనీలో చదువుకోవాలనుకుంటున్న విద్యార్థులకు ఇదొక మంచి సదవకాశం అని ఆ దేశం కూడా మన విద్యార్థులకు సాధారణంగా స్వాగతం పలుకుతుందని వారు అన్నారు. జాబ్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్స్ తో ఎన్నో రకాల ప్లేస్మెంట్స్ కూడా అవుతున్నాయని అదేవిధంగా విద్యార్థులకు అక్కడే 20 గంటల పాటు ఉద్యోగం చేసుకునే అవకాశం సైతం ఉందని అన్నారు. ఎన్ఐటి ఐఐటీలకు తో ఒప్పందం కుదుర్చుకునే ఇలాంటి యూనివర్సిటీలు రాష్ట్రానికి సంబంధించిన విశ్వవిద్యాలయమైన జేఎన్టీయూ యూనివర్సిటీతో ఎం ఓ యు చేసుకోవడం ఇదే మొట్టమొదటిసారి అని అన్నారు. ఇప్పటికే జేఎన్టీయూ స్వీడన్ దేశంతో సైతం మొట్టమొదటి ఎంవోయు కుదుర్చుకోగా జర్మనీతో ఇది రెండవ ఎం ఓ యు అని విసి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ ఫౌండేషన్ రూట్లింగెన్ యూనివర్సిటీ , మరియు కాసెల్ యూనివర్సిటీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు: మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

అమరావతి జూన్ 19

ప్రతిపక్షంలోనూ ఎపి వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అరాచక వైఖరి మారలేదని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మండిపడ్డారు. జగన్ శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..వైసిపి హయాంలోనే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని, నాగమల్లేశ్వరరావు చనిపోయింది గతేడాది జూన్ 9న అని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చింది గతేడాది జూన్ 12 తేదీన అని చెప్పారు. పోలీసుల వేధింపుల వల్లే ఆత్మహత్య అంటూ వైసిపి దుష్ప్రచారం చేస్తుందని కన్నా లక్ష్మీనారాయణ దుయ్యబట్టారు.

## లారీ యజమాని ఆత్మహత్యాయత్నం

వరంగల్

వరంగల్ జిల్లా (ఎనుమాముల మార్కెట్ యార్డ్) వద్ద ఉన్న లారీ అసోసియేషన్ ఆగడాలు మితిమీరుతున్నామని లారీ యజమానులు ఆరోపించారు. అసోసియేషన్ లో ఉన్న పెద్దలకే సీరియల్ నెంబర్లు ఇస్తున్నారు అంటూ లారీల యజమానుల ఆవేదన. తమకు సీరియల్ నెంబర్ ఉన్న ఇవ్వలేదంటూ ఓ లారీ యజమాని(రాజు) పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసాడు. ఎంజీఎంలో చికిత్స పొందుతున్న లారీ యజమాని పరిస్థితి విషమం గా వుంది.

## కరీంనగర్ ఊయలలో మొదటి

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడపిల్లను వదిలి వెల్లిన గుర్తుతెలియని వ్యక్తులు**

**చేరదీసి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు**

**చైల్డ్ కేర్ హోం కు తరలింపు**

**పిల్లలు లేని వారికి అప్పగించేందుకు అధికారుల సన్నాహాలు**

కరీంనగర్

కరీంనగర్ మాతా శిశు ఆసుపత్రిలో ఊయల గదిలో గుర్తు తెలియని వ్యక్తులు పాపను వదిలి వెళ్ళారు. గురువారం తెల్లవారుజామున ఆసుపత్రిలోని ఊయలలో వైద్యసిబ్బంది పసిపాప ఉండడం గమనించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చేరదీసిన వైద్యులు పాపకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంగా ఉండడంతో చైల్డ్ కేర్ హోం కు అప్పగించారు. ఆడపిల్లనో లేక అక్రమ సంబంధంతో కలిగిన సంతానమనో కారణమేదైనా పసిపిల్లలను చెత్తకుప్పలో మురికి కాలువలో పడేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పిల్లలను అనాధలుగా పడేయొద్దని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఊయల కార్యక్రమం ఏర్పాటు చేసింది. గత నెలలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రులో ఊయల గది ఏర్పాటు చేయగా మొట్టమొదటిసారిగా పసి పాప ఆ ఊయలలో పడ్డారు. పసిపిల్లలను కాపాడాలని ఉద్దేశంతో కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలతో మాతా శిశు ఆసుపత్రిలో గత నెలలో ఊయల గదిని ప్రారంభించామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉయ్యాలలో పడ్డ పాప ఆరోగ్యంగా ఉండడంతో చైల్డ్ కేర్ హోం కు అప్పగిస్తున్నామని తెలిపారు. పిల్లలను పోషించలేని స్థితిలో ఉన్నవారు ఊయల లో వేస్తే చేరదీసి పిల్లలు లేని దంపతులకు అప్పగించడం జరుగుతుందని చెప్పారు.

## వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన

సింహాచలం ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామి వారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు

## బాధితులను పరామర్శించిన కలెక్టర్

అన్నమయ్య జూన్ 19,

డిజిటల్ అసిస్టెంట్ దాడిలో గాయపడ్డ బాధితులను న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పరామర్శించారు. బుధవారం డిజిటల్ అసిస్టెంట్ దాడిలో గాయపడ్డ గండువారిపల్లి కు చెందిన బాధితుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం తరపున క్షమాపణలు తెలిపి బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు జిల్లా కలెక్టర్ .ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించిన గుమ్మసముద్రం డిజిటల్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ పై బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు. అలాగే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చారు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.డిజిటల్ అసిస్టెంట్ విధులనుండి తొలగించి ఎంక్వయిరీ ఆఫీసర్ గా మదనపల్లి సబ్ కలెక్టర్ వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తరఫునుండి తల్లికి వందనం నిధులను వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని బాధితుల వైద్య ఖర్చులను పూర్తిగా తన సొంత నిధులను చెల్లిస్తానని ప్రభుత్వం తరఫున పూర్తిగా అండగా ఉంటామని తెలిపారు. బాధితుల కుటుంబానికి ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో వస్తున్నాయో లేదో అని బాధితులను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట జిల్లా ఆదనపు కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్,బి.కొత్తకోట తహసిల్దార్ భావాజాన్ ఎంపీడీవో కృష్ణవేణి మండల అధికారులు ఉన్నారు.

## గువ్వలచెరువు ఘాట్ లో బస్సు ప్రమాదం

కడప గువ్వలచెరువు ఘాట్ రోడ్డులోని గుడి వద్ద జగన్ ప్రైవేట్ ట్రావెల్స్ కి చెందిన బస్సు అదుపుతప్పి బోల్తాపడిన ఘటన కలకలం రేపుతోంది.ఘటన సమయంలో బస్సులో ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.

# భూతల స్వర్గానికి మంచి రోజులు

శ్రీనగర్, జూన్ 19,

జమ్మూ కాశ్మీర్.. భూతల స్వర్గం.. పూర్తిగా భారత్ అధీనంలో ఉన్న జమ్మూ కశ్మీర్‌లో పాకిస్తాన్ తరచూ చిచ్చుపెడుతూ విడదీయాలని చూస్తోంది. ఇక దేశ విభజన సమయంలో జరిగిన ఒప్పందం ప్రకారం.. మొన్నటి వరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 365 ప్రకారం.. జమ్మూ కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి అమలైంది. అయితే మోదీ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం దీనిని రద్దు చేశారు. దీంతో జమ్మూ కాశ్వీర్ ఇప్పుడు పూర్తిగా భారత్‌తో భాగమైంది.ముస్లిం రాష్ట్రమైన జమ్మూ కాశ్మీర్‌లో మొదటి నుంచి అడ్మినిస్ట్రేషన్ కూడా ముస్లింల చేతుల్లోనే ఉంటుంది. అధికారులు, పాలకులు అంతా ముస్లింలే ఉంటున్నారు. ఒకరిద్దరు హిందూ అధికారులు వచ్చినా.. వారికి నామమాత్రపు శాఖలతో సరిపెడతారు. అయితే 75 ఏళ్ల జమ్మూ కశ్మీర్ చరిత్రలో తొలిసారిగా ఓ పండిట్ డిప్యూటీ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ నియామకం కాశ్మీరీ పండిట్ల సామాజిక, రాజకీయ పునరాగమనానికి ఒక సంకేతంగా నిలుస్తుంది.కాశ్మీరీ పండిట్లు 1990లలో ఉగ్రవాదం, హింసాత్మక ఘటనల కారణంగా కాశ్మీర్ లోయ నుంచి వలస వెళ్లవలసి వచ్చిన సమాజం. దశాబ్దాల తర్వాత, ఆర్టికల్ 370 రద్దు (2019) తర్వాత, కాశ్మీరీ పండిట్ల పునరావాసం, రాజకీయ, పరిపాలనా పాత్రలలో వారి భాగస్వామ్యం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. శ్రీనగర్ డిప్యూటీ కమిషనర్‌గా కాశ్మీరీ పండిట్ నియామకం ఈ దిశలో ఒక మైలురాయి. ఈ నియామకం కాశ్మీరీ పండిట్లకు చెందిన ఒక అధికారి శ్రీనగర్ వంటి కీలక పరిపాలనా పదవిని చేపట్టడం ద్వారా సమాజంలో విశ్వాసాన్ని పెంపొందించే అవకాశం ఉంది. ఇది జమ్మూ కాశ్మీర్‌లో సామాజిక సమైక్యత మరియు శాంతిని పునరుద్ధరించే ప్రయత్నాలకు ఊతం ఇస్తుంది.

శ్రీనగర్ డిప్యూటీ కమిషనర్‌గా కాశ్మీరీ పండిట్ నియమితులవడం కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదు, ఇది రాజకీయ, సామాజిక సందేశాన్ని కూడా అందిస్తుంది. ఈ సంఘటన ఈ క్రింది అంశాలను సూచిస్తుంది.

పునరావాసం, ఆమోదం: కాశ్మీరీ పండిట్లను తిరిగి లోయలో స్థిరపరచడం, వారిని పరిపాలనలో భాగస్వాములను చేయడం ద్వారా, కేంద్ర ప్రభుత్వం వారి సామాజిక ఆమోదాన్ని పెంచే ప్రయత్నం చేస్తోంది.

విశ్వాస నిర్మాణం: ఈ నియామకం కాశ్మీరీ పండిట్లలో విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, ఇతర సమాజాలతో సామరస్యాన్ని ప్రోత్సహిస్తుంది. శ్రీనగర్ వంటి రాజకీయంగా సున్నితమైన ప్రాంతంలో ఈ నిర్ణయం ఒక సానుకూల సంకేతం.పరిపాలనలో వైవిధ్యం: కాశ్మీరీ పండిట్లకు ఉన్నత స్థాయి పరిపాలనా పదవులలో అవకాశాలు కల్పించడం ద్వారా, ప్రభుత్వం వైవిధ్యమైన పరిపాలనా వ్యవస్థను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది.

కాశ్మీర్‌పై ప్రభావం

ఈ నియామకం జమ్మూ కాశ్మీర్‌లో రాజకీయ, సామాజిక డైనమిక్స్‌పై గణనీయమైన ప్రభావం చూపనుంది.సామాజిక సమైక్యత: కాశ్మీరీ పండిట్లు, ఇతర సమాజాల మధ్య దశాబ్దాలుగా ఉన్న అంతరాన్ని తగ్గించడంలో ఈ నియామకం సహాయపడవచ్చు. శ్రీనగర్‌లో కాశ్మీరీ పండిట్ డిప్యూటీ కమిషనర్‌గా ఉండటం స్థానిక సమాజంలో విశ్వాసాన్ని పెంపొందిస్తుంది.రాజకీయ సందేశం: ఆర్టికల్ 370 రద్దు తర్వాత, కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం ఏకీకరణ, అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. ఈ నియామకం ఆ దిశలో ఒక స్పష్టమైన సందేశాన్ని అందిస్తుంది.పునరావాస ప్రయత్నాలకు ఊతం: కాశ్మీరీ పండిట్ల పునరావాసం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఈ నియామకం ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఇది ఇతర కాశ్మీరీ పండిట్లను తిరిగి లోయలో స్థిరపడేందుకు ప్రోత్సహిస్తుంది.

భవిష్యత్తు అవకాశాలు..

ఈ నియామకం కాశ్మీర్‌లో సానుకూల మార్పులకు దారితీసినప్పటికీ, కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి.స్థానిక వ్యతిరేకత: శ్రీనగర్ వంటి సున్నితమైన ప్రాంతంలో కాశ్మీరీ పండిట్ డిప్యూటీ కమిషనర్‌గా నియమితులవడం కొంతమంది స్థానికుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొనవచ్చు. ఈ సవాలును అధిగమించడానికి సమర్థవంతమైన దౌత్యం మరియు సమాజంతో సంప్రదింపులు అవసరం.

భద్రతా ఆందోళనలు: కాశ్మీరీ పండిట్లు గతంలో హింసను ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈ అధికారికి తగిన భద్రత కల్పించడం కీలకం.

సుస్థిర పునరావాసం: ఈ నియామకం ఒక సానుకూల సంకేతం అయినప్పటికీ, కాశ్మీరీ పండిట్ల పునరావాసం కోసం దీర్ఘకాలిక ప్రణాళికలు మరియు సమగ్ర విధానం అవసరం.

ఈ నియామకం భవిష్యత్తులో కాశ్మీరీ పండిట్లకు మరిన్ని అవకాశాలను తెరవగలదు. ఇది రాజకీయ, పరిపాలనా, సామాజిక రంగాలలో వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి దోహదపడుతుంది.

## ఆర్టీసీ లో కండక్టర్ల కొరత

వరంగల్, జూన్ 19, (న్యూస్ పల్స్)

ప్రస్తుతం ఆర్టీసీలో 2 వేల కండక్టర్ పోస్టుల కొరత ఉంది. గత కొన్ని నెలల్లో 1,500 మంది కండక్టర్లు ఉద్యోగ విరమణ చేయనున్నారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మానవ వనరుల కొరత సమస్యను పరిష్కరించేందుకు ఔట్సోర్సింగ్ పద్ధతిని ఆశ్రయిస్తోంది. రెండు నెలల క్రితం డ్రైవర్ల నియామకం తర్వాత, ఇప్పుడు సుమారు 800 మంది కండక్టర్లను తాత్కాలికంగా ఔట్సోర్సింగ్ ద్వారా నియమించుకోవాలని నిర్ణయించింది. ఈ చర్య హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్ రీజియన్లలో అమలు కానుంది.ప్రస్తుతం ఆర్టీసీలో 2 వేల కండక్టర్ పోస్టుల కొరత ఉంది. గత కొన్ని నెలల్లో 1,500 మంది కండక్టర్లు ఉద్యోగ విరమణ చేయనున్నారు. 500 మంది రెగ్యులర్ కండక్టర్లు కార్గో సర్వీసులు, పెట్రోల్ బంకులు వంటి అనుబంధ విభాగాల్లో పనిచేయడం ఈ కొరతకు కారణాలు. ఫలితంగా, ప్రస్తుత సిబ్బందిపై అదనపు డ్యూటీ భారం పడుతోంది. రోజుకు 10?12 గంటలు పనిచేయాల్సి రావడంతో కండక్టర్లు శారీరక, మానసిక అలసటకు గురవుతున్నారు. అదనపు డ్యూటీకి ఓవర్‌టైమ్ చెల్లింపులు అందినప్పటికీ, ఈ ఒత్తిడి వారిలో అసంతృప్తిని పెంచుతోంది.ఆర్టీసీ హైదరాబాద్‌లో 600, వరంగల్‌లో 200 మంది కండక్టర్లను ఔట్సోర్సింగ్ ద్వారా నియమించనుంది. రెండు నెలల క్రితం వెయ్యి మంది డ్రైవర్లను ఇదే పద్ధతిలో నియమించిన అనుభవం ఈ నిర్ణయానికి ఆధారం. ఔట్సోర్సింగ్ కండక్టర్లకు నెలవారీ కన్సాలిడేటెడ్ వేతనం



రూ.17,969, అదనపు గంటకు రూ.150, రాత్రి డ్యూటీకి గంటకు రూ.200 చెల్లిస్తారు. ప్రతి ఆరు రోజులకు ఒక రోజు వీక్లీ ఆఫ్ కల్పిస్తారు.ఈ నియామకాల కోసం త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. రవాణా మంత్రి కార్యాలయం అనుమతి ఇవ్వడంతో, సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికే 4 వేల పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపినప్పటికీ, టీఎస్పీఎస్సీ, వైద్యారోగ్య శాఖ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది. నియామక క్యాలెండర్, ఎస్సీ వర్గీకరణ రోస్టర్ ఖరారు వంటి అడ్మినిస్ట్రేటివ్ సమస్యలు ఈ జాప్యానికి కారణాలు. ఫలితంగా, ఆర్టీసీలో ఖాళీల సంఖ్య పెరిగి, సేవల నాణ్యతపై ప్రభావం పడుతోంది.తాత్కాలిక నియామకాలు కండక్టర్ల కొరతను తగ్గించి, సేవలను సాఫీగా నిర్వహించడానికి దోహదపడతాయి. రెగ్యులర్ సిబ్బందిపై ఒత్తిడి తగ్గుతుంది. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానమైన స్థిరత్వం, ప్రయోజనాలు లభించవు. శిక్షణ, సమన్వయంలో ప్రారంభ సవాళ్లు ఉండవచ్చు. ఔట్సోర్సింగ్ తాత్కాలిక పరిష్కారం మాత్రమే. రెగ్యులర్ నియామకాలు వేగవంతం కాకపోతే, ఈ సమస్య మళ్ళీ తీవ్రమవుతుంది.ఆర్టీసీలో కండక్టర్ల కొరతను పరిష్కరించేందుకు ఔట్సోర్సింగ్ ఒక ఆచరణీయమైన దశ అయినప్పటికీ, రెగ్యులర్ నియామకాల ఆలస్యం సమస్యకు మూల కారణం. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఈ ఖాళీల శాశ్వత భర్తీకి చర్యలు తీసుకోకపోతే, సేవల నాణ్యత, ఉద్యోగుల సంక్షేమం దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ సందర్భంలో, ఔట్సోర్సింగ్, రెగ్యులర్ నియామకాల మధ్య సమతుల్య విధానం ఆర్టీసీకి కీలకం.

# ఏం చేయాలి... ఎలా ముందుకెళ్లాలి

హైదరాబాద్, జూన్ 19,

రైతు భరోసా పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో ఒకటి. ఇది రైతులకు సాగు కోసం ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి ఆర్థిక భద్రతను నిర్ధారించడానికి రూపొందించబడింది. ఈ పథకం కింద, అర్హత కలిగిన రైతులకు ఎకరానికి ఏటా రూ.12 వేలు అందించబడుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు కోసం గణనీయమైన ఆర్థిక వనరులను సమీకరించేందుకు బహిరంగ మార్కెట్ నుంచి రుణాలను సేకరిస్తోంది. ఈ క్రమంలో జూన్ 2025లో రాష్ట్ర ఆర్థిక శాఖ మూడు విడతల్లో మొత్తం రూ.8,500 కోట్ల రుణాలను సమీకరించేందుకు ప్రభుత్వ బాండ్లను వేలం వేసింది. జూన్ 3న రూ.1,500 కోట్లు, జూన్ 10న రూ.3,000 కోట్లు, జూన్ 17న మరో రూ.4,000 కోట్లను సేకరించేందుకు ఈ బాండ్ల వేలం జరిగింది. ఈ చర్యలు రైతులకు వానాకాలం సాగు కోసం పెట్టుబడి సాయం అందించేందుకు ఉద్దేశించినవి.రైతు భరోసా పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో ఒకటి. ఇది రైతులకు సాగు కోసం ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి ఆర్థిక భద్రతను నిర్ధారించడానికి రూపొందించబడింది. ఈ పథకం కింద, అర్హత కలిగిన రైతులకు ఎకరానికి ఏటా రూ.12 వేలు అందించబడుతుంది. దీనిని రెండు విడతలుగా (ఎకరానికి రూ.6,000 చొప్పున) చెల్లిస్తారు. 2025 జూన్ 16 నాటికి, 41.25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,349.83 కోట్లు జమ చేయబడ్డాయి. తొమ్మిది రోజుల్లో 70.11 లక్షల మంది రైతులకు రూ.9 వేల కోట్లు అందించే లక్ష్యంతో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పథకం ద్వారా, 1.49 కోట్ల ఎకరాలకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.రైతు భరోసా పథకం కోసం రూ.8,500 కోట్ల రుణం సమీకరణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతోంది. గత ప్రభుత్వం నుంచి రూ.8 లక్షల కోట్ల అప్పుల భారాన్ని వారసత్వంగా పొందినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ అప్పుల భారం మధ్య, కొత్త రుణాల ద్వారా నిధుల సమీకరణ రాష్ట్ర ఆర్థిక శాఖకు సవాలుగా మారింది. జూన్ 2025లో జారీ చేసిన బాండ్లు రాష్ట్ర ఖజానాకు గణనీయమైన నిధులను అందించినప్పటికీ, ఈ రుణాల వడ్డీ చెల్లింపులు భవిష్యత్తులో ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక శాఖ ఈ బాండ్లను బహిరంగ మార్కెట్‌లో విక్రయించడం ద్వారా నిధులను సమీకరిస్తోంది, అయితే ఈ రుణాల దీర్ఘకాలిక ప్రభావం రాష్ట్ర ఆర్థిక స్థిరత్వంపై ఆధారపడి ఉంటుంది. రైతు భరోసా నిధుల కోసం రూ.15 వేల కోట్లకు పైగా అవసరమని అంచనా. ఈ రుణాలు తాత్కాలిక ఊరటనిచ్చినప్పటికీ, దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహం అవసరమని విశ్లేషకులు సూచిస్తున్నారు.రైతు భరోసా నిధుల సమీకరణ, విడుదలలో వేగం తెలంగాణ ప్రభుత్వం రైతుల అసంతృప్తిని తగ్గించేందుకు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు రాజకీయ గుడ్‌విల్ సంపాదించేందుకు ఉద్దేశించినవిగా భావించబడుతోంది. అయితే, ప్రతిపక్ష నాయకులు, ముఖ్యంగా మాజీ మంత్రి హరీశ్ రావు, 47 లక్షల మంది రైతులకు ఇంకా నిధులు అందలేదని, ప్రభుత్వం హామీలను పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. ఈ విమర్శలు ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతున్నాయి, ముఖ్యంగా రైతుల ఆత్మహత్యలు, ఆర్థిక సంక్షోభం వంటి సమస్యలను ప్రతిపక్షం హైలైట్ చేస్తోంది.రైతు భరోసా పథకం రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. 18 నెలల్లో రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ నిధులు రైతులకు పెట్టుబడి సాయంగా మాత్రమే కాకుండా, వ్యవసాయ రంగంలో సాంకేతికత, డ్రిప్ ఇరిగేషన్, సోలార్ పంప్‌సెట్ల వంటి ఆధునిక పద్ధతులను ప్రోత్సహించడానికి కూడా ఉపయోగపడుతున్నాయి. అయితే, అర్హత లేని రైతులకు గతంలో నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు ఉన్నాయి, దీనిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సమగ్ర నివేదికల సేకరణ, ధరణి రికార్డుల సవరణలపై దృష్టి పెట్టింది.రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు రైతులకు ఊరటనిచ్చినప్పటికీ, రుణాలపై ఆధారపడటం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యానికి సవాలుగా మారుతుంది. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి, రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఆదాయ వనరులను విస్తరించే వ్యూహాలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి, సేంద్రీయ వ్యవసాయ ప్రోత్సాహం, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి వంటి చర్యలు ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించగలవు. అదే సమయంలో, రైతు భరోసా నిధుల వినియోగంలో పారదర్శకత, అర్హత గల రైతులకు మాత్రమే సాయం అందేలా కఠిన చర్యలు అవసరం.

# ఫోన్ ట్యాపింగ్ లో జగన్ కు ప్రమాదం!

హైదరాబాద్, జూన్ 19,

వైయస్సార్ కాంగ్రెస్నేతలు కేసుల్లో చిక్కుకొని విలవిలలాడుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తోంది. ఇప్పటికే మద్యం కుంభకోణంలో కీలక నేతలు అరెస్ట్ అయ్యారు. మరికొందరు అరెస్ట్ అవుతారని ప్రచారం సాగుతోంది. వల్లభనేని వంశీ మోహన్ రిమాండ్ లో ఉన్నారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సైతం జైల్లోనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. మరోవైపు కోల్ కత్తా విమానాశ్రయంలో మాజీ మంత్రి కొడాలి నానిని పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఈ వరుస పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జగన్మోహన్ రెడ్డికి మరో షాక్ తగిలేలా ఉంది. తెలంగాణలో ఫోన్ ట్యాపింగు బాధితులు ఏపీకి చెందిన నేతలు కావడంతో జగన్ సర్కార్ హస్తంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, ప్రస్తుత సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫోన్లు అప్పట్లో ట్యాపింగ్ కు గురైనట్లు తాజా విచారణలో తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూర్చేందుకు అప్పటి తెలంగాణ సర్కార్ ఈ ఫోను ట్యాపింగుకు పాల్పడినట్లు అనుమానాలు ఉన్నాయి.వైయస్ షర్మిల తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేశారు. అప్పట్లో కెసిఆర్ అధికారంలో ఉండేవారు. జగన్మోహన్ రెడ్డికి ఆయన అత్యంత స్నేహితుడు కూడా. దీంతో కెసిఆర్ కు వ్యతిరేకంగా షర్మిల తెలంగాణలో పార్టీని పెట్టడాన్ని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. మరోవైపు కుటుంబ విభేదాలు తలెత్తిన నేపథ్యంలో తనకు వ్యతిరేకంగా షర్మిల గళం ఎత్తుతారని జగన్మోహన్ రెడ్డి భావించారు. అయితే షర్మిల ఒకానొక దశలో జగన్మోహన్ రెడ్డిని వ్యతిరేకించే మీడియాతో ఎక్కువగా టచ్లోకి వెళ్లారు. ఆమె ఏపీ రాజకీయాల వైపు వస్తున్నారని తెలిసి జగన్ జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా షర్మిల ఫోన్ ట్యాప్ చేసినట్లు తాజాగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు తెరపైకి వచ్చింది. అప్పట్లో కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ సర్కార్ రాజకీయ ప్రత్యర్థుల సమాచారాన్ని తెలుసుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడిందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి బాధిత వర్గాలుగా కాంగ్రెస్, బిజెపి, టిడిపి నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా అప్పటి కీలక అధికారిని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో ఏపీలో జగన్మోహన్ రెడ్డికి రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబుతో పాటు లోకేష్ ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు సదరు అధికారి విచారణలో వెల్లడించినట్లు ప్రచారం నడుస్తోంది. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి కోరిక మేరకు తెలంగాణ సర్కార్ ఇదంతా చేయించిందని తాజాగా విచారణలో వెలుగు చూడడం సంచలనంగా మారింది.అయితే ఇప్పటివరకు జగన్మోహన్ రెడ్డి పై నమోదైన అవినీతి కేసులు కంటే.. ఫోన్ ట్యాపింగ్ కేసులు తీవ్రమైనవి. ఈ విషయంలో కెసిఆర్ తో పాటు జగన్మోహన్ రెడ్డి పై సైతం ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. నిజంగా ఫోన్ ట్యాపింగు అనేది తీవ్రమైన నేరము. గతంలో చాలా ప్రభుత్వాలతో పాటు నేతలు దీనికి మూల్యం చెల్లించుకున్నారు. తప్పకుండా ఈ ఇద్దరి నేతలపై గట్టిగానే ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పుడు ఉన్న కేసులు చాలావు అన్నట్టు.. ఫోన్ ట్యాపింగ్ కేసు మెడకు చుట్టుకోవడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కలిగిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## బాలింత మృతి..బంధువుల అందోళన

శ్రీకాకుళం జూన్ 19

రాజాం సన్రైజ్ హాస్పిటల్ లో బాలింత మృతి చెందడం కలకలం రేపింది. వైద్యురాలు మాధవిలత నిర్లక్ష్యంతో నిండు బాలింత మృతి చెందిదని బంధువులు ఆరోపించారు. హాస్పిటల్ ఎదురుట బంధువులు ఆందోళనకు దిగారు. డాక్టర్ తలే రాజేష్,సిబ్బందితో వాగ్వాదం తోపులాట జరిగింది. దాంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ బాదితులు డిమాండ్ చేపసారు. పోలీసులు రంగ ప్రవేశం చేసారు. వైఎస్ఆర్సిపి పార్టీ రాజాం నియోజకవర్గ ఇంచార్జ్ తలే రాజేష్ హాస్పిటల్లో ఘటన జరిగింది

## యోగాంధ్రకు కదలిన బస్సులు

విజయనగరం జూన్ 19

యోగాంధ్ర ట్రయల్ రన్ ను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రారంభించారు. కలెక్టరేట్ నుండి 16 బస్సు లు కదిలాయి. బస్ లో జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, లైజన్ అధికారులు ప్రయాణించారు. వేదికల వద్దకు చేరుకొని జిల్లాకు కేటాయించిన కంపార్టమెంట్స్ ను సందర్శించి తిరిగి వస్తారు. ఈ నెల 21 వ తేదీన విశాఖ వేదికగా జరగబోవు అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ఏ విధంగా పాల్గొనాలో ప్రజలకు అధికారులు వివరించనున్నారు.

## పెరుగుతున్న గృహ హింసలు తాజాగా వెలుగులోకి వచ్చిన ఘటన

నవరసపురంపశ్చిమగోదావరి జిల్లానర్సాపురం మండలం పాత నవరసపురంలో వెలుగు చూసింది. పెళ్లి అయ్యిన మూడు నెలలకే మూడు నాల్ల ముచ్చటగా మిగిలింది. పెదమైన వాని లంక గ్రామానికి చెందిన మైల గంగరాజు కుమార్తె దుర్గా భవాని ను పాత నవరసాపురం గ్రామానికి చెందిన బర్రె శివశంకర్ కు మార్చి 12వ తేదీన వివాహమైంది. కొద్ది రోజులు ఇద్దరు మధ్య సంసారం సజావుగా సాగింది. ఆ తర్వాత నుండి భర్త మరియు అత్తమామ నుండి అదనప కట్నం వేధింపులు, సంసారానికి పనికిరావు అంటూ ఆమె పై వేధింపులు గురి చేసి,ఇంటి నుండి బయట కు గెంటేసి తాళాలు వేయడం తో పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు, పోలీసులు వద్ద న్యాయం జరగక పోవడంతో భర్త మరియు అత్తమామలు ఇంటి ముందే బైటాయించి నిరసన తెలియజేయడంతో, ఇంటికి తాళం వేసి పరారైన భర్త ,అత్తమామలు. బాధితురాలు భవాని మీడియాతో మాట్లాడుతూ పోలీసులు వెంటనే తనకు న్యాయం చేయాలని కోరుతుంది.

## పెళ్లింట విషాదం డాన్స్ విషయంలో ఘర్షణ..కత్తిపోట్లు యువకుడి మృతి

నర్సాపురంపశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం మండలం కొత్త నవరసపురం గ్రామంలో పెళ్లిలో విషాదం నెలకొంది. పెళ్లిలో ఆనందంతో వేసే డాన్సుల దగ్గర కొత్త నవరసపురం గ్రామానికి చెందిన ఈద సునీల్, అదే గ్రామానికి చెందిన జవదాల విజయ్ శేఖర్ ల మధ్య మాటల యుద్ధం తలెత్తి గొడవలకు దారి తీసింది.

# మాగంటి వారసులకు టిక్కెట్ కష్టమేనా

హైదరాబాద్, జూన్ 19

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల మరణించారు. ఆయన అకాల మరణంతో జూబ్లీ హిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. దీంతో తెలంగాణలో ఉప ఎన్నికల హీట్ మొదలయింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 2014లో టీడీపీ నుంచి, 2018, 2023 నుంచి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. ఆయన మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గాన్ని ఆయన కుటుంబంలో టిక్కెట్ ఇచ్చే అవకాశం తక్కువగానే కనిపిస్తున్నాయి. అందుకే వేరే వారికి ఉప ఎన్నికలో సీటు ఇస్తారన్న ప్రచారం జరుగుతుంది. సహజంగా ఎమ్మెల్యే ఆకస్మికంగా మరణిస్తే కుటుంబ సభ్యులు పోటీ చేస్తే ఎన్నిక ఏకగ్రీవం కావడం మామూలుగా జరుగుతుంది. అయితే ప్రస్తుతం తెలంగాణలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా మాగంటి కుటుంబం నుంచి ఎవరూ పోటీ చేసే అవకాశం లేదంటున్నారు. వారు కూడా రాజకీయాల్లో మాగంటి వారసత్వాన్ని కొనసాగించేందుకు సుముఖంగా లేరని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే వేరే వారికి టిక్కెట్ ఇస్తే మిగిలిన పార్టీలు కూడా పోటీకి దిగే అవకాశముంటుంది. అందుకే ఇప్పటి నుంచే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటి నుంచే అభ్యర్థులను సిద్ధం చేస్తున్నాయి. బీఆర్ఎస్ తమ అడ్డాగా భావించిన జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలలో గెలవాలని భావిస్తుంది. ఇందుకోసం పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి పేరును పరిశీలిస్తుంది. ఇక కాంగ్రెస్ పార్టీలో గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అజారుద్దీన్ కూడా తనకు టిక్కెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ఇప్పుడు ఎంఐఎంతో సఖ్యత ఉండటంతో ఈసారి గెలుపు తథ్యమని అజార్ భాయ్ భావిస్తున్నారు. ఇక శ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ యాదవ్ కూడా టిక్కెట్ ఆశిస్తున్నారు. 2014 ఎన్నికల్లో నవీన్ యాదవ్ ఎంఐఎం నుంచి పోటీ చేసి దాదాపు నలభై వేల కు పైగానే ఓట్లు సాధించారు. ఇక పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి కూడా తనకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. దీంతో కాంగ్రెస్, ఎంఐఎం లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుంటే గెలుపు తథ్యమని భావిస్తుండటంతో పోటీ ఎక్కువయిందంటున్నారు. భారతీయ జనతా పార్టీకి హైదరాబాద్ నగరంలో మంచి పట్టుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు ముందే వస్తున్న ఈ ఉప ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలనుకుంటోంది. ఏపీలో టీడీపీ తో పొత్తులో ఉండటం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమకు కలసివస్తుందని కమలనాధులు అంచనా వేస్తున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిని నిలబెట్టగలిగితే విజయం తమదేనన్న ధీమాలో ఉన్నారు. గత ఎన్నికల్లో బీజేపీ నుంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దీపక్ రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నా మరొక కొత్త పేరు కమ్మ సామాజికవర్గానికి చెందిన ఒకపారిశ్రామిక వేత్త పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చంద్రబాబుతో భేటీ అయినప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కూడా చర్చించినట్లు తెలిసింది. మొత్తం మీద మూడు పార్టీ తమదైన వ్యూహాలతో ఉప ఎన్నికకు సిద్ధమవుతున్నాయి.

# రైతులకు మళ్లీ సంకెళ్లా...

మహబూబ్ నగర్, జూన్ 19

గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ వద్ద ఇథనాల్ పరిశ్రమ వద్దని ధర్నా చేసిన రైతులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని కోర్టుకు తరలించే క్రమంలో సంకెళ్లు వేయడం సంచలనంగా మారింది. దీనిపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. చర్యను తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం పోలీసు అధికారులపై చర్యలు తీసుకుంది. నాడు లగర్లలో కూడా రైతును సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారు. గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడలో ప్రభుత్వం ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. దీన్ని వ్యతిరేకించిన స్థానిక రైతులు జూన్ 4న ఆందోళన చేశారు. అక్కడ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొచ్చిన సంస్థ ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. దీంతో ఆ సంస్థ ఫిర్యాదు మేరకు పోలీసులు కొందరు రైతులను అరెస్టు చేశారు. దాదాపు 41 మందిపై కేసులు పెడితే 12 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రిమాండ్‌లో ఉన్న రైతులను మహబూబ్‌నగర్ జైలు నుంచి అలంపూర్ కోర్టుకు తరలించారు. ఈ క్రమంలో ఇద్దరికి సంకెళ్లు వేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని, అధికారుల చర్యలను ప్రశ్నించాయి. కంపెనీకి కొమ్ముకాస్తు రైతులపై కేసులు పెట్టడమే కాకుండా వారికి సంకెళ్లు వేసి తరలించడం ఏంటని నిలదీశాయి. మాజీ మంత్రి హరీష్‌రావు సోషల్ మీడియా వేదికగా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. "లగచర్ల నుంచి రాజోలి దాకా రైతు చేతులకు సంకెళ్లు.. పౌర హక్కుల నేతలపై నిర్బంధాలు. ఇవే రేవంత్ రెడ్డి చెప్పే ఇందిరమ్మ రాజ్యం ఆనవాళ్లు!" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ..."జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాడిన రైతుల చేతులకు సీఎం రేవంత్ బేడీలు వేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. అలంపూర్ కోర్టు వద్ద అన్నదాతలకు పోలీసులు సంకెళ్లు వేసిన ఘటన ముఖ్యమంత్రి రాక్షస మనస్తత్వానికి పరాకాష్ట. పెద్ద ధన్వాడలో గత కొన్ని నెలలుగా ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న అనేక గ్రామాల ప్రజలపై అక్రమ కేసులు పెట్టి వేధించడమే దారుణమైతే.. చివరికి దొంగలు, నేరస్తుల లాగా బేడీలు వేయడం క్షమించరాని నేరం. గతంలో లగచర్లలో అల్లుడి ఫార్మా కంపెనీని అడ్డుకున్నారనే కోపంతో గుండెపోటు వచ్చిన రైతుపై కనికరం కూడా లేకుండా బేడీలు వేసి, ఈ ముఖ్యమంత్రి మహాపాపాన్ని మూటగట్టుకున్నారు. ఇప్పుడు పెద్ద ధన్వాడ రైతుల విషయంలో కూడా ఇంత నిరంకుశంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి అన్నదాతల చేతిలో గుణపాఠం తప్పదు. ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతుంది కాబట్టి రేవంత్ వెంటనే రైతులందరికీ క్షమాపణ చెప్పాలి. " అని డిమాండ్ చేశారు. సర్వత్రా విమర్శలు రావడంతో సంకెళ్లు వేసిన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఒక ఆర్ఎస్ఐ. ఇద్దరు ఏఆర్ఎస్ఐలను సస్పెండ్ చేసింది. ఇలా సంకెళ్లు వే?కొని కోర్టులో హాజరుపరిచిన రైతులకు జిల్లా న్యాయమూర్తి ప్రేమలత షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. దీంతో వాళ్లను మహబూబ్‌నగర్ జైలుకు తరలించి విడుదల చేశారు.

## సారపాకలో బైక్ దొంగతనం ... సిసి కెమెరా లో నమోదు అయిన చోరీ దృశ్యాలు...

భద్రాద్రి కొత్తగూడెం

బూర్గంపాడు మండలం సారపాక లో బైకు దొంగతనం అంశం సంచలనం రేకెత్తించింది. ఇంటిముందు పార్క్ చేసి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని అగంతకుడు చాకచక్యంగా అపహరించాడు. బైక్ దొంగతనం కోసం వచ్చి ఓపిగ్గా బండి వద్దే కూర్చుని ఎవరు రావడంలేదని నిర్ధారించుకొని వాహనాన్ని తీసుకొని పరారయ్యాడు. ఈ దృశ్యాలు ఇంటి యజమాని సీసీ కెమెరాలు నమోదయ్యాయి. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బైక్ యజమాని తెలిపాడు. పారిశ్రామిక ప్రాంతం సారపాకలో చోరీ ఘటనలు ఎక్కువయ్యాయని దీనిపై పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## తమ్ముడు పై అన్నదమ్ముల దాడి

మొగల్తూరు

మానవత్వం , రక్తసంబంధాన్ని మరిచి ఆస్తికోసం విలువలను కూడా పక్కనపెట్టి తోబుట్టిన సోదరుని నడి రోడ్డుమీద కు ఈడ్చి కర్రలతో చితకబాదారు.. పరిసర చుట్టుపక్కల వాళ్ళు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారిని పక్కకు గెంటి నలుగురు అన్నదమ్ములు తమ్ముడ్ని కిందపడేసి విచక్షణ రహితంగా కొట్టారు .ఈ సంఘటన పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం గ్రామంలో చోటు చేసుకుంది

కాళీపట్నం గ్రామానికి చెందిన కౌరు కాలికేశ్వరరావుకు ఐదుగురు కుమారులు చిన్న కుమారుడైన కౌరు మణి బాబు కు పది సెంట్లు స్థలాన్ని ఇచ్చాడు ఐదు సెంట్లు స్థలం ఇచ్చిన అన్నదమ్ములు మిగిలిన ఐదు సెంట్లు ఇవ్వడం లేదు ఇలా అడిగినప్పుడల్లా తమ్ముడ్ని నలుగురు కలిసి కొడుతున్నారు బుధవారం... దంపతులిద్దరూ స్థలాన్ని అడగ్గా తమ్ముడు పై నలుగురు అన్నదమ్ములు వారి పిల్లలు విరుచుకుపడ్డారు రోడ్డుమీద పడేసి కర్రలతో కొట్టారు. ఇంటికి వెళ్లి మరదల పై కూడా చేయి చేసుకున్నారు దీన్ని అడ్డుకునేందుకు వెళ్లిన స్థానికులను కూడా పక్కకు లాగేసారు తీవ్రంగా గాయపడిన కౌరు మణి బాబును స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మొగల్తూరు పోలీసులు కేసు నమోదు చేసి విచక్షణారహితంగా నడిరోడ్డు మీద కొట్టిన కౌర్ శీను, భాస్కర్, మురళి, రామకృష్ణ, రంగా, అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## శ్రీవారికి దర్శించుకున్న మంత్రి వివేక్

తిరుమలతెలంగాణ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. మంత్రి బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చా . ఆ దేవదేవుని ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది .

# తెలంగాణలో రాజాసింగ్ చిచ్చు

హైదరాబాద్, జూన్ 19,

తెలంగాణ బీజేపీలో గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ తన వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తారు. గత కొంతకాలంగా రాష్ట్ర నాయకత్వంపై విమర్శలు గుప్పిస్తూ వచ్చిన రాజాసింగ్, తాజాగా జూన్ 17, 2025న ఓ సంచలన ప్రకటనతో ఐక్యత పిలుపునిచ్చారు....తెలంగాణ బీజేపీలో గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ తన వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తారు. గత కొంతకాలంగా రాష్ట్ర నాయకత్వంపై విమర్శలు గుప్పిస్తూ వచ్చిన రాజాసింగ్, తాజాగా జూన్ 17, 2025న ఓ సంచలన ప్రకటనతో ఐక్యత పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డితో సమస్యలు చర్చించేందుకు సిద్ధమని, వ్యక్తిగత విభేదాలు పక్కనపెట్టి పార్టీ కోసం కలిసి పనిచేయాలని




పిలుపునిచ్చారు.రాజాసింగ్ గత కొన్ని నెలలుగా తెలంగాణ బీజేపీ నాయకత్వంపై, ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి, ఇతర సీనియర్ నేతలపై నిరంతరం విమర్శలు చేస్తూ వచ్చారు. కొందరు బీజేపీ నేతలు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారని, పార్టీని ఒక నిర్దిష్ట కులం ఆధీనంలో ఉంచారని, కార్యకర్తలను, సీనియర్ నేతలను అణచివేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల జూన్ 3, 2025న కూడా, పార్టీ నుంచి సస్పెన్షన్ లేదా నోటీసులు వస్తే, తాను మౌనంగా ఉండనని, పార్టీ నేతల వ్యక్తిగత, రాజకీయ నేపథ్యాన్ని బహిర్గతం చేస్తానని హెచ్చరించారు.రాజాసింగ్ విమర్శలు తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలను బహిర్గతం చేశాయి. రాజాసింగ్ హిందుత్వ భావజాలంతో కార్యకర్తల్లో బలమైన ఆదరణ కలిగిన నేతగా, తన వ్యాఖ్యలతో పార్టీలో చర్చనీయాంశంగా మారారు. అయితే, ఈ విమర్శలు పార్టీ ఐక్యతకు భంగం కలిగించాయని, రాష్ట్ర యూనిట్‌లో అస్థిరతను పెంచాయని విశ్లేషకులు భావిస్తున్నారు.జూన్ 17, 2025న రాజాసింగ్ విడుదల చేసిన ప్రకటన విమర్శల నుంచి ఐక్యత వైపు మళ్లినట్టు కనిపిస్తోంది. ఈ ప్రకటనలో, తాను పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నానని, కానీ కొందరు తనను లక్ష్యంగా చేసుకుని అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ, కిషన్‌రెడ్డిని కలిసి సమస్యలు చర్చించేందుకు సిద్ధమని, వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారురాజాసింగ్ ఇటీవలి వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ నాయకత్వం నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, సస్పెన్షన్ లేదా ఇతర క్రమశిక్షణా చర్యలను నివారించేందుకు రాజాసింగ్ సామరస్య ధోరణి అవలంబించి ఉండవచ్చు. తెరవెనుక జరిగిన చర్చలు లేదా పార్టీ సీనియర్ నేతల సలహాలు రాజాసింగ్ వైఖరిలో మార్పును తీసుకొచ్చి ఉండవచ్చు. రాష్ట్ర నాయకత్వంతో సంధి కుదిరే ప్రయత్నంలో భాగంగా ఈ ప్రకటన ఉండొచ్చు. రాజాసింగ్ తన హిందుత్వ ఇమేజ్‌ను, కార్యకర్తల్లో ఆదరణను కాపాడుకుంటూనే, పార్టీలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునే వ్యూహంలో భాగంగా ఈ ఐక్యత పిలుపును ఇచ్చి ఉండవచ్చు.రాజాసింగ్ ఈ ఐక్యత పిలుపు వెనుక నిజమైన ఉద్దేశాలు ఏమిటన్నది స్పష్టంగా తెలియడం లేదు. అయితే, కొన్ని అంశాలు ఈ నిర్ణయానికి దోహదపడి ఉండవచ్చు. రాజాసింగ్ కిషన్‌రెడ్డిని కలవాలని కోరడం, సమస్యలు చర్చించేందుకు సిద్ధమనడం రాష్ట్ర నాయకత్వంతో సయోధ్యకు చేరువయ్యే ప్రయత్నంగా కనిపిస్తోంది. తెలంగాణ బీజేపీలో కొత్త రాష్ట్ర అధ్యక్షుడి నియామకం, జిల్లా యూనిట్ అధ్యక్షుల నియామకాలపై అసంతృప్తి నెలకొంది. ఈ సమయంలో రాజాసింగ్ తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి ఈ ఐక్యత వ్యూహాన్ని ఎంచుకుని ఉండవచ్చు. రాజాసింగ్ తన వ్యాఖ్యలను కార్యకర్తల గొంతుగా ప్రచారం చేస్తూ వచ్చారు. కార్యకర్తల మద్దతును కోల్పోకుండా, పార్టీ నాయకత్వంతో సమన్వయం చేసుకునే ప్రయత్నంలో ఈ ప్రకటన ఉండొచ్చు.రాజాసింగ్ ఐక్యత పిలుపు తెలంగాణ బీజేపీలో ఐక్యతను తీసుకొస్తుందా లేదా తాత్కాలిక ఒప్పందంగానే మిగిలిపోతుందా అన్నది కీలక ప్రశ్న. రాజాసింగ్, కిషన్‌రెడ్డి మధ్య సయోధ్య కుదిరితే, రాష్ట్ర యూనిట్‌లో అంతర్గత విభేదాలు తగ్గి, పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు గట్టి ప్రతిపక్షంగా బలపడవచ్చు. రాజాసింగ్ గతంలో హిందుత్వ భావజాలంతో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యం, సోషల్ మీడియాలో హేట్ స్పీచ్ ఆరోపణలు ఎదుర్కొన్న చరిత్ర ఉన్నాయి. ఇవి పార్టీ ఇమేజ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. రాజాసింగ్ ఈ ఐక్యత పిలుపును కొనసాగిస్తారా లేదా మళ్లీ విమర్శలకు దిగుతారా అన్నది పార్టీ అంతర్గత డైనమిక్స్‌పై ఆధారపడి ఉంటుంది.

# కలహాల కమలం...

## ముందుకు సాగని కార్యాచరణ

హైదరాబాద్, జూన్ 19,

తెలంగాణలో అధికార పీఠాన్ని దక్కించుకోవడమే టార్గెట్‌గా అడుగులు వేస్తున్న కమలదళం వ్యూహాలు అంతగా వర్కౌట్ అవ్వడం లేదా? కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలన్న ఆలోచనలు.. కార్యరూపం దాల్చడంలో ఎదురు దెబ్బలు తగులుతున్నాయా? అందుకే ఇప్పుడు కాషాయ నేతలు సరికొత్త స్ట్రాటజీతో ప్రజల ముందుకు వస్తున్నారా? అసలు తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతుందో చూద్దాం. ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఒక ప్రజా ప్రతినిధి. పులిని చూసి ఇంకేదో వాత పెట్టుకున్నట్టు ఉంది ప్రస్తుత బీజేపీ వ్యవహారం.. బీజేపీ భరోసా పేరుతో ప్రజలకు అండగా నిలవాలని.. ప్రజల నుంచి వారి సమస్యలపై ఫిర్యాదులు తీసుకోవడం మొదలుపెట్టింది. రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రతి రోజు ఒక ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరించడం ప్రారంభించారు. దీనికి తగ్గట్టుగానే ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఉదయనీ 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పార్టీ కార్యాలయంలో రోజుకొక ప్రజా ప్రతినిధి అందుబాటులో ఉంటున్నారు. ఇక్కడి వరకు అంతా బాగానే ఉంది. కానీ బీజేపీ తల పెట్టిన ఈ కార్యక్రమంపై ఇప్పుడు అనేక విమర్శలు వస్తున్నాయట. గాంధీభవన్ వేదికగా ప్రజలకు అందుబాటులో ఓ మంత్రి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన మంత్రులతో ముఖాముఖి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. ప్రజా సమస్యలను తీర్చేందుకు వారంలో ఓ మంత్రి గాంధీభవన్ వేదికగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. వీలైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అంతే కాదు తాజా ప్రజాప్రతినిధులతో పాటు, పార్టీ కీలక ప్రతినిధులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తోంది. మరోవైపు పూలే భవన్ వేదికగా వారంలో రెండు రోజులు అంటే.. మంగళవారం, శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై ఫోకస్ చేస్తున్నారు. ఇప్పుడు బీజేపీపై వస్తున్న విమర్శలు ఏంటంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ చేస్తున్న కార్యక్రమాన్ని.. బీజేపీ కాపీ చేస్తోందని విమర్శిస్తున్నారు ఆ పార్టీ నేతలు. బీజేపీ భరోసాకు ప్రజలే కరువయ్యారనే చర్చ. అంతేకాదు బీజేపీ భరోసాకు ప్రజలే కరువయ్యారనే చర్చ మొదలైందట. ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు బీజేపీ పార్టీ ఆఫీస్ మెట్లు ఎక్కడం లేదనే టాక్ వినిపిస్తోంది. రోజుకొక ప్రతినిధి పార్టీ కార్యాలయానికి చేస్తూ వెళ్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో చెప్పలేని పరిస్థితుల్లో నాయకత్వం ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయట. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి రైతులు, కార్మికులు, వివిధ వర్గాల నుంచి వేలాదిగా ఫిర్యాదులు వస్తున్నాయి అంటూ బుకాయింపులు తప్పితే బీజేపీ చేపట్టిన భరోసాలో ప్రజలు, ప్రజా సమస్యలపై ఫిర్యాదులు లేవనే కామెంట్లు ఇటు పొలిటికల్ సర్కిల్లో.. అటు కాంగ్రెస్ సర్కిల్లో వినిపిస్తున్నాయట. రియల్ ఎస్టేట్ దందాలకు సంబంధించిన సెటిల్‌మెంట్ అంశాలే ఎక్కువనే చర్చ. బీజేపీ భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించింది రెండు వారాలు గడుస్తోంది. ఇందులో ప్రజా సమస్యలు కాకుండా రియల్ ఎస్టేట్ దందాలకు సంబంధించిన సెటిల్ మెంట్ అంశాలే ఎక్కువగా వస్తున్నాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు గత బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆగడాలు మినహాయిస్తే? ప్రజా పాలనపై బీజేపీ తలపెట్టిన భరోసా కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు ఇప్పటి వరకు రాకపోవడం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారిందట. కాంగ్రెస్ పాలనపై పొద్దున లేస్తే దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్న బీజేపీ నేతలకు ప్రజా పాలనపై క్లారిటీ వచ్చిందనే విమర్శలు కాంగ్రెస్ నుంచి వినిపిస్తున్నాయి. ముగియనున్న జీహెచ్ఎంసీ కౌన్సిల్ గడువు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. అంతేకాదు 9 నెలల్లో జీహెచ్ఎంసీ కౌన్సిల్ గడువు కూడా ముగియనుండటంతో బీజేపీ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సంస్థాగత బలం పెంచుకోవడానికి వ్యూహాలు పన్నుతోంది. పార్టీ కార్పొరేటర్లు ఉన్న డివిజన్లలో వారిని, కార్పొరేటర్లు లేని చోట డివిజన్ స్థాయి నాయకులు కాస్త ముందు నుంచే ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ ఆదేశించినట్లు కాషాయ శ్రేణులు చెబుతున్నాయి. అందుకే కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లో ఉండాలని చూస్తోంది. 2020లో జరిగిన గ్రేటర్ ఎన్నికల్లో 40కి పైగా సీట్లు సాధించిన బీజేపీ, మజ్లిస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే హైదరాబాద్ ప్రజలను అకట్టుకునేందుకు జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేసి, హైదరాబాద్‌లో ఎంఐఎంను టార్గెట్ చేస్తూ హిందుత్వ ఎజెండాను సమర్థంగా వినిపించిందని, భవిష్యత్తులో తమకు కావలసిన మైలేజీని పెంచుకుందంటున్నారు. నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలే మైనస్. తెలంగాణలో సంస్థాగతంగాపార్టీ బలోపేతమే లక్ష్యంగా కాషాయ పార్టీ అడుగులు వేస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల జోష్‌ను కంటిన్యూ చేయాలనే ఆలోచనలో అధిష్టాన పెద్దలు ప్రణాళికలకు పదును పెడుతున్నారంట. కానీ రాష్ట్ర నేతల వ్యవహారం మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తుండటంతో అధిష్టానం తలలు పట్టుకుంటుందంటున్నారు.పార్టీలో ఉన్న నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు పార్టీ ఎదుగుదలకు మైనస్ అవుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. వీటన్నింటిని కవర్ చేస్తూ కొత్త కొత్త కార్యక్రమాలను డిజైన్ చేస్తోంది కమలం పార్టీ. 11 ఏళ్ల పాలనపై ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ భావిస్తోంది.

# ఆపత్కాల స్పందనకు ముందస్తు సన్నద్ధత

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 19: నిర్మల్ జిల్లా లో గతంలో ఎన్నడు లేనివిధంగా జిల్లాలో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డిడిఆర్ఎఫ్) ని వాతావరణ సూచనల మేరకు రాబోవు వర్షాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఈ స్పెషల్ ఫోర్సుని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో బాగంగా గురువారం ఎస్పీ ఆదేశాల మేరకు నిర్మల్ డివిజన్ బంగల్ పేట్ చెరువు వద్ద డిడిఆర్ఎఫ్ బృందంకి నిపుణల చేత రెస్క్యూ ఆపరేషన్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. రాబోయే వర్షాల దృష్ట్యా సంభవించే వరదలలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న భాదితులను రక్షించడానికి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిఆర్ఎఫ్ బృందంకి ఎస్పి ఆదేశాల మేరకు గురువారం నిర్మల్ బంగల్ పేట్ చెరువు లో రెస్క్యూ ఆపరేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో డిడిఆర్ఎఫ్ బృందంలోని సభ్యులు చెరువులో మునిగిపోతున్న వ్యక్తిని రక్షించే విధానాన్ని చూపించారు. డిడిఆర్ఎఫ్ బృందానికి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఆర్ఐ రమేష్ రెస్క్యూ ప్రక్రియ మొత్తాన్ని ఎస్పీ కి వివరించారు. జిల్లాలోని ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా శిక్షణను పొందిన డిడిఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని మరియు టీం తో పాటు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ లలో నుండి ముగ్గురిని ట్రైనింగ్ ఇవ్వటం జరిగింది.ఇట్టి ట్రైనింగ్ పొందినవారు విపత్కర పరిస్థితుల్లో అక్కడ ప్రజల సహకారం తో డి డి ఆర్ ఎఫ్ .బృందం వచ్చేవరకు ప్రజలని కపడం జరుగును అని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు. మొత్తం 82



మంది పోలీసు సిబ్బందిని ట్రైనింగ్ కు తీసుకోవటం జరిగింది. ముఖ్యంగా బంగల్ పేట్ చెరువు పరిసర ప్రాంతాలలో వరదలు సంభవించినప్పుడు ఈ పరిసర ప్రాంతాలలో నివసించే లోతట్టు ప్రజలను సంరక్షించడానికి ఈ బృందం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.రెస్క్యూ సమయంలో అవసరమయ్యే లైవ్ జాకెట్స్,లైఫ్ బాయ్ రింగ్స్,బోట్ పెడల్స్,రోప్స్ మరియు ఇతర సామాగ్రి మొత్తాన్ని ఈ బృందానికి సమకూర్చడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీన,ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, క్రిష్ణ డిడిఆర్ఎఫ్ ఇంచార్జి ఆర్ఐ రమేష్, ఎస్ఐ లు, సందీప్. ఆర్ఎస్ఐ లు,రెస్క్యూ టీమ్ మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సదస్సులు ప్రజలకు భరోసా కలిగిస్తున్నాయి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 19: నిర్మల్ జిల్లా లో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు గ్రామస్తులకు అద్భుత ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పరిష్కారాన్ని ఆశిస్తూ ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ప్రజలంతా గ్రామ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ సమస్యలు తెలియజేయాలని సూచించారు.కర్షల గుట్ట సర్వే నం.582లో ఉన్న భూ సమస్యలను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో, వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ సదస్సులో రైతులు సమర్పించిన ప్రతి దరఖాస్తుపై రసీదు ఇవ్వాలని, పూర్తి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే సర్వేయర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి భూ సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, శుభ్రత పట్ల నిరంతర శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వంటగది పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరీక్షించారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, ఇప్పటి నుంచే లక్ష్యాన్ని ఏర్పరచుకుని బోర్డు పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నట్టుగా ప్రజల్లో విశ్వాసం పెరిగేలా బోధన చేయాలనీ, వందశాతం హాజరు నమోదు కావాలన్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలు, యూనిఫాంలు, సైన్సు పరిజ్ఞానాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.పదవ తరగతి విద్యార్థులు అభిలాష్ (నెట్ బాల్), రమ్య (బేస్ బాల్) జాతీయ స్థాయిలో విశిష్ట ప్రదర్శన కనబరిచినందుకు వారిని కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఈఓ రామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా పిల్లుట్ల లింగయ్య నియామకం.




సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూన్ 19:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ జాతీయ ఉ పాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు గా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం తాళ్ల మర్కాపురానికి చెందిన పిల్లుట్ల లింగయ్యను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కులాలను ఏకం చేసి వారిని రాజకీయంగా ఎదుగుదలకు ప్రోత్సహించి నియోజకవర్గం లోని ప్రతి గ్రామ గ్రామాన మండల స్థాయిలో మరియు నియోజకవర్గ స్థాయిలో అన్ని ఎలక్షన్లలో పోటీ చేసేలా సిద్ధం చేయాలని ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారం దక్కిన కృషి చేయాలని పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగాలని కోరారు అనంతరం పిల్లుట్ల లింగయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించిన జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ అధ్యక్షులు అవ్వారి మల్లికార్జున్ మరియు పార్టీ నాయకులకు పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు పిల్లల మర్రి వెంకటేశ్వర్లు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## -అంగన్వాడిలో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి

## -పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి.





ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జూన్ 19:పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, పల్లె దవాఖానలో ఔషధ వివరాలను అడిగి తెలుసుకొని, పల్లె దవాఖానాలో బీపి చెక్ చేయించుకున్నారు. తనిఖీ సమయంలో ఏ.ఎన్.ఎం. సెలవులో ఉన్నారని ఆశాలు చెప్పగా, సెలవు విషయం డి.ఎం.హెచ్.ఓ. కు ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు టీకాలను సకాలంలో అందించాలని సూచించారు. దవాఖానాలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల అటెండెన్స్, స్టాఫ్ వివరాలను అడిగి తెలుసుకొని పిల్లలకు అందించే గుడ్లు, బాలామృతం స్టాక్ వివరాలను పరిశీలించారు. కోడి గుడ్ల నాణ్యత పరిశీలించి స్టాక్ తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేయాలని అన్నారు. పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సమయంలో ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, పల్లె దవాఖాన ఆశాలు సి.హెచ్. జానమ్మ, వి.కళావతి, అంగన్వాడీ టీచర్ ఎం. దుర్గమ్మ, ఆయా తిరుపతమ్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నాం: డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

## -గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన ఆర్టీసీ రూట్ లను ప్రతిపాదించాలి.

## -మహిళల ఉచిత బస్సు ప్రయాణం కొరకు ఆర్టీసీకు 6210 కోట్ల చెల్లింపు.

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జూన్ 19:ఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 1987 లో మొదలైన మధిర డిపో అంచెలంచెలుగా ఎదిగిందని అన్నారు. 1978 లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఊరికి ఒక బస్సు ఇంటికి ఒక దీపం అనే స్లోగన్ తో ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అన్నారు. ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, గత పాలకుల వివక్షను అధిగమిస్తూ నేడు ఆర్టీసీ బాగు పడుతుందని అన్నారు. సామాన్యులకు రవాణా సౌకర్యం కల్పించే వేదిక ఆర్టిసి మాత్రమేనని అన్నారు. 10 సంవత్సరాల గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయిందని, రవాణా శాఖ మంత్రివర్యులు చేసిన కృషి ఫలితంగా నేడు లాభాల బాట పట్టిందని అన్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఆర్టీసీ బస్సులలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 6210 కోట్ల రూపాయలను మహిళల బదులు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా మధిర పట్టణంలో ఆధునిక వసతులతో బస్టాండ్ నిర్మించేందుకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రవాణా శాఖ మంత్రికు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. డీజిల్ తో నడిచే బస్సుల నుంచి ఎలక్ట్రిక్ బస్సులకు క్రమ పద్ధతిలో ప్రభుత్వం మారుతుందని, మహిళా సంఘాల ద్వారా 600 ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు అద్దెకు అప్పగించి వారి ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మధిర పట్టణంలో భవిష్యత్తులో అవసరమైన నూతన బస్సులను ఇక్కడి డ్వాక్రా సంఘాల ద్వారా మాత్రమే కొనుగోలు చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన బస్సు రూట్ లను ప్రతిపాదించాలని అన్నారు.ఆర్టీసీ బస్సు స్టాండ్ లలో రూఫ్ టాప్ పై సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మధిర పట్టణంలో బస్టాండ్ రికార్డు సమయంలో పూర్తి చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. కార్యక్రమంలో రవాణ,




బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 1987 లో 4 బస్సులతో ప్రారంభమైన మధిర బస్ స్టాండ్ నేడు 70 బస్సుల స్థాయికి చేరిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అన్నారు. గత పాలకుల హయాంలో నూతన బస్సు కొనకుండా, ఆర్.టి.సి. ఆర్థికంగా చాలా నష్టపోయిందని అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు మరోసారి డిమాండ్ పెరిగిందని, నూతన బస్సులు మహిళా సంఘాల ద్వారా కోనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెల దాదాపు 300 కోట్ల రూపాయలు ఆర్టిసికు మహాలక్ష్మి పథకం క్రింద ప్రభుత్వం చెల్లిస్తున్నదని అన్నారు. ఆర్టీసీలో నూతన బస్సులు కొనుగోలు చేయడమే కాకుండా బస్టాండ్ వంటి సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్టిసి కార్మికుల కృషి ఫలితంగా ప్రతిరోజు లక్షల మంది గమ్యస్థానం చేరుకుంటున్నారని, ఖమ్మం జిల్లాలో రోజూ రెండు లక్షలకు పైగా ప్రజలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్నారని, వీరిలో లక్షా 32 వేల మంది మహిళలు ఉంటారని అన్నారు. గ్రామీణ ప్రజలకు లైఫ్ లైన్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అని, మధిర పట్టణంలో 10 ప్లాట్ ఫాం, వెయిటింగ్ రూమ్, టాయిలెట్స్ వంటి ఇతర సదుపాయాలతో బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.అనంతరం డిప్యూటి సీఎం, మంత్రులు బస్సులను ప్రారంభించి ప్రయాణికుల సీట్లలో కూర్చొనీ కొద్ది దూరం ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహరావు, కరీంనగర్ జోన్ టిజిఎస్ ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, ఆర్టీసీ ఇంజనీరింగ్ అసెట్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెరుకుపల్లి వెంకన్న, ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ అజ్మీరా సరిరాం, ఆర్టీసీ చీఫ్ సివిల్ ఇంజనీర్ జోగు భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## -4 విడతల్లో 5 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ.

## -ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా చర్యలు.



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి), జూన్ 19:ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్దిదారులు మేళ్ళచెరువు వెంకమ్మ, గరిక రాధ లతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



# జూన్ 21న పటాన్చెరులో అంతర్జాతీయ యోగా దినోత్సవం : పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, జూన్ 19 (భారత శక్తి): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21వ తేదీ శనివారం ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో భారీ స్థాయిలో యోగా దినోత్సవం వేడుకలు ఏర్పాటు చేస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో.. వివిధ శాఖల అధికారులు, యోగ నిర్వహణ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మైత్రి మైదానంలో. యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ అనే పదం పరమాత్మతో మనస్సు యొక్క అనుసంధానం ఫలితంగా పరిపూర్ణమైన సమస్థితిని లేదా మానసిక సమతుల్యతను



సూచిస్తుందని తెలిపారు. యోగ దినోత్సవం లో ప్రతి ఒక్కరి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలగా బొల్లారం ఉన్నత పాఠశాల :ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## -అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం



బొల్లారం, భారత శక్తి ప్రతినిధి, జూన్ 19 :శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలలో అదనపు తరగతులునిర్మించడంతోపాటు, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం బొల్లారం మున్సిపాలిటీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 37 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన అదనపు తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపాలిటీలో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు స్థానిక పరిశ్రమలలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వీరి పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో బొల్లారం జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ పాఠశాలలను ఆధునీకరించామని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించడంతోపాటు మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. 25 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో ప్రతి తరగతికి పెయింటింగ్, ఫ్లోరింగ్ తో పాటు రంగురంగుల బొమ్మలు, వివిధ శాస్త్రవేత్తల చిత్రాలు వేయించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ఆవరణలో గల క్రీడా ప్రాంగణాన్ని సైతం ఆధునికరిస్తున్నామని తెలిపారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, కోకో, కబడ్డీ కోర్టులను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్నత పాఠశాలలో 975 మంది, ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో పాఠశాలను మరింత అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో అరుణ, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బీబీపేట మండల బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 19: భారతీయ జనతా పార్టీ బీబీపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ కళ్యాణ మంటపంలో బీబీపేట మండల బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ మండల అధ్యక్షుడు అల్లం ప్రవీణ్ మండల నూతన బీజేపీ కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా నర్సాగౌని సంతోష్ గౌడ్, కందుకూరి స్వామి గౌడ్, పొన్నల మల్లేశం, చిన్న మల్లారెడ్డి, ఉప్పు నారాయణ, ధర్మగారి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా పిడుగు శ్రీనివాస్, దేవరాజ్ గౌడ్ కార్యదర్శులుగా చెన్నము సిద్ధరాంరెడ్డి, మెట్టు రవీందర్, దాకురి అమ్రేష్, బుర్రగారి రవీందర్, లింగాల వంశీ గౌడ్, కోశాధికారిగా మామిడాల రమేష్, యువ మోర్చా అధ్యక్షులుగా చింతకుంట్ల సంతోష్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులుగా లక్కర్స్ సంధ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బాల్ నర్సయ్య, కిషన్ మోర్చా అధ్యక్షులుగా ధర్మారెడ్డి, ఒబిసి మోర్చా



అధ్యక్షులుగా మహేందర్ లకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అనంతరం నూతన మండల కార్యవర్గాన్ని బూత్, మండల, జిల్లా నాయకులు సన్మానించడం జరిగింది.

# ఫుట్ పాత్ అక్రమణలు తొలగింపు..

## ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకారించాలి: ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జూన్ 19:నగరంలోని పలు కీలకమైన రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయం, పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు గురువారం తొలగించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. కమన్ బజార్, కస్బాబజార్, పాత బస్టాండు రోడ్డులో.. కిలోమీటర్ల మేర... ఫుట్ పాత్ ల మీద చిరు వ్యాపారాలు, వ్యాపార సముదాయాలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్ల వ్యాపారాలు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో పాటు







వాహనాలు పార్క్ చేస్తుండడంతో ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఇటీవల వ్యాపారులకు పలు సూచనలు చేశామని తెలిపారు.

నగరంలో పెరుగుతున్న రద్దీ దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి .. ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా స్దానిక వ్యాపారులు ట్రాఫిక్ పోలీసులకు సహకారించాలని సూచించారు.

# కుబేర వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా జి కళ్యాణ్, వైస్ చైర్మన్ షేక్ అహ్మద్ ప్రమాణస్వీకారం.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 19: నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో వ్యవసాయ మార్కెట్ కమిటీకి కొత్త కమిటీ బాధ్యతలు చేపట్టింది. ఈ సందర్భంగా జి. కళ్యాణ్ చైర్మన్‌గా, షేక్ అహ్మద్ వైస్ చైర్మన్‌గా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జి. కళ్యాణ్ మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించడం, మార్కెట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. అలాగే వైస్ చైర్మన్ షేక్ అహ్మద్ కూడా రైతులకు న్యాయమైన ధరలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం కొత్త కమిటీకి అభినందనలు తెలిపిన నాయకులు, స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.



# రూ.186 కోట్ల 60 లక్షల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 19: జిల్లాలో గత మూడు రోజులుగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో రూ. 186 కోట్ల. 60 లక్షల రూపాయలు, 24 మండలాలకు చెందిన రెండు లక్షల అరవై ఐదు వేల 156 మంది రైతుల ఖాతాలలో జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పథకం వల్ల జిల్లాలోని సన్న,చిన్న కారు రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. జిల్లాలు పంటలు సాగుచేసిన రైతులందరికీ రైతు భరోసా నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా రైతు భరోసానిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. వర్షాకాలం పంట పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కార్యక్రమంలో ఖరీఫ్ సీజన్ కు ఎకరాకు 6000 చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందజేసిన పెట్టుబడి సాయం డబ్బులతో రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్ పంటలు సాగు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.



# %PMEGP% పథకం కింద దేశవ్యాప్తంగా 11,480 మంది సేవారంగ లబ్దిదారులకు రూ.300 కోట్లకు పైగా మార్జిన్ సొమ్ము సబ్సిడీని పంపిణీ



న్యూఢిల్లీ, భారత శక్తి ప్రతినిధి, జూన్ 19:న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ కార్యాలయం నుంచి వర్చువల్ విధానం ద్వారా లబ్దిదారులకు సబ్సిడీని విడుదల చేసిన %ఖఎ×జ% ఛైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ "ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, %ూవీజు+ూ% పథకం ప్రతి గ్రామంలో ఉపాధి మరియు స్వావలంబన పునాదిని బలోపేతం చేసింది" అని %ఖఎ×జ% ఛైర్మన్ చెప్పారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (%PMEGP%) కింద దేశవ్యాప్తంగా 11,480 మంది సేవారంగ లబ్దిదారులకు ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్ (%KVIC%) జూన్ 17, 2025న వర్చువల్ విధానం ద్వారా 300 కోట్ల రూపాయల మార్జిన్ సొమ్ము సబ్సిడీని పంపిణీ చేసింది. ఈ రుణ వితరణ 906 కోట్ల రూపాయల రుణ మంజూరుకు వ్యతిరేకంగా జరిగింది. ఈ కార్యక్రమం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ కార్యాలయంలో జరిగింది. అక్కడి నుంచే %ఖఎ×జ% ఛైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ తన బృందంతో కలిసి వర్చువల్ మాధ్యమం ద్వారా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలకు సబ్సిడీని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో %ఖఎ×జ% సీఈఓ శ్రీమతి రూప్ రాశి, కేంద్ర కార్యాలయంలోని ఇతర సీనియర్ అధికారులు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ– ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో 'స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం' అనే దార్శనికతకు గుర్తింపు లభిస్తోందని మరియు %ూవీజు+ూ% పథకం దాని బలమైన పునాదిగా మారిందని అభిప్రాయపడ్డారు. ఈ పథకం కేవలం ఆర్థిక సహాయం అందించడానికే పరిమితం కాదని, లక్షలాది మంది యువత, మహిళలు మరియు చేతివృత్తుల వారిని స్వయంఉపాధి మరియు వ్యవస్థాపకతతో అనుసంధానించే ఒక సామాజిక ఉద్యమంగా కూడా మారిందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రతి గ్రామంలోనూ ఉపాధి మరియు స్వావలంబనను సృష్టించడంలో ఈ పథకం పాత్ర గణనీయంగా ఉంది. ఈ చెల్లింపు కార్యక్రమంలో దేశంలోని ఆరు జోన్‌లు చురుగ్గా పాల్గొన్నాయి. కేంద్ర జోన్ కింద, మొత్తం రూ. 218 కోట్ల రూపాయలు రుణం మంజూరు చేయబడిన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మరియు ఉత్తరాఖండ్‌లలో మొత్తం 2403 ప్రాజెక్టులకు రూ. 72 కోట్లు సబ్సిడీ పంపిణీ చేశారు. తూర్పు జోన్‌లో మంజూరు చేయబడిన రుణం మొత్తం దాదాపు రూ. 71 కోట్లు కాగా, బీహార్, ఝార?ండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ మరియు అండమాన్ మరియు నికోబార్ దీవులలోని 996 ప్రాజెక్టులకు రూ. 22 కోట్ల సబ్సిడీని పంపిణీ చేశారు. ఉత్తర భారత రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ మరియు కశ్మీర్, లడఖ్, రాజస్థాన్ మరియు కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్‌లకు మొత్తం 184 కోట్ల రూపాయలు రుణం మంజూరు చేయబడగా, మొత్తం 2713 ప్రాజెక్టులకు 61 కోట్ల రూపాయల సబ్సిడీ పంపిణీ చేశారు. ఈశాన్య ప్రాంతంలోని మొత్తం 81 ప్రాజెక్టులకు 2 కోట్ల రూపాయల సబ్సిడీ లభించింది. ఇందులో అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం మరియు త్రిపుర వంటి రాష్ట్రాలు ఉన్నాయి. దక్షిణ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ మరియు పుదుచ్చేరిలలో 4565 ప్రాజెక్టులకు 116 కోట్ల రూపాయల సబ్సిడీని పంపిణీ చేశారు. ఈ ప్రాజెక్టులకు 343 కోట్ల రూపాయలకు పైగా రుణాలు మంజూరు చేశారు. పశ్చిమ జోన్ రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ మరియు గోవాలలో మొత్తం 722 ప్రాజెక్టులకు 82 కోట్ల రూపాయల రుణ మంజూరుకు వ్యతిరేకంగా 26 కోట్ల రూపాయలకు పైగా సబ్సిడీ పంపిణీ చేయడం జరిగింది. ప్రారంభం నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (%PMEGP%) గ్రామీణ మరియు పట్టణ భారతదేశంలో వ్యవస్థాపకత మరియు స్వావలంబనకు పునాదిగా మారింది. ఈ పథకం కింద ఇప్పటివరకు మొత్తం 10,18,185 సూక్ష్మ సంస్థలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటికి భారత ప్రభుత్వం రూ. 73,348 కోట్ల రుణాలు మంజూరు చేసింది. దీనికి వ్యతిరేకంగా, లబ్దిదారులకు 27,166 కోట్ల రూపాయలకు మార్జిన్ సొమ్ము సబ్సిడీ అందించడం జరిగింది. ఇప్పటివరకు, దేశవ్యాప్తంగా 90,04,541 మందికి పైగా ఈ పథకం ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి పొందారు. ఇది దేశంలో అత్యంత ప్రభావవంతమైన స్వయం ఉపాధి పథకాలలో ఒకటిగా నిలిచింది. ఈ కార్యక్రమం స్వయం ఉపాధిని ప్రోత్సహించడమే కాకుండా, ప్రధానమంత్రి స్వావలంబన భారతదేశం అనే తీర్మానాన్ని సైతం గుర్తిస్తుంది.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

రుద్రంగి, జూన్ 19 (భారత శక్తి) : కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం స్థానిక ఇందిర చౌక్ కూడలిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల మధ్యన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను ఆచరణలో పెట్టడానికి రాహుల్ గాంధీ ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ గారి సారథ్యంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడటం కాయమని అన్నారు. కార్యదర్శి గడ్డం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం గంగ నర్సయ్య,కొమిరే శంకర్,బాపు రావు,ససుగుల గంగాధర్,వడ్ల నారాయణ,దయాల శ్రీను, ధర్నా మల్లెశం,నర్సారెడ్డి,అభిలాష్,గంగా మల్లయ్య,ఇప్ప నరేష్,బాండ్ల శ్రీను, యాదయ్య, వినయ్, తిరుపతి,గణేష్,గండి అశోక్,అట్టేపెల్లి మల్లేశం, అరవింద్,సాయి ,భాస్కర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.



# యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం..!!

## -కడప నగర పాలక సంస్థ కమీషనర్ మనోజ్ రెడ్డి






కడప, జూన్ 19(భారత శక్తి) : మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే.. ఇంటిల్లిపాదికీ యోగానందం, ఆరోగ్య భాగ్యం సొంతం అవుతుందని కడప నగర పాలక సంస్థ కమీషనర్ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు.యోగాంధ్ర మసోత్సవాల్లో భాగంగా... గురువారం ఉదయం కడప స్టేట్ గెస్ట్ హౌస్ ఎదుట మీడియా మిత్రులతో కడప నగరపాలక సంస్థ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫ్యామిలీ యోగా" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలో ప్రత్యేకించి మీడియా మిత్రుల "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్ తో నిర్వహించిన కార్యక్రమం మీడియా మిత్రుల్లో నూతనోత్సాహం నింపిందన్నారు. కార్యక్రమానికి ఒక్కో కుటుంబానికి చెందిన పిల్లలు, తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ మొదలైన మూడు కెరగిరీలకు చెందిన వారు హాజరై యోగాసనాలు వేయడం.. గర్వించదగ్గ విషయం అన్నారు. అలాగే వారికి యోగాపై అవగాహన, యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. అవగాహన కల్పించడం జరిగిందన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న యోగా కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

అంతకుముందు యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో.. ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు.

ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డీఐ పిఆర్వో పద్మజ, కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, జిల్లాకు చెందిన అన్ని మీడియా మిత్రుల కుటుంబాలు సభ్యులు, పలువురు ఉద్యోగులు, ఎన్జీవో ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించి జీవాలను సంరక్షించాలి:జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి.





రాజన్న సిరిసిల్ల,జూన్ 19 (భారత శక్తి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన రెండు గోశాలలోని కోడెలను నూతనంగా ఎంపిక చేసిన సిబ్బంది వాటిని నిత్యం పర్యవేక్షిస్తూ సంరక్షించాలని జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి సూచించారు. వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాల, ఆలయానికి సమీపంలోని కట్టకింద గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వారిలో నుంచి పలువురిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ గురువారం అవగాహన కల్పించారు. అనంతరం ఆయా గోశాలలో నియామకమైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కోడెలు, ఆవుల సంరక్షణపై వివరించారు. ప్రతి రోజు జీవాలకు పచ్చి గడ్డి, ఎండు గడ్డి, దాణా మూడు సార్లు ఇవ్వాల్సి ఉంటుందని, వాటికి నిత్యం పరిశుభ్రమైన నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. జీవాలు ఉండే పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అలాగే వాటి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ గోశాలలోని పశువైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. గోశాలలో పశువైద్యాధికారి, సహాయకులు, అటెండర్ తదితరు అందుబాటులో ఉంటారని వెల్లడించారు గోశాలలోని జీవాలకు సీజనల్ గా అన్ని టీకాలు వేసేలా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది బాధ్యతగా తమ విధులు నిర్వర్తించి జీవాలను సంరక్షించాలని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం జోడేద్దులా పరిగెడుతున్నాయి:మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## -అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు.

## -ఇందిరమ్మ ఇండ్లు నిరంతరం ప్రక్రియ.

## -భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం.



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూన్19:తెలంగాణ రాష్ట్రములో అభివృద్ధి, సంక్షేమం జోడేద్దులా పరిగెడుతున్నాయని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మోతె మండలం విభళాపురం గ్రామం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి లతో కలిసి రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడినదని ఆర్థిక సమస్యలు ఎదురైనా ప్రజలకి సొంత ఇంటి కల నేరవేర్చాలని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరంకి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చెసామని, రాబోయే రోజుల్లో మొత్తం 20 లక్షల ఇండ్లు నిర్మించి వచ్చే ఎన్నికల నాటికి ఇండ్లు లేని వారు లేకుండా చేసేందుకు ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మిస్తుందని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.విభళాపురం గ్రామం లో 146 ఇండ్లు మంజూరు చేయగా 74 ఇండ్ల పనులు మొదలు పెట్టి వివిధ దశలలో కొనసాగుతున్నాయని మిగిలిన వారు కుడా త్వరగా పనులు మొదలు పెట్టాలని, ఇందిరమ్మ ఇల్లు పేదవాడికి ఉపయోగ పడేలా ఒక వంట గది, ఒక టాయిలెట్ లతో కలిపి 400-600 చదరపు అడుగుల్లో నిర్మించాలని సూచించారు.బేస్ మెంట్ పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ లెవల్ వరకు గోడలు పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ పూర్తి అవ్వగానే 2 లక్షలు, మొత్తం ఇల్లు పూర్తి అయి గృహ ప్రవేశం చేసే నాటికి 1 లక్ష రూపాయలు మొత్తం 5 లక్షలు నాలుగు విడతలుగా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు.ఇది ఆరంభం మాత్రమే అని ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందని ఎవరికీ ఇల్లు రాలేదని అభద్రతకి గురి కాకుండా ఉండాలని సూచించారు.జంపాల పద్మ, జానమ్మ స్లాబ్ లెవల్ గోడలు పూర్తి అయిన ఇండ్లను మంత్రి పరిశీలించి ,రెండు విడతలలో రెండు లక్షలు వచ్చినాయా అని అడగగా ఒక లక్ష వచ్చాయి మరో లక్ష కొరకు ఆన్లైన్ చేశామని సోమవారం లోపు మంజూరు అవుతాయాని అధికారులు మంత్రికి వివరించారు. బెస్ మెంట్ పూర్తి అయినా మాద బిక్షమామ్మ ఇంటిని పరిశీలించి లక్ష రూపాయలు వచ్చాయా అని అడగగా హ వచ్చాయి సార్ అని తెలిపారు. అలాగే స్లాబ్ పూర్తి అయినా పనస శ్రీలత ఇంటిని పరిశీలించి 4 లక్షలు వచ్చాయా అని అడగగా వచ్చాయి సార్ అని సంతోషంగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక నాణ్యతతో సరఫరా చేయాలని ఇసుకను దుర్వినియోగం చేయకూడదని సూచించారు.గత పాలకులు పదేండ్లు ఒక్క ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వకుండా కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకొని పదేండ్ల కాలంలో 8.19 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తే మీరు ఎన్నుకున్న ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పనులు కొనసాగిస్తూ ప్రతి నెల అసలు కొంచెం వడ్డీ కలిపి 6500 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామని తెలిపారు.గత పాలకులు అహంకారంతో ధరణి పేరుతొ సామాన్య రైతాంగాన్ని ఇబ్బంది పెట్టడంతో ప్రజలు వారిని, ధరణి ని బంగాళఖాతంలో కలిపారని అన్నారు. ధరణి అనే దరిద్రాన్ని తొలిగించుకొని భూ భారతి చట్టం 2025 రైతులకి చుట్టంగా, భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం లభించేలా నిపుణులు,అధికారులు, ప్రజల సూచనలతో రూపొందించటం జరిగిందని తెలిపారు.

భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవిన్యూ సదస్సుల ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అధికారులే ప్రజల వద్దకి వచ్చి సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 20 వరకు వస్తున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి సమస్య కి పరిష్కారం చూపటం జరుగుతుందని వచ్చే ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు కూడ రైతు కుటుంబాల నుండి వచ్చినవారు ఉన్నారని, అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి రైతులు ఇబంది పడకుండా పారదర్శకంగా చట్టం అమలుచేయాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ప్రజల కొరకు సంక్షేమ పనులు ఒక్కోకిటి అమలు చేసుకుంటూ వెళ్తున్నామని ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడుతుందని ఇప్పటికే 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా, 500 రూపాయలకే గ్యాస్, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు వైద్య సేవలు, సన్న బియ్యం పంపిణి, సన్న వడ్లకి 500 బోనస్, 40 శాతం డైట్ ఛార్జిల పెంపు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జిల పెంపు, 200 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా కింద సాగుకి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12,000 చొప్పున 4 లేదా 5 రోజులలో అందరికి అకౌంట్ లో పడతాయని తెలిపారు. పేదవారికి ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు ఒక్కోక్కిటి అమలు పర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రజలందరూ మంచిని మంచిగా తీసుకోవాలని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వాన్ని కి ప్రజల మద్దతు, ఆశీస్సులు ఉండాలని కోరినారు.కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారీగా విభళాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చాలా 146 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నేడు సుమారుగా ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టిన 74 మంది ఇంటి లబ్ధిదారుల కుటుంబాలకు బట్టలు పెట్టినందుకు ప్రజలందరి తరుపున మంత్రి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో వేణు మాధవ రావు, హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, హౌసింగ్ ఏ ఈ నాగ రత్నమ్మ ,కార్యదర్శి సురేష్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జంగంపల్లి గ్రామంలో తన స్వంత నిధులతో చేసిన పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 19: కామారెడ్డి జిల్లా కేంద్రంలో జంగంపల్లి గ్రామంలో వివిధ కుల సంఘాల ఆహ్వానం మేరకు తన స్వంత నిధులతో చేసిన పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు.

# తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల ఉచిత ట్రిప్పులు

## -ప్రారంభించిన అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి



తిరుపతి జిల్లా ప్రతినిధి, జూన్ 19 (భారత శక్తి ) : తిరుమలలో భక్తులను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసును అందుబాటులోకి తీసుకొచ్చినట్లు టీటీడీ అదనపు ఈవో శ్రీ సి. హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఉదయం ఆర్టీసీ బస్సుల ఉచిత ట్రిప్పులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన తిరుమలలో ప్రైవేట్ వాహనాలు భక్తుల నుండి వసూలు చేస్తున్న అధిక ఛార్జీలను అరికట్టడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ అధికారులు త్వరితగతిన బస్సులను ఉచితంగా తిప్పేందుకు ముందుకు రావడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఈ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని చెప్పారు.ఈ ఉచిత ట్రిప్పుల ద్వారా భక్తులకు, ఆర్టీసీకి అదనపు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే టీటీడీ శ్రీవారి ధర్మ రథాల ద్వారా తిరుమలలో ప్రతిరోజూ 300 ట్రిప్పులను తిప్పుతోందని చెప్పారు.

ఆర్టీసీ బస్సులు తోడవ్వడంతో అదనంగా 80 ట్రిప్పులు తిప్పేందుకు అవకాశం ఏర్పడిందని తెలిపారు. ప్రతి రెండు నిమిషాలకు బస్సులు అందుబాటులోకి రావడంతో ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతమవ్వడంతో పాటు బహుముఖ ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు.భక్తులు బస్టాండ్ వద్దకు రాకుండా తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఈ ఆర్టీసీ బస్సులను ఎక్కడం ద్వారా నేరుగా తిరుపతికి వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. తిరుమలలో ఏ ప్రాంతంలో బస్సు ఎక్కినా తిరుమల నుండి తిరుపతికి మాత్రమే ఛార్జీలు ఉంటాయని, ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా ఉచితంగా ఈ సర్వీసులను భక్తులు వినియోగించుకోవాలని ఆయన భక్తులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పైడి చంద్రశేఖర్, టీటీడీ ట్రాన్స్ పోర్ట్ జీఎం శ్రీ శేషారెడ్డి, డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీ వెంకటరావు, డిప్యూటీ సీటీఎం శ్రీ విశ్వనాథ్, డిప్యూటీ సీఎంఈ, శ్రీ బాలాజీ, అలిపిరి డిపో మేనేజర్ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ సందర్శించిన కలెక్టర్ ప్రావిణ్య

సంగారెడ్డి, భారత్ శక్తి ప్రతినిధి, జూన్ 19:సంగారెడ్డి మునిసిపాలిటి లో 100 రోజుల కార్యాచరణ లో బాగంగా 18వ రోజు గురువారం మార్కెట్ జరిగే ప్రాంతంలో మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ ని జిల్లా కలెక్టర్ సందర్శించారు .స్వయం సహాయక బృంద సభ్యులు, స్ట్రీట్ వెండార్స్ వారి యొక్క ఫుడ్ ప్రొడక్ట్స్ స్వయంగా చూసి అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) శ్రీ చంద్రశేఖర్ ,మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి మెప్మా పిడి గీత , బి ఎం సి ,మునిసిపల్ మేనేజర్, టిఎంసి , వార్డ్ ఆఫీసర్స్ , మునిసిపల్ శానిటేషన్ జవాన్ లు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు..



# మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై సాయన్న..



రుద్రూర్, జూన్ 19 (భారత శక్తి): రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనకై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ, సదస్సు, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయన్న మాట్లాడుతూ..యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంపై పోలీస్ శాఖకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# హాస్య నటుడే రాజైతే..!

## ("సాహిత్య కళా విభూషణ"స్వర్ణ నంది పురస్కార గ్రహీత చౌదూరి నరసింహారావు పత్రికారచయిత, సామాజిక విశ్లేషకులు)





తెనాలి రామకృష్ణుడు, బీర్బల్, నస్రుద్దీన్, బస్టర్ కీటన్, ఎవరంటే ఠకీమని చెప్పగలం. కాని వారి వారి కాలంలోని ఏలికలు ఎవరంటే మాత్రం తలగోక్కోవాల్సిందే! "కారే రాజులు రాజ్యముల్ కలుగవే గర్వోన్నతిన్ పొందరే వారేరీ..!" అని వేడుకోవాల్సి ఉంటుంది మరి. నువ్వు నాకు అదనంగా ఏమిస్తావు? నేను నిన్నే ఎందుకు? పెళ్లాడాలని అమ్మాయి అడిగితే, "నవ్విస్తానన్నాడట!" ఆ ప్రేమికుడు. అతన్ని ఆ అమ్మాయి పెళ్ళాడిందో లేదో తెలియదు గాని, జీవితాంతం నవ్వుతూ బతకగలిగితే అంతకన్నా ఎవరికైనా మరేం కావాలి? "నవ్వవు జంతువుల్ నరుడు నవ్వును.." అంటాడు జాషువా 'నవ్వుతూ బతకాలిరా! తమ్ముడూ నవ్వుతూ చావాలిరా! అని కోరుకోనిది ఎవరు? నవ్వితే కడుపు ఉబ్బుతుంది. ఒక్కొక్కసారి పొట్ట చెక్కలయ్యేటట్టు నవ్వుతాం! నవ్వు విషయంలో ఇహ చాల్లే.. అనే మాట రాదు.. తలుచుకొని.. తలుచుకొని నవ్వుతాం! ఇది చాలదు? జీవితానికి మణులూ, మాన్యాలూ కావాలా..? వాటిని ఏం చేసుకుంటాం?

:: అంతా నటించే వాళ్లే..!

తూర్పు ఐరోపాలో నల్ల సముద్రం అంచున 'ఉక్రెయిన్' అని ఒక దేశం ఉంది. ఆ మధ్య ఆ దేశంలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో అతిరథ మహారథ వీర శూర దేశాధ్యక్షుడు పెత్రో పొరోషెంకో ను ప్రజలు చిత్తుగా ఓడించారు. టీ.వీ. హాస్య నటుడు (కమెడియన్) వొలొదిమీర్ జిలెనిష్కీ 73 శాతం ఓట్లతో ఘనవిజయం సాధించాడు. ఇదేంటి? నేనే కమెడియన్ అనుకుంటే నన్ను మించిన కమెడి చేశారేంటి? ఈ జనం. అని, కావలసినంత విస్తు పోయి, బోలేడు బోలెడు ఆశ్చర్యపోయి, తనను తాను గిల్లి చూసుకొని, "కలయో వైష్ణవ మాయో.." అని, కాసేపు సందిగ్ధపడి, అంతలోనే తేరుకొని, నిజవేునని తెలుసుకొని, "నన్ను ఎన్నుకున్నందుకు మీకు ధన్యవాదాలు. మిమ్మల్ని ఏమాత్రం నిరాశ పరచను." అని, దేశ ప్రజలకు జలవిష్కి దేశ ప్రజలకు తొలి సందేశాన్ని ఇచ్చాడు. నిజమైన హామీనే ఇచ్చాడు అతడు. సినిమాల్లో, టీ.వీ. సీరియల్ లో అతడు జనాన్ని ఏనాడు నిరాశ పరచలేదు. మన సార్లలా కాదు. చెప్పిందే చేస్తాడు. చెప్పనివీ చేసి చూపిస్తాడు. ఆసక్తి కలిగిన వారు ఆయన యూట్యూబ్లో చూసి తెలుసుకోవచ్చు. పదవిలోకి వచ్చాక కూడా నటిస్తారా? అని ఓ విలేకరి అడిగితే, చిరునవ్వుతో.. నటించనిది ఎవరు? చెప్పండి. నేను నటిస్తానని నర్మగర్భంగా సమాధానం ఇచ్చాడట! పదవిలో నటిస్తాడో పదవిలో ఉండి (మన సీనియర్ ఎన్టియార్ గారి) లాగా సినిమాల్లో నటిస్తాడో సెలవియ్యలేదు. కానీ అంతా నటించే వాళ్లే అనే సత్యం మాత్రం చక్కగా చెప్పాడు. కలకాలం చల్లగా ఉండదగినవాడు సత్యాలు చెప్పేవారు ఎవరుంటారు? చెప్పండి. అలా చెప్పి జిలెనిష్కీలా గెలవగలరా? ఈ ప్రపంచాన్ని నానావిధ వంశాలు పరిపాలించాయి కదా! మన దేశాన్ని బానిస వంశస్థులు కూడా పరిపాలించారు. కానీ ఏ దేశాన్ని ఇప్పటిదాకా ఓ కమెడియన్ (హాస్య నటుడు) పరిపాలించిన దాఖలాలు లేవనే చెప్పాలి. కానీ తూర్పు ఐరోపాలో మాత్రం జిలెనిష్కీ రూపంలో ఆపొద్దు పొడిచిందనే చెప్పవచ్చు.

:: కమెడియన్ రాజైతే ఆ మజాయే వేరు::

ఋషి కాని వాడు రాజు కాజాలడు అన్నారు పెద్దలు. ఆ భావన దేహం నిండా నిండి ఋషులు రాజులూ, రాజులు ఋషులూ , రాజ ఋషులూ, రుషి రాజులూ అవుతున్నారు. (రూపబభేదాలను పట్టించుకోవాల్సిన పనిలేదని ధర్మశాస్త్రం చెబుతుంది.) కానీ హాస్యగాళ్లూ, కమెడియన్లూ, జగ్లర్లూ రాజ్యం చేస్తే అదో అద్భుత లోకంలా విలసిల్లుతుందని మాత్రం ఘంటాపథంగా చెప్పగలం. ఆ ఆలోచనే సుందరంగా ఆనందంగా అగుపిస్తుంది. "ఏమిస్తావంటే? నవ్విస్తానని చెబుతారుగా.. కనీసం! కామెడీ చేసిన, చేస్తున్న ప్రభువులు కోకొల్లలు. తాము చేసే కామెడీ సరిపోవట్లేదనుకుంటే బీర్బల్ లాంటి, తెనాలి రామకృష్ణుడు లాంటి కమెడియన్లను నియమించి, ఆనందింపజేసిన రారాజులకు కొదువే లేదు. అంతేగాని నేరుగా కమెడియన్ ప్రభువైపోతే ఆ మజాయే వేరప్పా! "పేరయ్య గారెల్లి రాజంటా పేరెల్లి సరసనా రాణంటా" అని పాడుకోవచ్చు. అంటాం గానీ మన దగ్గర మాత్రం హాస్య పాత్రలు లేని ప్రభుత్వాలు ఏమైనా ఉన్నాయా చెప్పండి. ఉంటే కార్టూన్స్, హాస్య రచయితలు బతికి బట్టకట్టేవారా? వాళ్లు ఎవరినేది? స్థల కాలాలను బట్టి మీరే ఊహించుకోవాలి. ఒకప్పుడు రాజ్ నారాయణ్ (గుర్తున్నాడా జనతా పార్టీ), లాలు ప్రసాద్ యాదవ్ (గడ్డి కుంభకోణం) అలా పరంపర కొనసాగుతూనే ఉంది. లేకుంటే పాలన దేశం నిస్సారమైపోయేది. వేదనాభరితమైపోయేది. ఇక మన తెలుగు రాష్ట్రానికి వస్తే, టంగుటూరి అంజయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి మీద ఎన్నో జోకులు వినపడేవి. వారి మాటలే హాస్యభరితంగా ఉండేవి. ఇప్పటికీ ప్రజల నాలుకల మీద వారి హాస్యక్తులు తొణకిస లాడుతూనే ఉంటాయి.

:: కమెడియన్లు వర్ధిల్లాలి::

కామెడీ ప్రభుత్వం పై కామెడీ కథలు కూడా మన సాహిత్యంలో నిండా ఉన్నాయి. పరిపాలనలో హాస్యం తగ్గితే కష్టం. నవ్వులాట లేకపోతే వ్యవహారం సీరియస్ గా మారుతుంది. జనం సీరియస్ విషయాల గురించి సీరియల్ గానే అడుగుతారు. "మడిశన్నాక కూసింత కలాపోసణ ఉండాల" అన్నట్లు సర్కారులకు ఉండాలి. లేకుంటే కష్టమైపోతుంది. కమెడియన్లు ఉండాలి. ఇంత పెద్ద దేశం మనది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. కనుక మరెంతోమంది కమెడియన్లు మన దగ్గర వర్ధిల్లాలి. ఒక ఉక్రెయిన్ లో మాత్రమే ఎందుక? అమెరికాలో ఎలాగూ (డోనాల్డ్ ట్రంప్) ఉన్నాడనుకోండి. కులాలకు, మతాలకు, మహిళలకు లెక్కలు వేసి మరీ ప్రాతినిథ్యం కల్పిస్తున్నట్లుగానే, మన దగ్గర కూడా కమెడియన్లకు తగిన ప్రాధాన్యతనివ్వాలి. అలా చేస్తే వారి గెలుపు గ్యారెంటీ..! మానిఫెస్టోలను సైతం కమెడియన్లతో రాయిస్తే మంచిది. ఇంతకన్నా హాస్య భరితంగా తయారుచేస్తే లక్ష కాపీలు గ్యారంటీగా అమ్ముడుపోతాయి. ఎవరి షోలు వాళ్లే ఏర్పాటు చేసుకొని బాగా రక్తి కట్టిస్తారు జనాలను లారీల్లో తోలుకొచ్చే పని ఉండదు. కమెడియన్ల షో అంటేనే జనాలు తండోపతండాలుగా విరగబడి వస్తారు. కాని సీరియస్ మొఖాలను ఎవరు చూస్తారు? జనం వచ్చాక కమెడియన్ షో ఎంత దాకా ఉంటుందో, అంతసేపే సభలో జనం కూర్చుంటారు. అంతేకాదు. గెలిచాక కమెడియన్స్ ఏమేం చేస్తారో జనానికి స్పష్టంగా తెలిసే ఉంటుంది. కనుక ఎంత ఆశ పెట్టుకోవాలో అంతే ఆశ పెట్టుకుంటారు. పదే పదే ఫిర్యాదులు ఉండవు. నిజమే కమీడియన్స్ తామెంత కష్టపడినా సరే తమ ప్రేక్షకులను మాత్రం నిరాశపరచరు. ఇది చాలదా! అందుకే కమెడియన్లు వర్ధిల్లాలంటాను.

# ఓట్లేసి గెలిపిస్తే.. కోట్ల స్థలం కొట్టేస్తారా...?

## -ఎమ్మెల్యే ప్రణాళిక.. అన్న కొడుకు అమలు...

## - మియాం మీయాంతో సమర్థవంతంగా పనిచేసిన పోలీసులు బలి?

## -నాడు అన్న సోదరులు... నేడు అబ్బా కొడుకులు...

## -వృద్ధ వితంతు మహిళ శాపనార్థం తప్పదు





తిరుపతి/విజయవాడ(భారతశక్తి క్రైమ్ కరెస్పాండంట్) జూన్ 19: రూపాయి రూపాయి కూడా పెట్టి.. పియ్య పిండాకూడు తిని.. నాడు వేలకు కొన్న స్థలం నేడు కోట్లకు విలువ పెరగడంతో నాయకుల కన్ను పడింది. ఉపాధ్యాయ నగర్ మారస సరోవర్ ప్రీమియర్ స్టార్ హోటల్ సమీపంలో వాస్తు ప్రకారం అన్ని రకాలుగా మంచి బిజినెస్ ఏరియాలో ఉన్న 300 అంకణాల స్థలంపై గతంలో అన్న సోదరులు.. నేడు అబ్బా కొడుకుల కన్ను పడి కొట్టేయాలని తెర వెనుక మంతనాలు జరిపి అమాయక దళితులను అడ్డుపెట్టి పెద్ద ప్రణాళిక రూపొందించి అమలు చేసే ప్రయత్నం చేశారు. అంతే ఆవేశంగా బాగా భక్షించే అలవాటు పడ్డ రక్షక బటులకు అధిక మొత్తంలో మామూళ్లు ఇచ్చి వారిచే సమర్థవంతంగా పనిచేయించి తన ఇంట్లో గోప్యంగా నివసిస్తున్న 80 ఏళ్ల వృద్ధ వితంతు మహిళ రుద్రరాజు సంపూర్ణమ్మను దౌర్జన్యంగా బయటకు నెట్టి, సీసీ కెమెరాలు పగలగొట్టి, ఇల్లు ధ్వంసం చేసి, పది లక్షలకు పైగా నష్టం కలిగించి వారిని వీధుల పాలు చేసిన సంఘటన పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి మహానగరంలో పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో శ్రీవారి పాదాల చెంత జరిగింది. వితంతు వృద్ధ మహిళ సంపూర్ణమ్మ మాటల్లో పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..నాయనలారా మీ అవ్వను ఆదుకోండి. నేను 1981లో తిరుపతి అర్బన్ మండలం అక్కారం పల్లి గ్రామ లెక్కదాఖలా సర్వే నంబర్ 11/2బి2 లో 150 అంకణములు, 12.50 సెంట్లు భూమిని కొనుగోలు చేశాను. దాని విలువ దిన దినానికి పెరిగి నేడు కోట్లకు పడగలెత్తింది. నాడు అన్నా సోదరులు.. నేడు అబ్బా కొడుకులు... కొట్టేయాలని విశ్వ ప్రయత్నం చేశారు. నన్ను మానసికంగా హింసించి మనోవేదనకు గురి చేశారు. దేవుని నమ్ముకున్న నాకు ఆ భగవంతుడే కాపాడాడు. రెండేళ్లుగా నేను నా చిన్న కూతురు నీరజ నా అల్లుడు సుకుమార్ రాజు ఆ స్థలంలో కాపురం ఉండగా గత నెల 22న అలిపిరి ఎస్సై లోకేష్ కుమార్ తన అల్లుడు కూతుర్ని స్టేషన్కు రమ్మని, నా కూతురును స్టేషన్లో ఉంచి నా అల్లుడ్ని నేను నివాసం ఉంటున్న స్థలంకి తీసుకు వచ్చి క్షుణ్ణంగా పరిశీలించి నగరమంతా తిప్పి సాయంత్రం గా దొంగతనం కేసు ఉందని రిమాండ్ కు పంపారు. 23న తిమ్మి నాయుడుపాలెం చెందిన తెలుగుదేశం పార్టీ చోటా నాయకుల వెంకటరత్నం, విజయ్ లతోపాటు జవహర్ బాబు, చెన్నయ్య, జాన్ డబ్ల్యు పాలస్తీన్, జూలీ హెలినా, హేమా హెప్సిబా, సికే లీనా వినోలియా,న్యాయవాది బోకం రమేష్, తిమ్మినాయుడు పాలెం కు చెందిన వెంకటరత్నం కొడుకు పుతిన్, లోకేష్, ప్రశాంత్, చిత్తూరుకు చెందిన రౌడీ మూకల కొందరు ఏపీ 39ఎన్జె 3405 కారు, ఏపీ 39 టిఎఫ్ 0700 ఆటోలో వచ్చి దౌర్జన్యంగా నన్ను నా కూతుర్ని నానా దుర్భాషలాడి సీసీ కెమెరాలను ధ్వంసం చేసి, ఇల్లు చెట్లను కూల్చేసి వీధులపాలు చేశారు. పోలీసులు పట్టించుకోకపోగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తనకు కొంతమేర ఉపశమనం కలిగింది. అయినా ఆ దౌర్జన్యకారులు హింసాత్మక, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూనే ఉన్నారు. నాకు అన్యాయం చేసిన వారు సర్వ నాశనమైపోతారు. నా శాపనార్థాలు తప్పక ఫలిస్తాయి. నా స్నేహితురాలు దొమ్మరాజు లక్ష్మమ్మను పొట్టన పెట్టుకున్నారు. ఉన్నతాధికారులు, రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులే తనను కాపాడుతారని నమ్మకంతో విశ్వసిస్తున్నాను. నా మానసిక క్షోభ నన్ను ఇబ్బందులకు గురి చేసిన వారికి తప్పదని భావిస్తున్నాను.

# నిరుపేద కుటుంబానికి అండగా జగ్గారెడ్డి

## క్యాన్సర్ బాధితునికి10 లక్షల ఆర్థిక సాయం అందజేత



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 19:రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా క్యాన్సర్ పేషెంట్ కి 10 లక్షల ఆర్థిక సాయం కాంగ్రెస్ టిపిసిసి వర్కింగ్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అందజేశారు. సంగారెడ్డి నియోజకవర్గం తాళ్లపల్లి గ్రామానికి చెందిన హరి ప్రసాద్ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్నారు. పేద కుటుంబం కావడం వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న జగ్గారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 10 లక్షల ఆర్థిక సాయం చేశారు.

# 11 లక్షల విలువ గల 8 తులాల బంగారం,250 గ్రా.వెండి, 2.20 లక్షల విలువ గల బైక్, 60 వేల విలువ గల మూడు సెల్ ఫోన్స్ సీజ్

## -నలుగురు నిందితులు అరెస్ట్ అందులో ఇద్దరు మైనర్లు

## -వివరాలను వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూన్ 19:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మీడియాతో మాట్లాడుతూ కోదాడ పట్టణంలో 11 లక్షల విలువ గల 8 తులాల బంగారం,250 గ్రా.వెండి, 2.20 లక్షల విలువ గల బైక్, 60 వేల విలువ గల మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేసి నలుగురు



నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు కోదాడ పట్టణంలో 4 కేసులు, మునగాల 1 కేసు, నల్గొండ జిల్లాలో నిడమానూరు పోలీస్ స్టేషన్ నందు కేసు, వేములపల్లి పి ఎస్ 1 కేసు డిటెక్ట్ చేసి స్వాదినం చేసుకోవడం జరిగినదన్నారు.కోదాడ పట్టణంలో దొంగతనం కేసులో వచ్చిన నగదుతో ఖరీదైన బైక్ కొనుగోలు చేసిన ఏ1 ఫణి చెంద్ పై ఉమ్మడి జిల్లాలో 17 దొంగతనం కేసులు ఉన్నాయని వెల్లడించారు. నిందితుల వివరాలు -ఏ1 ఇటికాల ఫణి చంద్, వయస్సు 19 సం.లు, కూలి పని, నివాసం: హుజూర్ నగర్, ప్రస్తుతం కోదాడ టౌన్.ఏ2 చేకూరి నాగేంద్రబాబు 25 సంవత్సరాలు వృత్తి ఎలక్ట్రిషన్ నివాసము కోదాడ టౌన్.ఏ3 మరియు ఏ4 మైనర్ లుఐనందున పేర్లు వెల్లడించలేదురాత్రిపూట తాళం వేసి ఉన్న ఇండ్లని టార్గెట్ చేసి ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి విలువైన బంగారు వెండి ఆభరణములు దొంగలించుకు వెళ్తూ, ఒంటరిగా ఉన్న వృద్ధులను, ఒంటరిగా వాహనంపై ప్రయాణిస్తున్న మహిళలను టార్గెట్ చేసి మహిళలపై గల బంగారు ఆభరణాలు లాక్కొని చైన్ స్నాచింగ్ చేస్తున్నారు. గత నెలలో కోదాడ పట్టణంలో ఒంటరిగా ఉన్న మహిళ వద్ద చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారు. అలాగే మునగాల పరిధిలో చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారు, కోదాడ ఇన్స్పెక్టర్, మునగాల ఇన్స్పెక్టర్ అధ్వర్యంలో కేసులు దర్యాప్తు చేసినారు. ఇవి రెండు కూడా ఖరీదైన కెటిఎమ్ బైక్ పై చేసినట్లు గుర్తించామన్నారు. పోలీసు ప్రయత్నాలు చేస్తుండగా నమ్మదగిన సమాచారం పై కోదాడ, హుజూర్ నగర్ పట్టణాలకు చెందిన 4 గురు నిందితులను కోదాడ లో కోదాడ పట్టణ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకోవడం జరిగినది. వారిని విచారించగా దొంగతనాలకు పాల్పడుతునట్లు ఒప్పుకున్నారు. ఇందులో ఇద్దరు మైనర్ బాలురు ఉండడంతో జూవెనల్ కోర్టుకు హాజరు పరుస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్, ఏఎస్ఐ హనుమ నాయక్, పోలీసు సిబ్బంది. కేసు చేదనలో బాగా పని చేసిన సిబ్బందిని ఎస్పి అభినందించి రివార్డ్ లు అందించారు.

# ఎస్సీ వెల్ఫేర్ డిడి అఖిలేష్ రెడ్డి ని కలిసిన గిరిజన సంఘ నాయకులు




సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 19:ఎస్సీ ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల 2023-24, 2024-25, బకాయిలు రూ. 154 కోట్లను విడుదల చేయాలని గురువారం నాడు సోషల్ వెల్ఫేర్ డిడి, అఖిలేష్ రెడ్డి గారికి విద్యార్థుల తల్లిదండ్రులు, దళిత గిరిజన సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు ఎస్సీ ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల విద్యా సంవత్సరం 2023-24, 2024-25 బకాయిలు రూ? 154 కోట్లను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్రంలో 210 స్కూళ్లలో చదువుచున్న ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు ప్రభుత్వం 2 ఏండ్లుగా విద్యార్థుల ఫీజులు చెల్లించకపోవడంతో యాజమాన్యం ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ నెల 20 వరకు పాఠశాలలు తెరిచే పరిస్థితి లేదని తెలుపడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటూ పాఠశాలలు తెరిచి 6 రోజులు గడుస్తున్నా ప్రభుత్వ నుంచి వచ్చే బకాయిల కారణంగా విద్యార్థులకు పాఠశాలలకు రావద్దని తెలిపారు.కావున ప్రభుత్వం నుంచి రావల్సిన బకాయిలు రూ? 154 కోట్లు వెంటనే మంజూరు చేయించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మానిటరింగ్ మెంబెర్ పంబాల దుర్గాప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు రవీందర్ నాయక్, పద్మ, మంజుల, లక్ష్మమాన్, సంతోష్, బాబులల్, శ్రీనివాస్, సురేష్ మమతా తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తు నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తాం: పి .ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.

## -ధరణిలో వచ్చిన సమస్యలకు భూభారతిలో పరిష్కారం: సంజీవరెడ్డి నారాయణఖేడ్ ఎమ్మెల్యే

## -ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

## - చౌక ధరల దుకాణం, ఎరువుల దుకాణాలు తనిఖీ



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 19:రెవెన్యూ సర్వీసులు వచ్చిన ప్రతి దరఖాస్తు నిర్ణీత వ్యవధిలో పరిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం నిజాంపేట మండలం రామ్ రెడ్డి పేట గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సు కు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత ప్రభుత్వం, రైతులు సాగు చేస్తున్న అసైన్మెంట్ భూములను ఇతర భూములను నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల రైతులు బ్యాంకు రుణాలు పొందలేక, ప్రభుత్వ సహాయం అందుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం వల్లన రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ,గతంలో మాదిరి ఎక్కడో కూర్చుని రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఇక ఉండదన్నారు. ఎవరైనా వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ముందుగా సర్వే జరిపి నిర్ణీత మ్యాప్ లో హద్దులు పేర్కొంటారని ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. గ్రామంలో ఉన్న అటవీ రెవెన్యూ వివాదంలో ఉన్న భూముల సమస్యలు పరిష్కరించాలని గ్రామంలో రోడ్డు సమస్యలను కూడా పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారత్ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని అన్నారు.భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత వ్యవధిలోపు పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్కు రావాల్సి వచ్చేదని, భూభారతి చట్టంతో 90% ఆర్డీవో, తాసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. సమస్యలు ఉంటే క్షేత్రస్థాయి విచారణ జరిపి ఇరువర్గాలతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తు రెవెన్యూ సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేస్తారని ఆన్లైన్లో నమోదు చేసిన దరఖాస్తులను నిర్ణయిత వ్యవధిలో ఆర్డీవోలు, తాసిల్దారులు వారి స్థాయిలోనే దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు తెలిపారు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ ప్రజలదే అని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములు బౌండరీ ఏర్పాటు చేసి కాపాడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ ఫారెస్ట్ అధికారులతో సర్వే జరిపించి వివాదాల్లో ఉన్న భూముల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు సూచించారు. నిజాంపేట మండలం నుండి రామ్ రెడ్డి పేట గ్రామంలో ఉన్న రేషన్ షాపును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మూడు నెలలకు సరిపడా చేయాల్సిన రేషన్ బియ్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు బియ్యం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించి సరఫరా నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. రేషన్ సరఫరాలో ( %జూూూ%), ఈ-పాస్ ఆధారిత విధానాన్ని పరిశీలించి ,లబ్ధిదారుల వివరాలు యంత్రాల్లో సక్రమంగా నమోదవుతున్నాయా అనే అంశంపై అధికారులను ప్రశ్నించారు. సరఫరా ప్రక్రియ పారదర్శంగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇందిరమ్మ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు .ఆర్థిక ఇబ్బందులతో నిర్మాణం ప్రారంభానికి వెనుక ముందు అవుతున్న వారికి మహిళా సమైక్య ద్వారా వారి గ్రూపు నుండి లక్ష రూపాయల రుణం అందించడం జరుగుతుందన్నారు.బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన వారం రోజుల్లో మొదటి బిల్లు వస్తుందన్నారు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ చేసిన తర్వాత లబ్ధిదారులతో ఇంటి నిర్మాణ ఖర్చులు ఇంటి నిర్మాణ సామాగ్రి గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిర మహిళ నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో 275 ఇందిరమ్మండ్లు మంజూరు కాగా 110 నిర్మాణం పనులు ప్రారంభమైనట్టు అధికారులు కలెక్టర్కు తెలిపారు. అనంతరం నిజాంపేట మండల కేంద్రంలోని దుర్గ భవాని పెటిలైజర్స్ షాపును ఆకస్మిక తనిఖీ చేశారు విత్తనాలు ఎరువులు సరఫరా నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించారు రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్లు అందుబాటులో ఉండేలా చూడాలని నిల్వలు తరచూ తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. రైతుల హక్కులు కాపాడడంలో ఎలాంటి రాజీ ఉండదని కలెక్టర్ స్పష్టం గా పేర్కొన్నారు. ఈ తనిఖీలలో స్టాప్ వివరాలు నిలువలను పరిశీలించారు. రైతులకు సరఫరా చేయబడి విత్తనాలు ఎరువులు పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని ప్రతి లావాదేవీ ఈపాస్ యంత్రాల ద్వారా నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిజాంపేట మండల కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ , నారాయణఖేడ్ స్థానిక శాసనసభ్యులు సంజీవరెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఆకుపచ్చ పర్యావరణం సాధన లక్ష్యంగా చేపడుతున్న హరితహార కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ కష్టపడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజలు తమ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించి కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి చలపతిరావు నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక చక్రవర్తి నిజాంపేట తాసిల్దార్, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరు రైతులకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయండి

## -మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్

## -ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటాం..



పటాన్చెరు, జూన్ 19 (భారత శక్తి): వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్చెరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం అందచేశారు.మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో.. గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల.. అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని కాటా శ్రీనివాస్ గౌడ్ తెలిపారు..ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్చెరు రైతాంగానికి కాట శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.

# అలా ఉండడమే విజయం

తెరపై వైవిధ్యమైన కథలతో అలరిస్తూనే.. మరోవైపు నిర్మాతగా ఇటీవలే కొత్త పాత్రలోకి అడుగుపెట్టింది సమంత ప్రస్తుతం తన రాబోయే సినిమాల చిత్రీకరణలతో తీరిక లేకుండా గడుపుతోన్న ఆమె స్వేచ్ఛగా ఉండడమే విజయమని అంటోంది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంత మాట్లాడుతూ... "నన్ను విజయానికి నిర్వచనం అడిగితే.. స్వేచ్ఛ అని వెంటనే చెబుతాను. అభివృద్ధి చెందడం, పరిణతి సాధించడం, బందీగా ఉండకపోవడమే స్వేచ్ఛ. రెండేళ్లుగా నా సినిమాలు ఏవీ విడుదల కాలేదు. ఈ విరామ సమయంలో నేను చాలా స్వేచ్ఛగా ఉన్నాను. ఎవరు ఏమనుకున్నా నేను గతం కంటే ఎక్కువ సక్సెస్‌ఫుల్‌గా ఉన్నా. నేను చేస్తోన్న పనులు నాకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని ఇస్తున్నాయ"ని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సమంత జాబితాలో 'మా ఇంటి బంగారం' ), 'రక్తబ్రహ్మాండ్' తదితర ప్రాజెక్టులు ఉన్నాయి.

'ఏమాయ చేసావె' ప్రచారంలో పాల్గొనడం లేదు

గౌతమ్ వాసుదేవ్ దర్శకత్వం వహించిన 'ఏమాయ చేసావె' చిత్రం 2010లో విడుదలై కల్ట్ క్లాసిక్‌గా యూత్‌ని బాగా ఆకట్టుకుంది. నాగచైతన్య, సమంత జంటగా నటించిన ఈ సినిమా 15ఏళ్ల తర్వాత వచ్చే నెల 18న రీరిలీజ్ కానుంది.

# దాంతో నేను చాలా నష్టపోయా



"నా గత సినిమాల కంటే 'కుబేర' ( పదిరెట్లు గొప్పగా ఉంటుంది. ఈ చిత్రం చూశాక ప్రేక్షకులు కచ్చితంగా ఆశ్చర్యపోతారు" అన్నారు దర్శకుడు శేఖర్ కమ్ముల 'ఫిదా', 'లవ్‌స్టోరీ' విజయాల తర్వాత ఆయన నుంచి వస్తున్న తొలి పాన్ ఇండియా చిత్రమే 'కుబేర'. ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ సినిమా ఈ నెల 20న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే బుధవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు శేఖర్.

చిత్రసీమలో దర్శకుడిగా 25ఏళ్లు పూర్తి చేసుకోవడం ఎలా అనిపిస్తోంది? ఈ ప్రయాణంలో మీలో వచ్చిన మార్పులేంటి?

"ఈ ప్రయాణం చాలా సంతృప్తినిచ్చింది. అప్పటికీ ఇప్పటికీ నాలో పెద్దగా వచ్చిన మార్పులు కూడా ఏం లేవు. నేనెప్పుడూ సింపుల్‌గానే ఉంటాను. నా సినిమాలు కూడా అలాగే ఉంటాయి. నాకున్న ఆర్థిక పరిస్థితి, నా నేపథ్యం అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని సినిమాలు తీస్తాను. ఒకప్పుడు స్నేహితులందరి దగ్గర డబ్బులు తీసుకుని సినిమాలు తీసేవాణ్ని. ఆ రోజులు నాకిప్పటికీ గుర్తే. అదృష్టం ఏంటంటే నాకిప్పటి దాకా ఎదురుదెబ్బలు తగల్లేదు. ప్రేక్షకులు ఎంతో ప్రేమాభిమానాలు కురిపించారు. దానికి వాళ్లందరికీ కృతజ్ఞతలు. నన్నీ స్థాయికి తీసుకొచ్చిన ఈ ప్రయాణాన్ని తరచి చూసుకుంటే ఒక్కోసారి భావోద్వేగానికి గురవుతాను. కొందరు 25ఏళ్లలో 10సినిమాలే చేశారా అంటుంటారు. కానీ, నా వరకు అదే ఎక్కువ (నవ్వుతూ)".

ఇన్నేళ్ల కెరీర్‌లో అత్యంత ఆనంద పడిన క్షణాలు.. బాధపడిన సందర్భాలు ఏమైనా ఉన్నాయా?

"సినిమాల పరంగా బాధ అనేది ఎప్పుడూ లేదు. ఎందుకంటే ఈ సినీ ప్రపంచంపైనా.. ఈ మనుషుల పైనా ఎక్కువ అంచనాలు పెట్టుకోను. నేనెప్పుడూ ఏదీ ఆశించలేదు. నా సినిమాల విషయంలోనూ లాభాల్లో నాకింత పర్సంటేజ్ కావాలని ఎప్పుడూ అడగలేదు. నాకింత పారితోషికం ఇవ్వండని అడిగి తీసుకుంటానంతే. దానివల్ల నేను చాలా నష్టపోయాను. అయినా నాకు ఏ విషయంలోనూ బాధలేదు. అన్నింటికంటే ప్రేక్షకుల ప్రేమ నాకు ముఖ్యం. నా స్వరం వినిపించాలని నిజాయతీగా చేసిన చాలా సినిమాల్ని వాళ్లెంతో ఆదరించి.. వాటికి ఓ స్థాయి ఇచ్చారు. నాకు ఇంతకంటే కావాల్సిందేముంది".

ఈ 'కుబేర' కథకు స్ఫూర్తి ఏంటి? దీనితో ఎలాంటి సందేశం ఇవ్వనున్నారు?

"నేను ఏదో ఆలోచిస్తున్నప్పుడు ప్రపంచంలో అత్యంత ధనవంతుడికి.. ఏమీ లేని పేదవాడికి మధ్య జరిగే పోరాటాన్ని చూపించాలనిపించింది. నిజానికిది చాలా పెద్ద పాయింట్. కథగా చెప్పడం కష్టం. దాన్ని జాగ్రత్తగా రాసుకుని తెరపైకి తీసుకొచ్చా. ఒక్క మాటలో చెప్పాలంటే బిలియనీర్ వర్సెస్ బెగ్గర్ కథే 'కుబేర'. దీన్ని తెరకెక్కించినందుకు.. ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నందుకు ఆనందంతో పాటు చాలా గర్వంగానూ ఉంది. ఇది చూశాక అందరిలో ఓ మార్పు వస్తుంది".

ఇందులోనూ మీదైన మార్క్ కనిపిస్తుందా? వర్తమాన రాజకీయ అంశాల్ని ఏమైనా టచ్ చేశారా?

"నేనెప్పుడూ నా మార్క్ చూపించాలనుకోను. రాసుకున్న కథకు తగ్గట్లుగానే దాన్ని ఎలా తెరకెక్కిస్తే బాగుంటుందో అలా చేసుకుంటూ వెళున్నానంతే. మీరెప్పుడూ చూడనిది చూస్తే ఎలా షాక్ అవుతారో.. ఈ సినిమా చూసినప్పుడు అలా ఆశ్చర్యపోతారు. 'వావ్.. ఇదేం చిత్రం రా' అనిపించేలా ఉంటుంది. ఈ కథలో రాజకీయ అంశాలు కొన్ని కనిపిస్తాయి. అవి సందర్భానికి అనుగుణంగానే ఉంటాయి తప్ప మరీ ఎక్కువగా అయితే ఉండవు. ట్రెండ్‌ను అనుసరించాలి కాబట్టి దీన్ని పాన్ ఇండియా సినిమా చేయాలని మేమెప్పుడూ అనుకోలేదు. ఈ కథే అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. కథ కూడా ముంబయిలో జరుగుతుంటుంది కాబట్టి ఉత్తరాది వాళ్లకు కనెక్ట్ అవుతుంది".

ఈ చిత్రాన్ని ధనుష్, నాగార్జునలతోనే చేయాలని మీరు పట్టుబట్టడానికి కారణమేంటి?

"ఈ చిత్రం చూశాక ధనుష్ ( మాత్రమే ఇలాంటి పాత్ర చేయగలరని అందరికీ తెలుస్తుంది. దీంట్లో తన పాత్రను ఆయన అంత అద్భుతంగా చేశారు. ఆ పాత్రలో తనని తప్ప మరొకర్ని ఊహించుకోలేం. ఆయన ఇలాంటి కథను అంగీకరించడమే గొప్ప విషయం. ఈ చిత్రం కోసం తను చాలా కష్టపడ్డారు. ఆయన స్వతహాగా దర్శకుడు కూడా కాబట్టి ఈ కథ చెప్పేటప్పుడు నేను భయపడ్డా. అందులోనూ నేరేషన్ ఇవ్వడంలో నేను చాలా వీక్. ఇక దీంట్లో నాగార్జున ( పాత్ర కూడా చాలా కొత్తగా ఉంటుంది. కథ రాసుకునే సమయంలోనే ఆ పాత్రకు తనైతేనే బాగుంటుందని అనుకున్నా".

రాజమౌళిలా మీరూ ఓ సినిమా తెరకెక్కించడానికి చాలా సమయం తీసుకుంటున్నారు కదా?

"ఇందులో స్టార్స్ ఎక్కువ మంది ఉన్నారు. అందుకే కొంచెం ఎక్కువ సమయం పట్టింది. వాళ్ల షెడ్యూల్స్ ప్రకారం చిత్రీకరణలో మార్పులు చేసుకుంటూ వెళ్లా. ఈ సినిమా షూటింగ్ ఎక్కువగా ముంబయిలో జరిగింది. ఆ షెడ్యూల్స్ అన్నీ చాలా కష్టంగా అనిపించాయి. ఎందుకంటే అక్కడ రద్దీ ఎక్కువ. అలాగే అక్కడ అనుమతులు దొరకడం కూడా కష్టమే".


ఇకపై మీ కథలన్నీ పాన్ ఇండియా ట్రెండ్‌కు తగ్గట్లే సాగుతాయా?

"ఇప్పుడు ఈ స్టార్స్‌తో.. ఇంత పెద్ద సినిమా చేశాను కాబట్టి అలాగే వెళ్లిపోవాలని ఎప్పుడూ అనుకోను. ఓ చిన్న కథ నచ్చితే దానితోనే వెళ్లిపోతా. నిజంగా నాకు పాన్ ఇండియా అనేది చాలా కష్టం. ఇక ఆ పంథాలోనే ముందుకు సాగడమన్నది అంత సామాన్యమైన విషయమేమీ కాదు. నాకు ఈ ఒక్క సినిమా చేసినందుకే చాలా కష్టంగా అనిపించింది".

'లీడర్' సీక్వెల్ ఆలోచన ఉందా? నానితో చేయనున్న సినిమా ఎప్పుడు ఉంటుంది?

"లీడర్‌కి సీక్వెల్ చేయొచ్చు. ఆ కథపైనా నాకు స్పష్టత ఉంది. కాకపోతే అప్పటికీ ఇప్పటికీ రాజకీయాలు చాలా మారిపోయాయి. నాకైతే దేశ ప్రజలే మారిపోయారనిపిస్తుంది. వాళ్ల అభిరుచుల్ని జాగ్రత్తగా పట్టుకుని కథ సిద్ధం చేయాల్సి ఉంది. నానితో సినిమా చేయాలన్న ఆలోచన ఉంది. దానిపై వర్క్ చేయాల్సి ఉంది. ఇంకా చాలా సమయం పడుతుంది".

# రానా, బన్నీ వాట్సాప్ గ్రూప్.. అందుకే బయటకు వచ్చేశా: మంచు విష్ణు



: టాలీవుడ్ హీరోల వాట్సాప్ గ్రూప్ నుంచి తాను బయటకు వచ్చేయడానికి గల కారణాన్ని తెలిపారు నటుడు మంచు విష్ణు. ఆయన నటించిన 'కన్నప్ప' ప్రచారంలో భాగంగా జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ గ్రూప్ గురించి మాట్లాడారు. ఇందులో టాలీవుడ్ హీరోలు చాలామంది ఉన్నట్లు తెలిపారు. 'రానా, రామ్ చరణ్ (%=ఖఎ జష్టుతీఖఅ%), బన్నీ అందరూ ఉన్న టాలీవుడ్ వాట్సాప్ గ్రూప్ నుంచి మీరు ఎందుకు బయటకు వచ్చారు?' అనే ప్రశ్నకు విష్ణు సమాధానమిచ్చారు.

"రానా, బన్నీలు ఆ వాట్సాప్ గ్రూప్ ప్రారంభించారు. నేను కూడా ఒకప్పుడు అందులో ఉండేవాడిని. ఆ గ్రూప్‌లో హీరోయిన్స్ కూడా చాలామంది ఉన్నారు. దీంతో నాకు అందులో చాట్ చేయాలంటే బిడియంగా అనిపించేది. అందుకే ఎగ్జిట్ అయ్యాను. ఏదైనా ఉంటే నాకు పర్సనల్‌గా మెసేజ్ చేయండి అని బన్నీ, రానాలకు చెప్పాను. మేమంతా కలిసి పెరిగాం. ఎవరికి ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్‌తో కలిసిపోతాం. మా మధ్య ఓ ఎమోషనల్ రిలేషన్‌షిప్ ఉంది. మా తల్లిదండ్రులు మాకు నేర్పిన గొప్ప విషయాల్లో ఇలా కలిసిఉండడం కూడా ఒకటి. దాన్ని మేము కొనసాగిస్తున్నాం" అని చెప్పారు.

గతంలో ఓ ఇంటర్వ్యూలో నాని కూడా ఈ వాట్సాప్ గ్రూప్ గురించి చెప్పిన విషయం తెలిసిందే. తెలుగు ఇండస్ట్రీకి చెందిన ఓ గ్రూప్ ఉందని అందులో ఏకంగా 140 మందికి పైగా నటీనటులు ఉన్నారని ఆయన చెప్పారు. ట్రైలర్లు, అప్‌డేట్‌లు పంచుకుంటూ ఉంటారని నాని తెలిపారు.

# పేగు జారిందా?



బయటకు అంతా బాగానే ఉంటుంది. కానీ లోపల్నుంచే ఏదో బయటకు తోసుకొస్తూ వస్తుంటుంది. ఏదో కిందికి జారుతున్న భావన. ఇక పట్టి ఉంచటం అసాధ్యమనీ అనిపిస్తుంటుంది. ఎవరికి? ఎలా? చెప్పాలో తెలియని నిస్సహాయత. ఎవరికైనా చెబితే ఏమనుకుంటారోనన్న సంకోచం. మనదేశంలో వయసు మీద పడ్డ మహిళల్లో ఎంతోమంది అనుభవిస్తున్న వ్యథే ఇది. దీనికి కారణం కటిభాగంలో 'పేగు జారటం'. తెలిసో, తెలియకో పేగు జారిందని భావిస్తుంటారు గానీ నిజానికి తోసుకొచ్చేవి కటి భాగంలోని అవయవాలే. అనాదిగా మహిళలను వేధిస్తున్నదే అయినా, సరిదిద్దుకునే అవకాశమున్నా చాలామంది పైకి చెప్పుకోవటానికి వెనకాడుతుంటారు. లోలోపలే మథన పడుతుంటారు. సమస్యపై సరైన అవగాహన లేకపోవటమే దీనికి ప్రధాన కారణం.

ఏది ఎక్కడుండాలో అక్కడే ఉండాలి. శరీరంలోని అవయవాల విషయంలో ఇది మరింత ముఖ్యం. లేకపోతే పక్క అవయవాలకు నొక్కుకుపోవచ్చు. అడ్డంకులు సృష్టించొచ్చు. కటి భాగంలోని అవయవాలు తోసుకు రావటం (పెల్విక్ ఆర్గాన్ ప్రొలాప్స్) ఇలాంటి సమస్యే. మహిళల్లో కటి కుహరంలోని అవయవాలను పట్టి ఉంచే నిర్మాణం సంక్లిష్టంగా ఉంటుంది. కటి మధ్యలో గర్భసంచి.. దీనికి ముందు మూత్రాశయం, మూత్రనాళాలు.. వెనకాల మలాశయం (రెక్టమ్) ఉంటాయి. కటి ఎముక మధ్యలోంచి వచ్చే మూడు మార్గాలే మల, మూత్ర విసర్జనకు, జననాంగ మార్గానికి దారి చూపుతాయి. అందువల్ల ఇక్కడి అవయవాలన్నీ కుదురుగా ఉండటం చాలా కీలకం. ఇందుకు కటి కండరాలు, అనుసంధాన కణజాలాలు, కండర బంధనాలు (లిగమెంట్లు) తోడ్పడతాయి. ఇవి మెదడు, వెన్నుపాముతో అనుసంధానమై.. వాటి నుంచి అందే సంకేతాలతో పనిచేస్తుంటాయి. వీటి మూలంగానే గర్భాశయ ముఖద్వారం తెరచుకోవటం, మూసుకోవటం.. మల, మూత్ర విసర్జన నియంత్రించుకోవటం వంటివన్నీ సాధ్యమవుతున్నాయి. శరీర నిర్మాణమూ అవయవాలు కుదురుగా ఉండటానికి తోడ్పడుతుంది. గర్భాశయం కిందికి జారకుండా కాస్త వెనక్కి వాలి ఉంటుంది. ఇలా గురుత్వాకర్షణ ప్రభావాన్ని తప్పించుకుంటుంది. అలాగే జననాంగం కూడా ముందు భాగం వెనక్కి, వెనక భాగం ముందుకు వాలి ఉంటాయి. ఇవన్నీ కటి భాగంలోని అవయవాలు కుదురుగా, భద్రంగా ఉండటానికి ప్రకృతి కల్పించిన రక్షణలే. కానీ కండరాలు, కండర బంధనాలు బలహీనం కావటం వల్ల కొందరిలో గర్భసంచి, మూత్రాశయం, జననాంగం, మూత్రమార్గం, మలాశయం వంటివి పట్టుతప్పి, కిందికి జారొచ్చు. జననాంగ మార్గంలోకీ చొచ్చుకు రావొచ్చు. మరికొందరిలో పూర్తిగానూ బయటకు తోసుకురావొచ్చు. కాబట్టి 'పేగు జారటం' గురించి తెలుసుకొని ఉండటం మంచిది. తగు చికిత్స తీసుకుంటే సమస్య నుంచి బయటపడొచ్చు. ఆ మాటకొస్తే ముందు నుంచే నివారించుకోవచ్చు.

అవయవాలను బట్టి రకాలు

కటి భాగంలో కండరాలు, కండర బంధనాలు ఎక్కడైనా బలహీనం కావొచ్చు. వీటిని బట్టి ఆయా అవయవాలు ప్రభావితమవుతాయి. జననాంగం మీదుండే కండరాలు బలహీనమైతే మూత్రాశయం కిందికి జారొచ్చు (సిస్టోసీల్). ఎక్కువమందిలో కనిపించేది ఇదే. కొందరిలో మూత్రనాళం కిందికి జారొచ్చు (యురెత్రోసీల్), జననాంగం, మలాశయం మధ్య కండరాలు బలహీనమైతే మలాశయం తోసుకురావొచ్చు (రెక్టోసీల్). కొందరిలో గర్భాశయమూ చొచ్చుకురావొచ్చు. జననాంగం కూడా జననాంగ మార్గంలోకి జారిపోవచ్చు.

ఎందుకు? ఎవరికి

కటి అవయవాలన్నీ దగ్గర దగ్గరగా ఉంటాయి. వీటన్నింటినీ ఒకే విధమైన కండరాలు, కండర బంధనాలు పట్టి ఉంచుతాయి. ఇవి బలహీనం కావటమే సమస్యకు ప్రధాన కారణం. దీనికి రకరకాల అంశాలు దోహదం చేస్తుంటాయి.

వెంట వెంటనే సంతానం: మహిళలు గర్భం ధరించినప్పుడు బిడ్డ ఎదుగుతున్నకొద్దీ గర్భాశయమూ పెద్దగా అవుతుంది. నెలలు నిండినప్పుడు కాన్పు సజావుగా కావటానికి కొన్ని హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి కండరాలు, అనుసంధాన కణజాలం మీదా ప్రభావం చూపుతాయి. దీంతో అవి కాస్త వదులవుతాయి. మరోవైపు కాన్పు సమయంలో బిడ్డ జననాంగ మార్గం నుంచి బయటకు వచ్చేటప్పుడు కండరాల మీద బాగా ఒత్తిడి పడుతుంది కూడా. ఫలితంగా కండరాలు, కండర బంధనాలూ సాగుతాయి. ఇవి పూర్వ స్థితికి రావటానికి కనీసం 18 నెలలు పడుతుంది. ఒకవేళ ఆలోపే తిరిగి గర్భం ధరిస్తే ఈ ప్రక్రియ దెబ్బతింటుంది. కవలలు, పిండం మరీ పెద్దగా ఉండటం వంటివీ కండరాలను దెబ్బతీయొచ్చు.

పెద్ద వయసు: వయసు మీద పడుతున్నకొద్దీ మిగతా కండరాల మాదిరిగానే కటి కండరాల దృఢత్వమూ తగ్గుతూ వస్తుంది. ఇందుకు ఈస్ట్రోజెన్ హార్మోన్ తగ్గటమూ కారణమే. ఇది చాలా పనుల్లో పాలు పంచుకుంటుంది. కండరాలు, కండర బంధనాలు దృఢంగా ఉండటానికీ తోడ్పడుతుంది. నెలసరి నిలిచాక ఈస్ట్రోజెన్ హార్మోన్ ఉత్పత్తి నిలిచిపోవటం వల్ల కండరాలూ బలహీనమవుతాయి. ముఖ్యంగా ఎక్కువ కాన్పులు అయినవారికి, పుట్టుకతో కణజాల సమస్యలు గలవారిలో ఇది ఎక్కువ.

అధిక బరువు, మరీ సన్నం: మరీ లావుగా ఉన్నవారికి పొట్టలో ఒత్తిడి పెరిగి కటి అవయవాలు తోసుకొచ్చే ప్రమాదముంది. మరీ సన్నగా ఉన్నవారికి దీని ముప్పు ఎక్కువే. వీరికి కాన్పు కష్టం కావటం వల్ల కండరాలు బలహీనమయ్యే అవకాశముంది.

జన్యు కారణాలు: కొందరికి జన్యుపరంగా అనుసంధాన కణజాల సమస్యలుండొచ్చు. ఇలాంటివారికి పుట్టుకతోనే కండర బంధనాలు బలహీనంగా ఉంటాయి. వీరికి కాన్పులతో సంబంధం లేకుండా చిన్నవయసులోనే కటి అవయవాలు ముందుకు తోసుకురావొచ్చు.

మల బద్ధకం: ఇది రెండు రకాలుగా ముప్పు తెచ్చిపెడుతుంది. మలబద్ధకం గలవారు విసర్జన సమయంలో గట్టిగా ముక్కుతుంటారు. అప్పటికే కటి కండరాలు బలహీనంగా ఉన్నట్టయితే ముక్కినప్పుడు అవయవాలు కిందికి జారొచ్చు. మరోవైపు కండరాలు బలహీనం కావటం వల్ల మలం ముందుకు కదలటమూ కష్టమవుతుంది. ఇది మలబద్ధకానికి దారితీస్తుంది. విసర్జనకు వెళ్లినప్పుడు ముక్కితే అవయవాలు మరింత ఎక్కువగా తోసుకురావొచ్చు.

ప్రాణాంతకం కాకపోయినా..

పేగు జారటం ప్రాణాంతక సమస్యేమీ కాదు గానీ చాలా ఇబ్బంది పెడుతుంది. సంభోగ సమయంలో నొప్పి మూలంగా కొందరు శృంగారం మీదే విరక్తి చూపుతుంటారు. కొందరు నలుగురిలోకి వెళ్లటానికీ వెనకాడుతుంటారు. కొన్నిసార్లు పొడుచుకొచ్చిన అవయవాలను వేలితో లోపలికి తోస్తే గానీ విసర్జన సాధ్యం కాకపోవచ్చు. మూత్రాశయం మరీ కిందికి జారితే మూత్రనాళాలూ బయటకు రావొచ్చు. దీంతో మూత్రం పూర్తిగా బయటకు రాక కిడ్నీలు చెడిపోవచ్చు. గురుత్వాకర్షణ ప్రభావంతో అవయవాలు కిందికి జారుతున్నప్పుడు గర్భాశయ ముఖద్వారం వాచిపోతుంది. తోసుకొచ్చిన అవయం లోపలికి పోదు కూడా. రక్తసరఫరా నిలిచిపోయి ముఖద్వారం వద్ద పుండ్లూ పడొచ్చు.

లక్షణాలు

జననాంగంలో ఏదో ఉబ్బినట్టు, జారినట్టు అనిపించటం.

కటి భాగం నిండుగా, బరువుగా ఉండటం. రోజు గడుస్తున్నకొద్దీ ఇవి ఎక్కువ కావటం.

నడుం నొప్పి.

సంభోగ సమయంలో నొప్పి, లోపలేదో తాకినట్టు ఉండటం.

దగ్గినా, తుమ్మినా ఉబ్బు ఎక్కువ కావటం. మూత్రం చుక్కలు పడటం.

మలబద్ధకం లేదా తెలియకుండానే విసర్జన కావటం

చికిత్స

జననాంగ మార్గంలోకి తోసుకొచ్చిన గర్భసంచి

కటి అవయవాలు జారినవారికి మందులతో పెద్దగా ఉపయోగమేమీ ఉండదు. సమస్య అంత తీవ్రంగా లేనివారికి ముందుగా కటి కండరాలను బలోపేతం చేసే కీగెల్ వ్యాయామాలే సూచిస్తారు. ఫిజియోథెరపిస్టు సాయంతో వీటిని నేర్చుకొని, సాధన చేయాల్సి ఉంటుంది. అలాగే జననాంగ మార్గంలో ప్రత్యేక సిలికాన్ పరికరాన్ని జొప్పించి, దాన్ని పట్టి ఉంచటానికి ప్రయత్నించే విధానమూ మేలు చేస్తుంది. వీటితో కండరాలు, కండర బంధనాలు బలోపేతమై అవయవాలు జారటం తగ్గుతుంది. ఆహారంలో తగినంత ప్రొటీన్ ఉండేలా చూసుకోవటమూ ముఖ్యమే.

అవసరమైతే శస్త్రచికిత్స

సంప్రదాయ పద్ధతులతో ఫలితం లేనప్పుడు శస్త్రచికిత్స అవసరమవుతుంది. ఆయా అవయవాలను పట్టి ఉంచే కండరాలు, కండర బంధనాలను సరిచేసి.. అవయవాలు వాటి స్థానంలో కుదురుకునేలా చూడటం ఇందులో కీలకాంశం. దీన్ని ఒకరకంగా ప్లాస్టిక్ సర్జరీ వంటిదని చెప్పుకోవచ్చు. వెడల్పుగా అయిన జననాంగ మార్గాన్ని చిన్నగా చేయటం (కాల్పోక్లీసిస్) ద్వారా అవయవాలు బయటకు పొడుచుకు రాకుండా చూడొచ్చు. జననాంగ గోడలకు కుట్లు వేస్తే (కాల్పోరఫీ) ద్వారా మూత్రాశయం, మలాశయానికి దన్నుగా నిలుస్తాయి. కండర బంధనాలు మరీ బలహీనమైతే కృత్రిమ బంధనాలనూ అమరుస్తారు. కొందరికి గర్భసంచి తొలగించాల్సి ఉంటుంది. గర్భసంచిని తొలగించినా సాగిన కండర బంధనాలను కురచగా, బిగుతుగా చేయాల్సి ఉంటుంది. గర్భసంచి తొలగించటం ఇష్టంలేనివారికి ల్యాప్రోస్కోపీతో మెష్‌ను అమర్చి (సాక్రోహిస్టెరోపెక్సీ), కండర బంధనాలను బలోపేతం చేస్తారు. ఇలాంటి శస్త్రచికిత్సలేవి చేసినా కూడా వ్యాయామాలు తప్పనిసరి.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా

జీవితం ఎప్పుడూ ఒకేలా సాగదు. ఆటుపోట్లు సహజం. అనుకోని ఘటనలు జరిగినప్పుడో, ఇబ్బందులు ఎదురైనప్పుడో.. ఎప్పుడో అప్పుడు విచారం, బాధ కలగటం మామూలే. జరిగిందేదో జరిగిందిలే అని అనుకోవటం, పరిస్థితులను చక్కదిద్దుకోవటం వంటి వాటితో వీటి నుంచి బయటపడటమూ తెలిసిందే. కానీ అదేపనిగా ఆందోళన, విచారం వేధిస్తుంటే.. ఇంట్లో, ఆఫీసులో చిక్కులు కలిగిస్తుంటే మాత్రం డాక్టర్‌ను సంప్రదించాల్సిందే. అలాగే కొన్ని జాగ్రత్తలతోనూ వీటి నుంచి బయటపడొచ్చు.

మిత్రులను కలుసుకోవటం

దగ్గరలో సన్నిహిత మిత్రులెవరైనా ఉంటే, వెళ్లి కలుసుకోవటం ఉత్తమమైన మార్గం. వేరే ఊళ్లో ఉంటే ఫోన్ చేసి అయినా మాట్లాడొచ్చు. మన మేలు కోరేవారితో మనసు విప్పి మాట్లాడుకుంటే ఒత్తిడి చాలావరకు తగ్గుతుంది. ఉత్సాహం చేకూరుతుంది. ఇది రోగనిరోధక వ్యవస్థనూ బలోపేతం చేస్తున్నట్టు పరిశోధనలు చెబుతున్నాయి. ఫలితంగా జబ్బులూ దరిజేరవు. గుండెకూ మంచిదే.

సంగీతం వినటం

సంగీతం విన్నా, సాధన చేసినా మెదడు మీద ప్రభావం చూపుతుంది. గొంతు ఎలా ఉన్నా సరే. మనకు మనమే కూనిరాగం తీస్తుంటే మెదడు సహజ నొప్పి నివారకాలను విడుదల చేస్తుంది కూడా. మనసూ ఉత్తేజిత మవుతుంది.

ఇతరులకు సాయం

ఎవరికైనా సాయం చేసినప్పుడు, మంచి పనులు చేసినప్పుడు ఒంట్లో ఎండార్ఫిన్లనే హార్మోన్లు విడుదలవుతాయి. నొప్పి తగ్గటానికి తోడ్పడే ఇవి ఆత్మ విశ్వాసం, ఆనందం కలిగిస్తాయి కూడా. , ఇతరులతో అనుబంధం ఏర్పరచుకోవటానికీ దోహదం చేస్తాయి.

తగినంత నీరు

ఒంట్లో నీటిశాతం తగ్గినప్పుడు అలసట, చికాకు వంటివి



తలెత్తటం తెలిసిందే. ఆలోచనలూ చురుకుగా సాగవు. కాబట్టి తగినంత నీరు తాగటం మంచిది. పండ్లు, కూరగాయలు తిన్నా మేలే. వీటిల్లోనూ నీరు ఉంటుంది.

వ్యాయామం మేలు

శరీరానికే కాదు, మనసుకూ వ్యాయామం ఎంతగానో మేలు చేస్తుంది. అలాగని మరీ చెమటలు కార్చాల్సిన పనిలేదు. కేవలం 10 నిమిషాల సేపు నడిచినా చాలు. వ్యాయామం చేసేవారు మానసిక ఒత్తిడిని బాగా అధిగమిస్తున్నట్టు, మంచి ఆరోగ్యంతో ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. ఆరు బయట వ్యాయామాలు చేస్తే ఇంకా మంచిది. వెంట స్నేహితులుంటే ప్రయోజనం రెట్టింపూ అవుతుంది.

ధ్యానంతో ప్రశాంతం

ధ్యానం, ప్రాణాయామం మానసిక బలాన్ని పెంపొందిస్తాయి. ఏకాగ్రతతో, ఒకే విషయం మీద మనసు పెట్టి శ్వాస తీసుకుంటున్నప్పుడు చికాకు పరచే ఆలోచనలు దూరమవుతాయి. కాబట్టి విచారం, బాధ కలిగినప్పుడు కాసేపు ధ్యానం చేయటం ఉత్తమం. అప్పుడప్పుడు మనసు దారి మళ్లినా తిరిగి శ్వాస మీద దృష్టి కేంద్రీకరించటాన్ని సాధన చేయాలి. దీంతో మనసుకు ప్రశాంతత చేకూరుతుంది. మనసు ఉల్లాస భరితమవుతుంది.

చాక్లెట్ తీపినలుపురంగు చాక్లెట్‌లో మెదడుకు మరింత రక్తం సరఫరా కావటానికి తోడ్పడే వృక్ష రసాయనాలు ఉంటాయి. మెదడుకు తగినంత రక్తం అందితే ఆలోచనలూ సాఫీగా సాగుతాయి. కాబట్టి కాస్త డార్క్ చాక్లెట్‌ను నోట్లో వేసుకొని చప్పరించొచ్చు. అలాగని మరీ ఎక్కువగా తినొద్దు. ఇందులో కొవ్వు, కేలరీలూ ఉంటాయి. చిన్న డార్క్ చాక్లెట్ ముక్కలో 70% కన్నా ఎక్కువగా కెఫీన్ కూడా ఉంటుంది. ఇది మితిమీరితే నిద్రలేమి వంటి ఇబ్బందులు తలెత్తొచ్చు. అందువల్ల మితం పాటించాలి.

ఒకింత నవ్వు


నవ్వినప్పుడు కండరాల్లో ఒత్తిడి తగ్గుతుంది. వేగంగా గాలి తీసుకున్నప్పుడు గుండె, ఊపిరితిత్తులు ఉత్తేజితమవుతాయి కూడా. అంతేకాదు, నవ్వుతున్నప్పుడు నొప్పి, ఇన్‌ఫెక్షన్‌తో పోరాడే రసాయనాలూ మెదడులో ఉత్పత్తి అవుతాయి. కాబట్టి కామిక్స్ చదవటమో.. టీవీలోనో, ఆన్‌లైన్‌లోనో హాస్యభరిత, ఇష్టమైన సన్నివేశాలు చూడటమో చేయాలి.

పెంపుడు జంతువులతో కాలక్షేపంపెంపుడు జంతువులను పెంచుకునేవారు కాసేపు వాటిని గుండెలకు హత్తుకొని చూడండి. దీంతో ఒంట్లో ఆక్సిటోసిన్ అనే హార్మోన్ విడుదలవుతుంది. ఇది మూడ్‌ను ఉత్సాహ భరితం చేస్తుంది. ఇతరులతో అనుబంధాలనూ ఇనుమడింపజేస్తుంది.

కాస్త అలా బయటకిఎప్పుడూ ఇంట్లోనే ఉండిపోకుండా అప్పుడప్పుడు అలా బయటకు వెళ్లి కాసేపు నడవటం ఎంతో మేలు చేస్తుంది.

# చెడు కొలెస్ట్రాల్‌నీ పట్టించుకోండి

గుండె పోటు, పక్షవాతం రాక ముందే కాదు.. వాటి నుంచి బయటపడ్డ తర్వాతా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) మీద కన్నేసి ఉంచాలి. మరోసారి సమస్యల దాడి చేయకుండా చూసుకోవటానికిది ముఖ్యం. కానీ చాలామందికి దీనిపై అవగాహనే ఉండటం లేదు. గుండె పోటు, పక్షవాతం బారినపడి, వాటి నుంచి బయటపడ్డవారిలో 75% మందికి చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటున్నప్పటికీ కేవలం 49% మందే దీన్ని తగ్గించుకోవటానికి ప్రయత్నిస్తున్నట్టు అమెరికన్



హార్ట్ అసోసియేషన్ అధ్యయనంలో తేలింది. చెడు కొలెస్ట్రాల్ పర్యవసానాల మీద అత్యధిక శాతం మందికి అవగాహనే ఉండటం లేదనే విషయాన్ని ఇది తేటతెల్లం చేస్తోంది. ఎల్‌డీఎల్ ఎక్కువగా ఉన్నా ఎలాంటి లక్షణాలూ ఉండవు. కానీ లోపల నష్టం జరుగుతూనే ఉంటుంది. ఇది రక్తనాళాల గోడల మీద పోగుపడి, పూడికలకు దారితీస్తుంది. ఫలితంగా గుండె పోటు, పక్షవాతం ముప్పు పెరుగుతుంది. ఎల్‌డీఎల్ పరీక్ష తేలికైంది. పెద్దగా ఖర్చేమీ కాదు. ఒకవేళ ఇది ఎక్కువుంటే వ్యాయామం చేయటం, ఆహారంలో కొవ్వు పదార్థాలు తగ్గించటం ద్వారా అదుపులోకి వస్తుంది.

# ఏఐతో గుండె రంధ్రం గుర్తింపు



గుండె జబ్బులను గుర్తించటానికి ఎలక్ట్రోకార్డియోగ్రామ్ (ఈసీజీ) పరీక్ష చేయటం తెలిసిందే. దీని ద్వారానే గుండె రంధ్రాలనూ గుర్తించగలిగితే? బ్రిగమ్ అండ్ వుమెన్స్ హాస్పిటల్, జపాన్‌లోని కీయో యూనివర్సిటీ అలాంటి వినూత్న విధానాన్నే రూపొందించాయి. డీప్ లెర్నింగ్ కృత్రిమ మేధ(ఏఐ)తో పనిచేసే ఇది ఈసీజీలో దాగున్న గుండె రంధ్రం సంకేతాలను ఇట్టే గుర్తించేస్తుంది. అదీ సంప్రదాయ పద్ధతుల కన్నా మెరుగ్గా! గుండె రంధ్రాలనగానే పిల్లలే గుర్తుకొస్తారు. ఎందుకంటే ఇది పుట్టుకతో తలెత్తే లోపం. కొందరిలో చిన్నప్పుడే బయటపడుతుంది. కొందరికి పెద్దయ్యే వరకూ తెలియకపోవచ్చు. దీని లక్షణాలు చాలా స్వల్పంగా ఉండటం, కొందరిలో పెద్దయ్యేవరకూ ఎలాంటి లక్షణాలు లేకపోవటం వల్ల చాలామందిలో సమస్య గుర్తించలేకుండానే ఉండిపోతుంటుంది. పైకి ఎలాంటి లక్షణాలు లేకపోయినా ఇది గుండె మీద ఎక్కువ భారం పడేలా చేస్తుంది. గుండె లయ తప్పటం, పక్షవాతం, గుండె వైఫల్యం, ఊపిరితిత్తుల్లో అధిక రక్తపోటు వంటి వాటి ముప్పు పెంచుతుంది. తొలిదశలోనే గుండె రంధ్రాన్ని గుర్తిస్తే చిన్నకోత సర్జరీతోనే సరిచేయొచ్చు. సమస్యలను తగ్గించుకోవచ్చు, జీవనకాలాన్ని పెంచొచ్చు. చాలామందిలో డాక్టర్లు స్టెతస్కోప్‌తో గుండె చప్పుడును వినటం ద్వారానే రంధ్రాన్ని గుర్తిస్తుంటారు. కానీ కేవలం 30% మందిలోనే ఈ పద్ధతిలో సమస్య బయటపడుతోంది. ఎకోకార్డియోగ్రామ్‌తోనూ గుండె రంధ్రాన్ని తెలుసుకోవచ్చు. దీనికి కాస్త సమయం పడుతుంది. కాబట్టి ముందస్తు పరీక్షలకు (స్క్రీనింగ్) ఇది అంతగా ఉపయోగపడదు. మరో పద్ధతి ఈసీజీ. ఇది కేవలం నిమిషంలోనే పూర్తయ్యే పరీక్ష. అందువల్ల దీన్ని స్క్రీనింగ్‌కు వాడుకోవచ్చు. అయితే గుండె రంధ్రంతో ముడిపడిన లోపాల కోసం ఈసీజీని పరిశీలించేటప్పుడు మనుషులకు అంత ఎక్కువ సమాచారం లభించదు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy